మోడీ, జగన్‌ను ఇంటికి సాగనంపాలి

- పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలి
- సిపిఎం కేంద్రకమిటీ సభ్యులు ఎంఎ.గపూర్
- కలెక్టరేట్, తహశీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నా

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ప్రజలపై విపరితమైన భారాలను మోపుతున్న నరేంద్రమోడీ, జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాలను రాబోయే ఎన్నికలలో ఇంటికి సాగనంపాలని సిపిఎం కేంద్రకమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే ఎంఎ. గపూర్ ప్రజలకు పిలుపునిచ్చారు. పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే తగ్గించాలని ఆయన డిమాండ్‌చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోపుతున్న బారాలకు వ్యతిరేకంగా సిపిఎం సమరభేరి కార్యక్రమంలో భాగంగా చివరి రోజు కలెక్టరేట్, తహశీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించారు. కలెక్టరేట్ ఎదుట సిపిఎం కర్నూలు ఓల్డ్ సిటీ కార్యదర్శి ఎం.రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన ధర్నానుద్దేశించి ఎంఎ గఫూర్ మాట్లాడారు. కేంద్రంలో నరేంద్ర మోడీ రెండోసారి అధికారంలోకి వచ్చాక నిత్యవసర వస్తువుల ధరలు, వంటగ్యాస్ ధరలు విపరీతంగా పెంచారన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని నిరుద్యోగులకు మాట ఇచ్చి ఉన్న ఉద్యోగాలు తొలగించే పనుల్లో నిమగ్నం అయ్యారన్నారు. పెట్రోల్ డీజిల్ ధరలు ఏ దేశంలో పెరుగనంతగా మనదేశంలో పెంచిన ఘనత నరేంద్ర మోడీకే దక్కుతుందన్నారు.. అంతర్జాతీయంగా క్రూడయిల్ ధరలు తగ్గుతున్నప్పటికీ అదే స్థాయిలో పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాల్సింది పోయి మన దేశంలో పెట్రోల్ డీజిల్ ధరలు ఆకాశాన్ని తాకే విధంగా పెరుగుతున్నాయన్నారు. నరేంద్ర మోడీ విధానాలే తప్ప మరొకటి కాదని విమర్శించారు. ఆనాడు విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని అనేక మంది ప్రాణాల బలిదానం గావించి పోరాటాల ద్వారా సాధించుకుంటే ఈనాడు నరేంద్ర మోడీ ఆంధ్ర ప్రజల పోరాట విలువలను తుంగలో తొక్కి కార్పోరేట్ శక్తులకు అమ్మకానికి పెట్టారన్నారు. ఉక్కు పరిశ్రమను నిలబెట్టుకోవడానికి ఒక్క మాటైనా మాట్లాడని జగన్మోహన్‌రెడ్డికి ఈరాష్ట్ర ప్రజల పట్ల ఆయనకున్న ప్రేమ ఏమిటో అర్థం చేసుకోవాలన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి సొంత జిల్లా అయిన కడపలో బ్రాహ్మణి ఉక్కు పరిశ్రమను వెంటనే ప్రారంభించాలన్నారు. నరేంద్ర మోడీని వ్యతిరేకిస్తే అప్పులకు అనుమతి ఇవ్వడోమోనని జగన్మోహన్‌రెడ్డి భయపడుతునారన్నారు. నూతన విద్యా విధానం పేరుతో పాఠ్యాంశాలలో మూఢవిశ్వాసాలను చొప్పించేవిధంగా జ్యోతిష్య శాస్త్రాన్ని చేరుస్తున్నాడని దుయ్యబట్టారు. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ రంగ సంస్థల్ని నిర్వీర్యం చేశారన్నారు. నరేంద్ర మోడీకి ఈ దేశాన్ని పరిపాలించే అర్హత ఒక్క క్షణం కూడా లేదన్నారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పి.నిర్మల, సిపిఎం న్యూ సిటీ కార్యదర్శి టి రాముడు మాట్లాడారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్.అలివేలు, పట్టణ పౌర సంక్షేమ సంఘం జిల్లా కన్వీనర్ ఎరిగినేని పుల్లారెడ్డి, నగర నాయకులు ఎం.నాగరాజు, ,విజయ్, నగర కార్యదర్శి వర్గ సభ్యులు అబ్దుల్లా, సాయిబాబా, సుధాకరప్ప,నరసిహులు, నగర కమిటీ సభ్యులు, మహ్మద్ రఫీ, హుశేన్ బాషా, ఉస్మాన్, మల్లీ ,కాజా, మాబాష, మైముద్,భాస్కర్ పాల్గొన్నారు. **కోడుమూరు** తహశీల్దార్ కార్యాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సిపిఎం మండల కార్యదర్శి గఫూర్‌మియ్యా అధ్యక్షతన జరిగిన ధర్నానుద్దేశించి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె. ప్రభాకర్ రెడ్డి మాట్లాడారు. కేంద్రంలో మతోన్మాద నరేంద్ర మోడీ ప్రభుత్వం నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో, ధరలను అదుపు చేయడంలో ఘోరంగా విఫలమైందన్నారు. గద్దెనెక్కిన మొదలు ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ కార్పొరేట్లకు బడా పెట్టుబడిదారులకు రూ.లక్షల కోట్లు రాయితీలు ఇస్తూ పేద ప్రజలపై పన్నుల భారాన్ని మోపుతున్నారన్నారు. రాష్ట్రాల హక్కులను హరిస్తూ ఆదాయాలు రాబట్టుకున్నది కేంద్ర ప్రభుత్వ విధానాలను అమలు చేయకపోతే రాష్ట్రాలకు అప్పులకు అనుమతి ఇచ్చేది లేదని బెదిరిస్తున్నదని, ఈ విధానాలను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వ్యతిరేకించకుండా మోడీకి భజన చేస్తూ ఆ విధానాలనే అత్యుత్సాహంతో అమలు చేస్తుందన్నారు. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తొమ్మిదేళ్ల నుంచి తొమ్మిది రాఖీ పండుగలు జరుగుతూనే ఉన్నాయని, ఆడపడుచుల మీద ప్రేమ ఉన్న వ్యక్తి తొమ్మిది సంవత్సరాలుగా గ్యాస్ సిలిండర్ ధరలు పెంచుతూ ఈ సంవత్సరమే రూ.రెండు వందలు తగ్గించడం చాలా హాస్యాస్పదంగా ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె. లక్ష్మన్న, కె. రాజు, సిఐటియు మండల కార్యదర్శి జిపి వీరన్న, బుడ్డప్ప, హమాలి నాయకులు సుధాకర్, రాముడు పాల్గొన్నారు. **కర్నూలు క్రైమ్ :** సమస్యలు పరిష్కారం చేయకపోతే పోరాటం ఉధృతం చేస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కెవి.నారాయణ, జి.రామకృష్ణ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కర్నూలు మండలం తహశీల్దార్ కార్యాలయం ముందు మండల నాయకులు రాఘవేంద్ర అధ్యక్షతన ధర్నా నిర్వహించారు.

క్రిష్ణగిరి: తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నాలో జిల్లా నాయకులు జె.నాగేశ్వరావు మాట్లాడారు.

వెల్దుర్తి: తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వై.నగేష్ మాట్లాడారు.

తుగ్గలి : తుగ్గలి తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సిపిఎం మండల కార్యదర్శి శ్రీరాములు మాట్లాడారు. కల్లూరు, ఓర్వకల్, సి.బెళగల్, తహశీల్దారు కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించి వినతిపత్రాలు సమర్పించారు.

కలెక్టరేట్ ఎదుట ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ.గఫూర్

కోడుమూరులో వినతిపత్రం అందజేస్తున్న ప్రభాకర్‌రెడ్డి, నాయకులు

వినతిపత్రం అందజేస్తున్న కెవి.నారాయణ, రామకృష్ణ, నాయకులు

జిల్లావ్యాప్తంగా విస్తారంగా వర్షాలు

- ఇప్పటికే వాడుతున్న పంటలకు జీవం
- అత్యధికంగా తుగ్గలిలో 62.4, అత్యల్పంగా గోనెగండ్ల లో 5.4 మిల్లీమీటర్లు

ప్రజాశక్తి- కర్నూలు అగ్రికల్చర్

కర్నూలు, నంద్యాల, జిల్లా వ్యాప్తంగా సోమవారం ఎడతెరపి లేని వర్షం కురిసింది. నంద్యాల జిల్లా సంజామల మండలం సంజామల-కానాల గ్రామాల మధ్య గోంద్రవాగు నది భారీ వర్షాలకు ఉప్పొంగి ప్రవహిస్తుండడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. అత్యవసర పరిస్థితులలో ఉన్న వారు దూరంగా ఉన్న పేరుసోమలకు వెళ్లి కోవెలకుంట్లకు వెళ్తున్నారు. ఆత్మకూరు, కొత్తపల్లి మండలాల్లో మోస్తరు వర్షం కురిసింది. అవుకు మండలంలో చెరువుల్లోకి నీళ్లు వచ్చి చేరాయి. పత్తికొండ రెవెన్యూ డివిజన్ వ్యాప్తంగా మోస్తరు వర్షం కురిసింది. ఇప్పటికే వాడుతున్న పంటలకు జీవం పోసినట్లయింది. ఇక వర్షాలు రావు కరువు ఛాయలు అలుముకున్నాయనుకున్న రైతుల్లో సాగుపై మళ్లీ ఆశలు చిగురించాయి. ఖరీఫ్ సీజన్ ఈనెలాఖరు వరకు ఉండటంతో కొన్ని పంటలు వేసే అవకాశం ఉంది. అయితే తుంగభద్ర, శ్రీశైలం ప్రాజెక్టులకు నీరు చేరితేనే పూర్తిస్థాయిలో రైతులకు మేలు జరగనుంది. చూడాలి మరి ఈ వర్షం ఎన్నాళ్లు ఎంత మోతాదులో కురుస్తుందో... అత్యధికంగా తుగ్గలిలో 62.4 మిల్లీమీటర్లు, అత్యల్పంగా గోనెగండ్ల లో 5.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయినట్టు అధికారులు తెలిపారు. కర్నూలు జిల్లాలో 26 మండలాల్లో వర్షం కురవడం వల్ల ఇప్పటికే వాడుతున్న పంటలకు జీవం పోసినట్టు అయిందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే చాలా మండలాల్లో వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలు ఎండిపోయాయి. అయితే గత రెండు రోజులుగా తుఫాను కారణంగా జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలతో రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఆగస్టు నెలలో 74 శాతం లోటు వర్షపాతం నమోదు అవడం రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. అంతేకాకుండా నైరుతి రుతుపవనాలు రావడమే ఆలస్యంగా ఉండటం సరైన సాగు నమోదు కాకపోవడం రైతాంగాన్ని మరింత కుదేలు చేసింది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు రైతులు ఆశించినంత స్థాయిలో కురిస్తే ఖరీఫ్‌సాగు ఆశాజనకంగా ఉంటుందని రైతులు తెలుపుతున్నారు. ప్రస్తుతం జిల్లాలో ఆదోని 59.4, గూడూరు 51.2, ఆస్పరి 46.4, కోడుమూరు 44.8, ఓర్వకల్ 44.2, మద్దికెర 43.4, హాలహర్వి 42.6, క్రిష్ణగిరి 36.2, కౌతాళం 36.00, కర్నూలు అర్బన్ 35.8, కల్లూరు 35.2,కర్నూలు రూరల్ 34.2,ఇలా జిల్లా వ్యాప్తంగా వర్షపాతం నమోదయింది.

కష్టాల బోధన...

- నెరవేరని సిపిఎస్ హామీ - ఫేస్ యాప్‌తో ముప్పతిప్పలు
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయులు - నేడు ఉపాధ్యాయ దినోత్సవం
- వేడుకలు, సన్మానాలను బహిష్కరించిన ఉపాధ్యాయ సంఘాలు

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

సమాజానికి ఉపయోగపడేలా విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్రే కీలకం అలాంటి ఉపాధ్యాయులకు బోధన కష్టాలు పెరుగుతున్నాయి. సిపిఎస్ హామీని నెరవేర్చకపోవడం ఒక వైపేతే ఫేస్ రికగ్నైజేషన్ యాప్ ద్వారా హాజరు మరో వైపు వారిని ముప్పతిప్పలు పెడుతున్నాయి. దీంతో ఉపాధ్యాయుల నుంచి ఆగ్రహం వ్యక్తమవుతోంది. ప్రభుత్వం నిర్వహించే ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను, సన్మానాలను బహిష్కరిస్తున్నట్లు ఇప్పటికే ఉపాధ్యాయ సంఘాలు ప్రకటించాయి..

ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కష్టాలు తీవ్రమవుతున్నాయి. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షనేతగా ఉన్నప్పుడు ఎన్నికల ముందు పాదయాత్ర సందర్భంగా అధికారంలోకి వచ్చిన వారంలోపు సిపిఎస్(కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం)ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తానని, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేస్తానని మాట ఇచ్చారు. అధికారంలోకి వచ్చి మూడున్నర సంవత్సరాలు అవుతున్నా ఇప్పటి వరకూ ఆ హామీని నెరవేర్చలేదు. సిపిఎస్‌ను రద్దు చేయడం సాధ్యం కాదంటూ చెబుతున్నారు. ఇచ్చిన మాట అమలు చేయాలని అడుగుతున్న ఉద్యోగుల పైన నిర్బంధం ద్వారా ఉద్యోగులను, కుటుంబ సభ్యులను, చిత్రహింసలకు గురి చేస్తున్నారు. ఈ నెల 1న ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలు చలో విజయవాడకు పిలుపునివ్వగా పోలీసులు ఉపాధ్యాయులను తీవ్రంగా హింసించారు. నోటీసులు జారీ చేయడంతో పాటు ముందస్తు అరెస్టులకు పూనుకున్నారు. కొన్ని ప్రాంతాల్లో పోలీసులు ఒక అడుగు ముందుకేసి ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలకు బాడుగకు వెళ్లే వాహనాలను సీజ్ చేస్తామని ప్రయివేటు వాహనదారులకు హెచ్చరికలు జారీ చేశారు. ఇలా రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్‌ను రద్దు చేయకపోగా దానిపై అడిగే వారిపై నిర్బంధాన్ని ప్రయోగిస్తోంది. దానికి తోడు ఉపాధ్యాయులు తమ ఫోన్‌లలోనే ఫేస్ రికగ్నైజేషన్ యాప్ ద్వారా రోజు వారీ హాజరు నమోదు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆగస్టు 16 నుండి ఈ విధానాన్ని మొదలు పెట్టింది. గురువారం నుంచి ఆ యాప్ ద్వారానే హాజరు నమోదు చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సర్వర్ మొరాయిస్తుండడంతో ఉపాధ్యాయులు సెల్ ఫోన్‌తో కుస్తీ పడుతున్నారు. మారుమూల ప్రాంతాల్లో నెట్ కవరేజ్ లేకపోవడంతో యాప్ ఓపెన్ కాకపోవడం, సర్వర్లు పని చేయకపోవడంతో ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉపాధ్యాయులు ఉదయం 8 నుండి 9 గంటలలోపు యాప్ ఓపెన్ చేసి ముఖహాజరు వేయాలి. ముఖం యాప్‌లో కనపడాలి లేకుంటే హాజరు లేనట్టే. ప్రభుత్వం కేటాయించిన సమయం దాటితే ఆరోజు సెలువు పెట్టుకోవాల్సి వస్తుంది. లేకుంటే గైర్హాజర్ కిందకు వస్తారు. కాబట్టి ఎలాగైనా యాప్‌లో హాజరు వేసుకోవాలని ఉపాధ్యాయులు చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు. సర్వర్‌లు మొరాయించడంతో పాటు యాప్ ఓపెన్ కాక నానా అవస్థలు పడుతున్నారు. కర్నూలు జిల్లా వ్యాప్తంగా 7,909 మంది ఉపాధ్యాయులు ఉండగా 7,304 మంది ఆ యాప్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. వారిలో 50 నుంచి 60 శాతం మందికే ఈ యాప్ సక్రమంగా పనిచేస్తోంది. యాప్‌లో హాజరు వేయలేని వారు ఆ రోజు విధులకు హాజరకానట్లే పరిగణలోకి వస్తోంది. దాంతో పాటు మధ్యాహ్న భోజనం, మరుగుదొడ్ల శుభ్రత వంటి వివరాలను కూడా యాప్‌లో నమోదు చేయాల్సి ఉంది. ఇలా ఉపాధ్యాయులకు ఇతర పనులకే సమయం సరిపోతుండటంతో బోధనకు సరైన సమయాన్ని కేటాయించలేకపోతున్నారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించకపోవడంతో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను, సన్మానాలను ఉపాధ్యాయ సంఘాలు బహిష్కరిస్తున్నట్లు ఇప్పటికే ప్రకటించాయి.

తెప్పలి రామకృష్ణకు నివాళ్లు అర్పిస్తున్న రైతు సంఘం నాయకులు

దోపిడీ రహిత సమాజం కోరిన రామకృష్ణ

ప్రజాశక్తి- కర్నూలు కార్పొరేషన్

దోపిడీ లేని సమాజం రావాలని కోరుకున్న వ్యక్తి టి.రామకృష్ణ అని ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి. రామకృష్ణ అన్నారు. సోమవారం రైతు సంఘం రాష్ట్ర నాయకులు టి.రామకృష్ణ వర్ధంతి కార్మిక కర్షక భవన్లో నిర్వహించారు. ముందుగా టి.రామకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించారు. అనంతరం జి .రామకృష్ణ మాట్లాడుతూ టి.రామకష్ణ ఏడవ వర్ధంతి సందర్భంగా ఆయన రైతులకు చేసిన సేవలను కొనియాడారు. జిల్లాలో రైతు ఉద్యమం కోసం మంచికృషి చేశాడని ప్రధానంగా పట్టు రైతులు, సీడు రైతుల కోసం అహర్నిశలు పనిచేశాడని గుర్తు చేశారు. ఆత్మకూర్ తాలూకా పాములపాడు మండలం లింగాలలో జన్మించిన రామకష్ణ తన చిన్నతనం నుండే వామపక్ష రాజకీయాలలో పని చేసి దోపిడీ సమాజానికి వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు చేశారని అన్నారు. రాష్ట్ర స్థాయిలో రైతువాణి పత్రిక కోసం ,సహాయ కార్యదర్శిగా కూడా పనిచేసి రైతులకు తన సేవలు అందించాడని తెలిపారు. రామకృష్ణ ఆశయసాధనకోసం రైతులు, కార్మికులు కృషి చేయాలని సూచంచారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం సీనియర్ నాయకులు జి. ఆంజనేయులు, రైతు సంఘం కర్నూలు మండల కార్యదర్శి మత్యుంజయ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు హుస్సేనయ్య, వి.వెంకటేశ్వర్లు, సిఐటియు యునాయకులు కె.మధు, ఎల్లా గౌడు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారత టిడిపి తోనే సాధ్యం : గౌరు చరిత

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

మహిళా సాధికారత టిడిపితోనే సాధ్యమని ఆ పార్టీ పాణ్యం ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత అన్నారు. సోమవారం కల్లూరు అర్బన్ 37 వ వార్డు ఉల్చాల రోడ్డు ప్రాంతంలో టిడిపి ఆధ్వర్యంలో మహాశక్తి, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాలు నిర్వహించారు. టిడిపి మహిళా నేతలు ఇంటింటికి తిరుగుతూ మహాశక్తి పథకంలోని తల్లికి వందనం, ఆడబిడ్డనిధి, దీపం పథకం, ఉచిత బస్సు ప్రయాణం గురించి వివరించారు. ఈ సందర్భంగా గౌరు చరిత మాట్లాడుతూ రచ్చబండ కార్యక్రమం నిర్వహించి మొట్టమొదటిగా మహిళల కోసం డ్వాక్రా పథకం ప్రారంభించిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని అన్నారు. మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగటానికి టిడిపి ప్రభుత్వం ఎంతో కషి చేసిందని వివరించారు. రాబోయే ఎన్నికల్లో తిరిగి రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబును గెలిపించుకోవాల్సిన ఆవశ్యకతను ప్రజలకు వివరించారు. నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కె పార్వతమ్మ, 37 వ వార్డ్ ఇంచార్జి కష్ణవేణమ్మ, తదితరులు పాల్గొన్నారు.0

'స్పందన' సమస్యల పరిష్కారానికి చర్యలు

- ఇన్‌ఛార్జీ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య

ప్రజాశక్తి - కర్నూలు అగ్రికల్చర్

'జగనన్నకు చెబుదాం - స్పందన' కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలను సత్వరమే నాణ్యతతో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఇన్‌ఛార్జీ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషత్ మీటింగ్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'జగనన్నకు చెబుదాం-స్పందన' కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను ఇన్‌ఛార్జీ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య స్వీకరించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఎలోకి వెళ్లకుండా చూడాలన్నారు. ల్యాండ్ లింకేజెస్‌కు సంబంధించి ఆధార్ సీడింగ్, మ్యూటేషన్స్‌కు సంబంధించి ఫార్మ్-8 జనరేట్‌ను త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తహశీల్దార్లను ఆదేశించారు. మండలాల్లో ఉన్న పోలింగ్ కేంద్రాల తనిఖీ ఆగస్టు 31 నుంచి జరుగుతోందని, సంబంధిత ఏఈఆర్ఓ, తహశీల్దార్లు ఫిజికల్ వెరిఫికేషన్ చేసి సెప్టెంబరు 15లోపు తనిఖీ నివేదిక అందజేయాలని తెలిపారు. రేషన్ బియ్యం సరఫరా చేసే ఎండియు ఆపరేటర్లు ఇంటింటికీ వెళ్లి బియ్యం సరఫరా చేయడం లేదన్న ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని చెప్పారు. సంబంధిత తహశీల్దార్లు నెలకోసారి ఎండియు ఆపరేటర్లతో సమీక్ష నిర్వహించి రేషన్ బియ్యం ఇంటింటికీ చేరేలా చర్యలు తీసుకోవాలని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తహశీల్దార్లను ఆదేశించారు.

వినతులను స్వీకరిస్తున్న ఇన్‌ఛార్జీ కలెక్టర్ మౌర్య

ఇక్కడెలా ఉండాలి...?

టిడ్కో గృహాలపై లబ్ధిదారుల సూటి ప్రశ్న

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

నంద్యాలకు, అనంతపురం రోడ్లను కలుపుతూ ఉన్న రింగ్ రోడ్డు పక్కన కొండల్లో కర్నూలు నగరవాసుల కోసం పదివేల టిడ్కో గహాలు నిర్మించారు. కానీ అక్కడ కనీస అవసరాలు లేకుండా కాపురం ఎట్టా చేసేదని లబ్ధిదారులు వాపోతున్నారు. టిడిపి ప్రభుత్వంలో నిర్మించిన ఇళ్లకు ఇంతవరకు కనీస అవసరాలు అయిన తాగునీరు, రవాణా సౌకర్యం, మార్కెట్, విద్య, వైద్యం, ఉపాధి సౌకర్యాలు లేకుండా జీవించడం భారంగా మారుతుంది. టిట్కో గహాల నుండి నగరానికి రావాలంటే వంద, పోవాలంటే రూ.100 ఆటోలకు పెట్టాల్సి వస్తుంది. తిరిగి వెళ్లాలంటే మరో వంద ఖర్చు అవుతుంది. పదివేల గృహాలలో 300 ఎస్ఎఫ్‌టి 3628, 365 ఎస్ ఎఫ్ టి 441, 430 ఎస్ఎఫ్ టి 668 మొత్తం 4737 మాత్రం రిజిస్ట్రేషన్లు పూర్తి అయ్యాయి. అందు 300 ఎస్ఎఫ్ టి 849, 365 ఎస్ ఎఫ్ టి 135, 430 ఎస్ఎఫ్‌టి 36, మొత్తం 1020 మందికి గహాలను అప్పజెప్పారు. 400 మంది ఇళ్లకు మీటర్లు కూడా ఇచ్చారు. గృహాలు లేక బాడుగలు కట్టలేక ఇబ్బందులు పడేవారు ఇప్పటిదాకా 100 మంది దాకా చేరారు. ఇళ్లను కట్టి వదిలివేయడంతో చెదలు పట్టి తలుపులన్నీ పాడైపోయాయి.

కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలి

లబ్ధిదారుల డిమాండ్

తాము అక్కడ చేరి నివాసం చేయాలంటే కనీస అవసరమైన అక్కడే ఉపాధి అవకాశాలు కల్పించాలి. రవాణా సౌకర్యం, మార్కెట్ సౌకర్యం, పాఠశాల, నిత్యవసర వస్తువుల అంగళ్లు, తాగునీరు, వైద్యశాల లాంటివి ఏర్పాటు చేయాలి. కనీసం రెగ్యులర్‌గా బస్సులు తిప్పకపోయినా నంద్యాలకు వెళ్లే పల్లె వెలుగు బస్సులను వయా తిట్కో గృహాల మీదుగా వెళ్లేటట్లు ఏర్పాటు చేయాలి. టిడిపి ప్రభుత్వంలో టిడ్కోగృహాల కోసం డిడిలు కట్టి అనర్హులు అయినటువంటి వారు 938 మంది ఉన్నారు. వారిలో లబ్ధిదారుల నుండి తీసుకున్న డిడిలు సంబంధించిన డబ్బులు ప్రభుత్వానికి చెల్లించకుండా కార్పొరేషన్ లో ఉన్న వాటిని 23 మంది లబ్ధిదారులకు తిరిగి చెల్లించారు. ఇంకా 915 మందికి వారు చెల్లించిన డబ్బులు వాపసు ఇవ్వాల్సి ఉంది. ప్రభుత్వం నుండి డబ్బులు వచ్చిన వెంటనే 915 మందికి కూడా డబ్బులు చెల్లిస్తామని అధికారులు తెలిపారు.


టిడ్కో గృహాల వద్ద లబ్ధిదారులకు ఇళ్లు చూపుత్ను పెంచలయ్య

కేటాయించిన ఇల్లు తలుపులు చెదలు పట్టాయి

సయ్యద్ ఆసియాబి, అమీర్ హైదర్ ఖాన్ నగర్



మాకు కేటాయించిన ఇల్లు అన్ని వసతులతో హ్యాండ్ ఓవర్ చేస్తే ఇంట్లో చేరుతాం. చేరెందుకు సామాన్లతో సహా వెళ్లగా తలుపులన్నీ చెదలు పట్టి పాడైపోయాయి. తిరిగి వెనక్కు రావాల్సి వచ్చింది.

కనీస అవసరాలు తీర్చాలి : ప్రభుదాస్

టిడ్కో గృహాల్లో తాము చేరాం. కనీస అవసరాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. ముఖ్యంగా రవాణా, విద్య, వైద్యం, తాగునీరు, మార్కెట్ సౌకర్యం తోపాటు చుట్టూ ప్రహరీ గోడ ఏర్పాటు చేసి సెక్యూ రిటీ గార్డును నియ మించాలి. అక్కడే చిన్న చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పించాలి.

సిఎస్‌కు స్వాగతం పలుకుతున్న ఎస్‌పి, ఇన్‌ఛార్జి కలెక్టర్ నారపురెడ్డి మౌర్య

సిఎస్‌కు ఘనంగా స్వాగతం

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

మంత్రాలయ రాఘవేంద్ర స్వామి 352వ ఆరాధనోత్సవాలలో పాల్గొననున్న సందర్భంగా సోమవారం కర్నూలు పోలీసు అతిథి గహానికి చేరుకున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్. జవహర్ రెడ్డికి జిల్లా ఇంఛార్జి కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, డిఐజి సెంథిల్ కుమార్, జిల్లా ఎస్‌పి జి.కృష్ణకాంత్, సెబ్ అదనపు ఎస్పీ కష్ణకాంత్ పటేల్, మున్సిపల్ కమిషనర్ భార్గవ్ తేజ, డిఆర్ఓ నాగేశ్వరరావు, ఆర్‌డిఓ హరి ప్రసాద్ తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సిఎస్ కొద్దిసేపు విశ్రాంతి తీసుకొని అనంతరం రోడ్డుమార్గంలో మంత్రాలయానికి బయల్దేరి వెళ్లారు.

పోలీస్ స్పందనకు 85 ఫిర్యాదులు

ప్రజాశక్తి- కర్నూలు క్రైమ్

జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్‌పి జి. కృష్ణ కాంత్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్‌పి అడ్మిన్ టి. సర్కార్ సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్పందనకు 85 ఫిర్యాదులు వచ్చాయి. స్పందనకు వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ స్పందన కార్యక్రమంలో డిఎస్‌పి శ్రీనివాసులు , లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, సిఐలు పాల్గొన్నారు.

ఈ-పంట నమోదు చేసుకోవాలి : ఎఒ

ప్రజాశక్తి- సి బెళగల్

ఖరీఫ్ సీజన్లో ఈ - పంట నమోదు తప్పనిసరిగా చేసుకువాలని ఎఒ మల్లేష్ కుమార్ మండలంలోని రైతులకు సూచించారు. సోమవారం బురాన్ దొడ్డిలో రైతుభరోసాను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఇక్కడే సిబ్బందితో సమీక్షించి మాట్లాడారు. పంట నమోదుతో పంటబీమా, పంట ధరలవంటివి వర్తిస్తాయని అన్నారు. రైతులకు అవగాహన పెంచాలని సిబ్బందిని ఆదేశించారు.

ఘనంగా ఉరుసు మహోత్సవం

- టిడిపి ఇన్‌ఛార్జీ మీనాక్షి నాయుడు పూజలు

ప్రజాశక్తి - ఆదోని

ఉత్సవంలో పాల్గొన్న మీనాక్షి నాయుడు

ఆదోనిలోని ఫరీస మొహల్లాలో హజరత్ షేక్ సుఫీ ఫరీస రహమతుల్లా ఆలై 343వ ఉరుసు మహోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. పట్టణ వాసులు, రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు దర్గాకు తరలివచ్చి పూలమాలలు, చాదర్ సమర్పించి బాబాను దర్శించుకున్నారు. ఫరీస మొల్లా ప్రాంతానికి చెందిన టిడిపి రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి గడ్డ ఫక్రుద్దీన్ ఆధ్వర్యంలో ఆదోని మాజీ ఎమ్మెల్యే, టిడిపి మాజీ ఇన్‌ఛార్జీ కె.మీనాక్షి నాయుడుకు యువత పెద్ద ఎత్తున బాణసంచా పేల్చి స్వాగతం పలికారు. అనంతరం ఫరీసా తాత దర్గాలో ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మీనాక్షి నాయుడు పూలమాల, శాలువాతో సూఫీ ఫరీస హజరత్‌ను సన్మానించారు. రానున్న 2024 అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి భారీ మెజారిటీతో అసెంబ్లీ సీట్లను దక్కించుకోవాలని హజరత్ సూఫీ ఫరీస తాత దర్గాలో ప్రార్థనలు చేశామని, ప్రజలు కూడా తప్పకుండా టిడిపిని గెలిపించాలని మీనాక్షి నాయుడు కోరారు. ఎన్‌బికె టౌన్ ప్రెసిడెంట్ సజ్జాద్ హుస్సేన్, ఎంహెచ్‌పిఎస్ టౌన్ ప్రెసిడెంట్ హుస్సేన్ అహ్మద్, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

బాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

- టిడిపి రాష్ట్ర కార్యదర్శి వైకుంఠం మల్లికార్జున చౌదరి

ప్రజాశక్తి - చిప్పగిరి

వివాహ వేడుకల్లో పాల్గొన్న వైకుంఠం మల్లికార్జున చౌదరి

రాష్ట్రం అన్ని రంగాల్లోనూ ముందు కెళ్లాలంటే మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత చంద్ర బాబుతోనే సాధ్యమని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, టిడిపి ఆలూరు మాజీ ఇన్‌ఛార్జీ వైకుంఠం మల్లికార్జున చౌదరి తెలిపారు. సోమవారం చిప్పగిరిలో గడేకంటి వెంకటేష్ కుమారుని వివాహ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం ఆయన మాట్లాడారు. అన్ని తరగతుల ప్రజలకు న్యాయం చేయగల సత్తా ఉన్న వ్యక్తి ఒక్క చంద్రబాబు మాత్రమేనని తెలిపారు. పరిపాలనలో అనుభవమున్న వారన్నారు. టిడిపి హయాంలోనే గ్రామాల్లో అభివృద్ధి జరిగిందని, వైసిపి ప్రభుత్వం వచ్చాక బటన్ నొక్కుడు మాత్రమే ఉందని తెలిపారు. అభివృద్ధి అంటే కార్యాలయాలు కట్టించడం మాత్రమే కాదన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలందరూ అనుభవమున్న చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. గడేకంటి భీముడు, అమరేష్, కొండా రామాంజనేయులు, గురు గోపాల్, ఎస్‌కె.జహీర్, గుర్రం అనిల్, గౌతం నాయుడు, అమర్ పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- వైసిపి మండల కన్వీనర్ దేశాయి ప్రహ్లాద చారి

ప్రజాశక్తి - కౌతాళం

పింఛన్లను అందజేస్తున్న దేశాయి ప్రహ్లాద చారి

అర్హులైన ప్రతిఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని వైసిపి మండల కన్వీనర్ దేశాయి ప్రహ్లాద చారి తెలిపారు. సోమవారం కొత్తగా మంజూరైన పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి, యువనేత ప్రదీప్ రెడ్డి సహకారంతో మండలానికి 236 కొత్త పింఛన్లు మంజూరయ్యాయని తెలిపారు. సర్పంచి పాల్ దినకరన్, పంచాయతీ కార్యదర్శి ఆంజినేయులు, ఉప సర్పంచి సక్రి తిక్కయ్య, వైస్ ఎంపిపి బుజ్జిస్వామి, మాజీ సర్పంచి అవతారం, సమద్ బాష, ఉమాపతి, రాజా అహ్మద్, భీమేష్, రామకృష్ణ, వీరేష్ పాల్గొన్నారు.

టిడిపితోనే రాష్ట్ర భవిష్యత్తు

- మాజీ కౌన్సిలర్ రంగస్వామి గౌడ్

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ప్రచార పత్రాలను అందిస్తున్న రంగస్వామి గౌడ్

టిడిపితోనే రాష్ట్రానికి భవిష్యత్తు ఉంటుందని 5వ వార్డ్ మాజీ కౌన్సిలర్ రంగస్వామి గౌడ్ తెలిపారు. సోమవారం 5వ వార్డులో రంగస్వామి గౌడ్ అధ్వర్యంలో కరపత్రాలను పంచుతూ ప్రచారం చేశారు. వచ్చే 2024 ఎన్నికల్లో గెలిచి టిడిపి అధికారంలోకి వచ్చాక 'భవిష్యత్తుకు గ్యారెంటీ' వాగ్దానాలను ప్రజలకు వివరించారు. బూత్ కన్వీనర్లు నాగుర్ బాషా, మిన్నెల్లా హుస్సేన్, శ్రీనివాసులు, వార్డు కార్యకర్తలు గోవిందు, వీరా రెడ్డి, మాధవ స్వామి, నాగరాజు పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై

పోరాటాలకు సిద్ధం కావాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయి
- సిపిఎం ఆధ్వర్యంలో నిరసనలు

ప్రజాశక్తి - విలేకరులు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై సిపిఎం చేస్తున్న పోరాటాలకు ప్రజలు మద్దతు తెలపాలని సిపిఎం నాయకులు కోరారు. సోమవారం సిపిఎం కేంద్ర, రాష్ట్ర కమిటీల పిలుపుమేరకు తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. ప్రజా సమస్యలను పరిష్కరించాలని, ప్రజలపై భారాలు వేయడం మానుకోవాలని డిమాండ్ చేశారు. విద్యుత్ చార్జీలను తగ్గించాలని, స్మార్ట్ మీటర్లు వద్దని, రూ.400లకే గ్యాస్ అందించాలని కోరారు. నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలని, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ధరల నియంత్రణ నిధిని ఏర్పాటు చేయాలని, ఖాళీగా ఉన్న అన్ని రకాల పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ఆస్తి పన్ను పెంపుదలను ఉపసంహరించుకోవాలని, చెత్త పన్నును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి పెండింగ్ బిల్లులు ఇవ్వాలని, పట్టణాల్లో ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలని కోరారు. నిరుద్యోగం, విద్యుత్ చార్జీలు, అధిక ధరలను నియంత్రించాలని డిమాండ్ చేశారు.

దేవనకొండ తహశీల్దార్ కార్యాలయం ముందు సిపిఎం నాయకులు అశోక్ అధ్యక్షతన నిరసన చేపట్టారు. సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దేశాయి, జిల్లా నాయకులు బి.వీరశేఖర్ మాట్లాడారు. ఒకే దేశం.. ఒకే పన్ను పేరుతో జిఎస్‌టిని తీసుకొచ్చి చిన్న వ్యాపారుల గొంతు నులిమేశారని విమర్శించారు. గ్రామీణ ప్రాంతాల వ్యాపారాన్ని కూడా కార్పొరేట్ అధిపతులకు కట్టబెట్టారని పేర్కొన్నారు. దేశ ప్రజలు భారాల గురించి ఆలోచించుకోకుండా కులం, మతం పేరుతో విడగొట్టి బిజెపి దుర్మార్గంగా పాలన చేస్తోందని విమర్శించారు. సిపిఎం నాయకులు సూరి, యూసుఫ్, రాయుడు, రాముడు, మహేంద్ర, సుంకన్న, కౌలుట్ల స్వామి, ఓంకార్, లక్ష్మిరెడ్డి, రాజశేఖర్ రెడ్డి, సుధాకర్, ఏలియా, లింగన్న, వీరేంద్ర, రామాంజనేయులు పాల్గొన్నారు. **మంత్రాలయం** తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం మండల కార్యదర్శి హెచ్.జయరాజు ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ శశిశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.అంజిబాబు, నాయకులు ప్రాణేష్, ఆంధ్రయ్య, అంజి, లక్ష్మన్న, సుధాకర్ పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు**లో తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు బి.రామాంజనేయులు, జిల్లా నాయకులు సి.గోవిందు, జిల్లా కమిటీ సభ్యులు హనుమంతు, రైతుసంఘం తాలూకా నాయకులు లక్ష్మీనరసయ్య, డివైఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షులు సురేష్, సిఐటియు పట్టణ కార్యదర్శి రాముడు, ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి విజయ్, కెవిపిఎస్ పట్టణ కార్యదర్శి ఆంథోని, నాయకులు రాజు, రామేష్, రవి, రంగనాథ్, కృష్ణ, అజిత్, రాముడు, బాలు పాల్గొన్నారు. **గోనెగండ్ల**లోని ఎంపిడిఒ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. సిపిఎం మండల నాయకులు మారేష్ అధ్యక్షత వహించారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.ఆనంద్ బాబు, మండల కేంద్ర శాఖ కార్యదర్శులు కరుణాకర్, దండు ఖాజా మాట్లాడారు. గోనెగండ్ల మండలాన్ని కరువుగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని కోరారు. గాజులదిన్నె ప్రాజెక్టు ఉన్నా గోనెగండ్ల మండలానికి మాత్రం తాగు, సాగునీటి కరువు తప్పడం లేదని తెలిపారు. కెవిపిఎస్ మండల అధ్యక్షులు మాదన్న, కాటికాపరుల సంఘం నాయకులు మల్లికార్జున, రంగన్న, చర్మకారుల సంఘం నాయకులు చెవిటి రంగన్న, నాయకులు జి.రంగన్న, నరసింహుడు, దేవన్న, గిడ్డయ్య, మాణిక్యం, రంగన్న పాల్గొన్నారు. **ఆలూరు** తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, తహశీల్దార్ రామాంజనేయులుకు వినతిపత్రం అందజేశారు. సిపిఎం నాయకులు కెపి.నారాయణ స్వామి, ఈరన్న, నాగరాజు, వీరేష్, విఠల్, గౌడ్, గోవర్ధన్, గిరిమూర్తి పాల్గొన్నారు. **ఆస్పరి** తహశీల్దార్ కార్యాలయం ముందు రంగస్వామి అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు హనుమంతు, మండల నాయకులు రామాంజినేయులు, ఇబ్రహీం, మధు రెడ్డి, రవి, వెంకట రాముడు, మల్లి, దస్తగిరి, లాలప్ప, రంగస్వామి, అక్బర్, నవీన్, తిప్పన్న, షాషావలీ పాల్గొన్నారు. **పెద్దకడబూరు** మండలంలోని హెచ్.మురవని, దొడ్డి మేకల సచివాలయాల వద్ద నిరసన చేపట్టారు. సిపిఎం మండల కార్యదర్శి తిక్కన్న, పరమేష్, ఉప్పర ఈరన్న, నాయకులు ఉప్పర చిన్న రాముడు, బాష, ఈరన్న పాల్గొన్నారు. **నందవరం** తహశీల్దార్ కార్యాలయం ముందు మండల నాయకులు ఏల్లేష్ అధ్యక్షతన ధర్నా చేపట్టారు. అనంతరం తహశీల్దార్ నిత్యానంద రాజుకు వినతిపత్రం అందజేశారు. సిపిఎం మండల కార్యదర్శి దేవపుత్ర, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రంగప్ప, నాయకులు రవి, పెద్దయ్య, దేవదాసు, స్వామి దాసు, నరసింహులు, పౌవులయ్య, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రాజు, మండల నాయకులు నాగన్న పాల్గొన్నారు.

దేవనకొండ తహశీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న గౌస్ దేశాయి

మంత్రాలయంలో వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఎమ్మిగనూరులో నిరసన చేపడుతున్న నాయకులు

గోనెగండ్లలో ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులు

ఆలూరు తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

సేవలు ఘనం.. జీతాలు శూన్యం...

- ఐదు నెలలుగా జీతాలు రాక ఎంపిఇఒల ఇబ్బందులు

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

రైతుల వ్యవసాయ పనుల్లో వారి సేవలు ఘనమే.. వారికి జీతాలు నెలల తరబడి రాక ఇబ్బందులు తప్పడం లేదు. బహుళ ప్రయోజన విస్తరణాధికారులు (ఎంపిఇఒ) 5 నెలలుగా వేతనాలు అందక అవస్థలు పడుతున్నారు. రైతుభరోసా కేంద్రాల్లో పని చేస్తూ వ్యవసాయ, అనుబంధ శాఖల సేవలను విస్తరిస్తూ, రైతులకు పంటల సాగులో చేయూతనిస్తున్నారు. అధికారులను వేతనాలు అడగలేక, ఆందోళనలు చేపట్టలేక, ఎప్పటికైనా వస్తుందని అప్పులతో కుటుంబాలను నెట్టుకొస్తున్నారు. 5 నెలలుగా వేతనాలు అందలేదు. తమ పరిస్థితి దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పని ఒక్కటే.. జీతం ఎప్పుడో..?

గత టిడిపి ప్రభుత్వ పాలనలో గ్రామస్థాయిలో బహుళ ప్రయోజన విస్తరణాధికారుల పేరుతో ఎంపిఇఒలను నియమించారు. వీరు సేవలను విస్తరిస్తూ కర్షకుల మన్ననలు పొందారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎంపిఇఒలను గాలికొదిలేసింది. గ్రామస్థాయిలో రైతుభరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి, వ్యవసాయ, ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖలకు సంబంధించి గ్రామ వ్యవసాయ సహాయకులను నియమించింది. పూర్తిస్థాయిలో పోస్టులు భర్తీ కాకపోవడంతో ఆదోని మండలంలో 9 మంది ఎంపిఇఒలను ఆర్‌బికె సహాయకులుగా నియమించారు. గ్రామ వ్యవసాయ సహాయకులు, ఎంపిఇఒల విధులు ఒక్కటే అయినప్పటికీ ఎంపిఇఒలకు వేతనం తక్కువ. అదీ ఎప్పుడొస్తుందో తెలియని దుస్థితి. మండలంలో 9 మంది ఎంపిఇఒలుగా విధులు నిర్వహిస్తున్నారు. వారికి వేతనంగా రూ.15 వేలు అందజేస్తున్నారు. మారుమూల ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న వీరికి సకాలంలో వేతనాలందకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. కొందరు ఎంపిఇఒలు ఇప్పటికే ఉద్యోగం చేయలేక వెళ్లిపోయారు. ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే వేతనాలు అందజేయాలని ఎంపిఇఒలు డిమాండ్ చేస్తున్నారు.

రైతులకు సలహాలు ఇస్తున్న ఎంపిఇఒ

జీతాలు అందక ఇబ్బందులు

- ఎంపిఇఒ చిన్నఅయ్యన్న, ఆదోని మండలం

గత 5 నెలల నుంచి వేతనాలు రావడం లేదు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉంటూ అప్పులు చేసి, విధులకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఉన్నతాధికారులు స్పందించి ఎంపిఇఒలకు వేతనాలు మంజూరు చేయాలి.

కలుషిత నీరు తాగి

40 మందికి అస్వస్థత

- ఆస్పత్రిలో చికిత్స

ప్రజాశక్తి - హాలహర్వి

మండలంలోని గూళ్యం గ్రామంలో కలుషిత నీరు తాగి 40 మందికి పైగా అస్వస్థతకు గురయ్యారు. సోమవారం గ్రామంలోని ఒహెచ్‌ఆర్ ట్యాంకు ద్వారా సరఫరా అవుతున్న నీటిని తాగి గ్రామంలోని పిల్లలకు, పెద్దలకు వాంతులు, విరోచనాలై తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. బాధితులు బళ్లారిలోని ఓపీడీ ఆస్పత్రి, గూళ్యం ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. గ్రామంలో వైద్యులు మూడు ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. మరి కొంతమంది గ్రామంలోని ఆర్‌ఎంపిల దగ్గర చికిత్స పొందుతున్నట్లు తెలిసింది. గ్రామంలోని తాగునీటి ట్యాంకును పంచాయతీ అధికారులు శుభ్రం చేయకపోవడమే కారణమని పలువురు పేర్కొంటున్నారు.

గూళ్యం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులు

NAME CHANGE

I, CHINTAKUNTA RASOOL, S/o.CHINTAKUNTA KHAJA SAB (Old Name) R/o. H.No:8/116, Kumbar Geri, Adoni, Kurnool dist, AP., I Changed my name as CHINTAKUNTA NABI RASOOL, S/o CHINTAKUNTA KHAJA HUSSAIN Henceforth I will be known as CHINTAKUNTA NABI RASOOL

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
Dispute. No.63/2017

Between:
KAPIL CHITS (KOSTA) PVT. LTD.,Macherla Branch
Represented by its, Legal Officer. .... Disputant
A N D
Kudipudi Sathyanarayana & Other .... Opponents

To
1. Kudipudi Sathyanarayana,S/o.Gogirathaiah Hindu, Aged about 42 year, R/o. Santhosh Puram (P&M),Bhaskarao Pet (V), Kalidindi Krishna District.
2. Kathera Srinivasulu, S/o. Veeranna, Hindu, Aged about 50 years, R/o. Mudumala (V) Balaji (M), Kurnool District.
3. Manam Jai Singh, S/o. Narayanasingh Hindu, Aged about 46 years, R/o Dno 3-26-56 Jawahar Nehru, Chirala, Perala (P) Prakasham District.
4. Maheth Naga Lakshmi Bai ,W/o .Manam Jai Singh, Hindu, Aged about 47 years,R/o Dno 28-649/2 Ranganna Colony Miryalaguda , Nalgonda District.
5.Duddi Bhaskar Rao S/o. Narshimulu Hindu Aged about 41 R/o. Palakalavari Street Dondaparthi Area Visakhapantam District.

Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on **23-09-2023** Hence, you are hereby informed to appear before this court on 23-09-2023 at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.

// BY ORDER OF THE COURT //
J.SRINIVAS REDDY,
ADVOCATE,
Guntur Dist.

పెరుగుతున్న ఆశావహులు...

- టిడిపి టిక్కెట్ కోసం తీవ్ర ప్రయత్నాలు...

ప్రజాశక్తి - ఆదోని

వచ్చే 2024 ఎన్నికల్లో టిడిపి తరపున పోటీ చేసేందుకు ఆ పార్టీ టికెట్ కోసం తీవ్రమైన పోటీ నెలకొంది. వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా గెలిచి అధికారమే పరమావధిగా టిడిపి ముందుకు వెళ్తోంది. ఈ నేపథ్యంలోనే గెలిచే గుర్రాలకే టికెట్ అన్న భావనలో కూడా టిడిపి అధిష్టానం ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే ఆదోని నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు, మాజీ ఇన్‌ఛార్జీ గుడిసె కృష్ణమ్మ, సీనియర్ నాయకులు సూరం భాస్కర్ రెడ్డి, సౌదీ రావుఫ్, మాన్వి దేవేంద్రప్ప, ఉమ్మి సలీం వారి ప్రయత్నాల్లో ఉన్నారు.

'నేను సైతం' అంటున్న నూర్ అహ్మద్

వచ్చే 2024 ఎన్నికల్లో టిడిపి తరపున ఆదోని జిల్లా సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు నూర్ అహ్మద్ బరిలో దిగేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. విద్యావంతుడినైన తనకు కచ్చితంగా టికెట్ వస్తుందన్న భావనలో నూర్ అహ్మద్ ఉన్నట్లు సమాచారం. అందరివాడు, కులమతాలకతీతంగా అందరి మన్ననలు తనకు ఉన్నాయని పలు సందర్భాల్లో ఆయన పేర్కొన్నారు. ప్రజల పక్షాన పోరాడే యువకుడు, ఉన్నత విద్యావంతుడు, గతంలో ఎమ్మెల్యే ఎన్నికల్లో పోటీ చేసిన అనుభవం తనకు కలిసి వస్తుందని చెబుతున్నట్లు వినికిడి. అధికార పార్టీ నాయకుల తప్పులను సోషల్ మీడియా వేదికగా ప్రజలకు వివరిస్తూ ఎండగట్టడంలో ముందుంటున్నారు. ఇక్కడి రాజకీయాలకు సరైనోడని, ఆదోని బంగారు భవిష్యత్తు కోసం పరితపించేవాడని, అలాంటి వ్యక్తిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని పలువురు చెబుతున్నారు.

వైభవంగా రాఘవేంద్రుని రథోత్సవం

- మూలరాముల పూజల్లో పీఠాధిపతులు
- ముగిసిన రాఘవేంద్రుని సప్త రాత్రోత్సవాలు

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన శ్రీరాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు ఆధ్వర్యంలో శ్రీరాఘవేంద్ర స్వామి రథోత్సవం వైభవంగా నిర్వహించారు. సోమవారం రాఘవేంద్రుని సప్త రాత్రోత్సవాల్లో భాగంగా చివరి రోజు మండలంలోని తుంగభద్ర గ్రామంలోని రాఘవేంద్రస్వామి మృత్తికా బృందావనాన్ని నిర్మాల్యం చేసి పంచామృతాభిషేకం, అభిషేకం నిర్వహించారు. అనంతరం పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు మంగళ హారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా కొయ్య రథోత్సవంపై ఉత్సవ మూర్తి ప్రహ్లాదరాయులను అధిష్టించి మంగళ హారతులు ఇచ్చారు. అనంతరం మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ గ్రామ ప్రధాన వీధిలో ఘనంగా ఊరేగించారు.

స్వర్ణమయం... రాఘవేంద్రుని మూల బృందావనం

శ్రీరాఘవేంద్రస్వామి మఠంలో రాఘవేంద్రుని మూల బృందావనం స్వర్ణమయమై భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీమఠంలో రాఘవేంద్రుని నిజ బృందావనాన్ని పూజారులు నిర్మాల్యం చేసి తులసి అర్చన, పంచామృతాభిషేకం వంటి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం బృందావనాన్ని స్వర్ణకవచాలతో, పట్టు వస్త్రాలతో, వివిధ పుష్ప హారాలతో అలంకరించారు. పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు రాఘవేంద్రుని ఆరాధ్య దైవమైన మూల రాములుకు విశిష్ట పూజలు నిర్వహించారు. రాఘవేంద్రుని బృందావనాన్ని దర్శించుకుని నైవేద్య సమర్పణతో మంగళ హారతులు ఇచ్చారు.

మూలరాముల పూజల్లో పీఠాధిపతులు

రాఘవేంద్రస్వామి ఆరాధ్య దైవమైన మూల రాములకు పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు విశేష పూజలు నిర్వహించారు. శ్రీమఠంలోని పూజా మందిరంలో స్వర్ణ మండపంలో బ్రహ్మ కరార్చిత మూలరామదేవునికి దూప దీప నైవేద్య సమర్పణతో, పుష్పాలతో అర్చించి మంగళ హారతులు ఇచ్చారు. మూల రాములు, జయరాములు, దిగ్విజయరాముల మూర్తులను స్వర్ణ పీఠంపై ఉంచి క్షీరాభిషేకంతో పాటు మంగళ హారతులు ఇచ్చారు. మూల రాములు, జయరాములు, దిగ్విజయరాముల మూర్తులను భక్తులకు చూపిస్తూ ప్రత్యేకతను వివరించారు.

పూజలు నిర్వహిస్తున్న పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు

ఉరుకుందకు పోటెత్తిన జనం...

- అధికారులు ఉక్కిరి బిక్కిరి..!
- భక్తులకు తప్పని తిప్పలు
- మూడు కిలోమీటర్ల వరకు కాలినడక

ప్రజాశక్తి - కౌతాళం

శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా శ్రీనరసింహ ఉరుకుంద ఈరన్న స్వామి క్షేత్రానికి భక్తులు పోటెత్తారు. ఒకవైపు కురుస్తున్న చిరు జల్లులు..! వర్షాన్ని కూడా లెక్క చేయకుండా భక్తుల రద్దీ పెరుగుతూ వచ్చింది. ఉరుకుంద ఈరన్న స్వామి పుణ్యక్షేత్రానికి సుమారు రెండు కిలోమీటర్ల వరకు భక్తులు వ్యాపించారు. 4 లక్షల మందికి పైగా భక్తులు పుణ్యక్షేత్రానికి తరలిరావడంతో అధికార యంత్రంగమంతా ఉక్కిరి బిక్కిరైంది. మూడో సోమవారం కావడంతో భక్తులు ఆదివారం రాత్రి క్షేత్రానికి చేరుకున్నారు. భక్తులు అధిక సంఖ్యలో తరలి రావడంతో పుణ్యక్షేత్రం కిటకిటలాడింది. స్వామి వారి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. ఆంధ్ర రాష్ట్రం నుంచే కాక కర్ణాటక, తెలంగాణ, తమిళనాడు, మహారాష్ట్ర నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. తుంగభద్ర దిగువ కాలువలో భక్తులు పుణ్య స్నానాలు ఆచరించి, స్వామివారికి ఇష్టమైన నైవేద్యాన్ని వండి పూజలు నిర్వహించారు. భక్తులు తలనీలాలు సమర్పించారు. స్వామివారి దర్శనం, నిత్యాన్నదాన సత్రం, టికెట్ల కౌంటర్, తలనీలాలు సమర్పించే కల్యాణ కట్ట వద్ద భక్తులు క్యూలైన్లలో వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. పాలకమండలి అధ్యక్షులు నాగరాజు గౌడ్, దేవాలయ సహాయ కమిషనర్ వాణి, సూపరింటెండెంట్ రామ్మోహన్, వెంకటేష్, మల్లికార్జున తమ సిబ్బందితో భక్తుల సౌకర్యాలను పర్యవేక్షించారు. స్వామివారి దర్శనం కోసం భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ కలుగకుండా చర్యలు చేపట్టారు.

వర్షంలోనే వంటకాలు...

శ్రీనరసింహ ఉరుకుంద ఈరన్న స్వామికి ఇష్టమైన నైవేద్యాన్ని భక్తులు వండి తమ భక్తిని చాటుకున్నారు. వర్షం కురుస్తున్నా కట్టెల పొయ్యిపై వంటకాలు చేశారు. చినుకులు పడుతున్నా పొయ్యిలు మంటలు మండుతున్న దృశ్యాలు చూసి భక్తులు ఆశ్చర్యానికి గురయ్యారు.

నాలుగు వైపులా రద్దీ

పుణ్యక్షేత్రానికి నాలుగు వైపులా భక్తుల రద్దీ కొనసాగింది. ఆదోని, కోసిగి, కౌతాళం, హాల్వి రహదారులు భక్తులతో కోలాహలంగా మారింది. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో రావడంతో నాలుగు వైపులా వాహనాలతో నిండిపోయాయి. ఈ రహదారుల నుంచి పుణ్యక్షేత్రానికి చేరుకోవడానికి గంటల తరబడి భక్తులు నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది. పోలీసులు ఎప్పటికప్పుడు వాహనాల రద్దీని గుర్తించి చర్యలు చేపట్టినా భక్తులకు ఇబ్బందులు తప్పలేదు.

ఈరన్న భక్తులకు ఎంత కష్టమొచ్చిందో..!

శ్రావణమాసం మూడో సోమవారం తరలివచ్చిన ఈరన్న స్వామి భక్తులకు కష్టాలు తప్పలేదు. గంట గంటకు భక్తుల రద్దీ పెరుగుతుండడంతో పోలీసు యంత్రాంగం ట్రాఫిక్‌ను నియంత్రించే పనిలో పడ్డారు. ఆదోని వైపు నుంచి వచ్చే బస్సులు ఎర్రిగేరి వైపు నుంచి కౌతాళం మీదుగా ఉరుకుంద క్షేత్రానికి చేరుకునేలా చర్యలు చేపట్టారు. కౌతాళం, ఉరుకుంద రహదారిలో సుమారు మూడు కిలోమీటర్ల వరకు ట్రాఫిక్ జామ్ అయింది. ఆటోలు కూడా కామవరం గ్రామ సమీపంలోని నిలిపివేయడంతో భక్తులకు కష్టాలు మొదలయ్యాయి. ఉరుకుంద నుంచి పిల్లాపాపలతో, వంట సామగ్రితో కాలినడకన వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడింది. సుమారు 3 నుంచి 4 కిలోమీటర్ల వరకు కాలినడకన భక్తులు వెళ్లారు. అటువైపు నుంచి వచ్చే భక్తులకు కూడా ఇలాంటి ఇబ్బందులు ఎదురయ్యాయి. ఈ నేపథ్యంలో సిఐ ఎరిషావలీ, ఎస్ఐ నరేంద్ర కుమార్ రెడ్డి సిబ్బందితో కౌతాళం రస్తాలు ఏర్పడిన ట్రాఫిక్ సమస్యను పరిష్కరించి భక్తులకు ఇబ్బందులను తొలగించారు.

భారీ బందోబస్తు

డీఎస్పీ సీతా రామయ్య ఆదేశాల మేరకు సిఐ ఎరీషావలీ, ఎస్ఐ నరేంద్ర కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు బందుబస్తు నిర్వహించారు. భక్తుల రద్దీ ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేశారు. పుణ్యక్షేత్రానికి నలువైపులా ట్రాఫిక్ సమస్య ఏర్పడకుండా చర్యలు చేపట్టారు. పుణ్యక్షేత్రంలో దొంగతనాలు జరగకుండా నిఘా నేత్రాలు ఏర్పాటు చేసి అరికట్టారు.

కాలినడకన వస్తున్న భక్తులు

ఆలయ ఆవరణలో ఉన్న భక్తులు

పత్రికా ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయడము ఏమనగా సూర విజయేశ్వర రెడ్డి S/o. S. సుబ్బారెడ్డి, ఇంటి నెంబర్ : 70-125-9-2-B, కల్లూరు గ్రామం, కర్నూల్ జిల్లా, వారు షెడ్యూల్ ఆస్తి పై Housing Loan కొరకు మా క్లయింట్ అయిన Can fin Homes Kurnool వారికి దరఖాస్తు చేసివున్నారు.

సదరు సూర విజయేశ్వర రెడ్డి S/o S. సుబ్బారెడ్డి, ఇంటి నెంబర్: 70-125-9-2-B, కల్లూరు గ్రామం, కర్నూల్ జిల్లా, వారు షెడ్యూల్ ఆస్తి వారికి విక్రయ రిజిస్టర్ దస్తావేజు నెంబర్: 3001/2022, Dated: 09/03/2022, ద్వారా పొందినారు. సదరు ఈ సూర విజయేశ్వర రెడ్డి S/o S. సుబ్బారెడ్డి, వారు షెడ్యూల్ ఆస్తికి సంబందించిన లింక్ దస్తావేజు సంఖ్య 3393/2010. Dated: 01/05/2010, గల డాక్యుమెంట్స్ పోయినదని తెలిపినాడు. సదరు డాక్యుమెంట్ ఇంటి నెంబరు: 70/125-9-2. (ఉత్తర భాగం ఇల్లు) సంబంధించిన లింక్ డాక్యుమెంట్. ఈ డాక్యుమెంట్స్ కి సంబందించిన సర్వాధికారములు నా క్లయింట్‌కు కలవు. ఈ ఆస్తి పై ఎవ్వరికైనా ఎలాంటి హక్కు కానీ అధికారము కానీ ఆక్షేపణలు ఉన్న ఎడల ఈ ప్రకటన వెలువడిన 7 రోజుల లోపల ఈ క్రింది అడ్రెస్ న్యాయవాదిని కలిసి మీ యొక్క హక్కులు కానీ అధికారములు అజీపణలు కానీ నిరూపించుకొనవలెను. లేనిచో ఈ ఆస్తి పై ఎవ్వరికీ ఎలాంటి హక్కు అధికారములు లేవని భావించబడును.

కర్నూలు జిల్లా కల్లూరు సబ్ జిల్లా కర్నూల్ మునిసిపాల్ కార్పొరేషన్ ఏరియా పరిదిలోని వివరములు, కర్నూలు 70వ వార్డు, కల్లూరు 1వ వార్డు నందు గల కల్లూరు గ్రామం సర్వే నెంబర్ 459/2B ఇంటి నెంబర్: 70/125-9-2 (ఉత్తర దిశ భాగం ఇల్లు)

చెక్కుబంది :
తూర్పు : 10 అడుగుల వెడల్పు గల రోడ్
పడమర: భాస్కరయ్య గారి ఇంటి స్థలం
ఉత్తరం : 10 అడుగుల వెడల్పు గల రోడ్
దక్షిణం : నా రెండవ కుమారుడు S. మోహన్ రెడ్డి కి దానము వ్రాయించినట్టి భాగము ఇల్లు, ఇదే ఇంటి నెంబర్ గల 70/125-9-2 నెంబర్ ఇంటిలో మధ్య భాగం

ఇట్లు
M. Jagadiswara Goud, Advocate
18/370, court road, Yemmiganur
Mobile: 9440346080, 7013547388
Bar counsel number AP/516/1994

అధిక ధరలు తగ్గించాలి

- యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్ - జిల్లా వ్యాప్తంగా తహశీల్దార్ కార్యాలయాల ఎదుట సమరభేరి ధర్నాలు

నంద్యాల తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

దేశంలో అధిక ధరలు తగ్గించాలని, నిరుద్యోగ యువతకు ఉద్యోగం, ఉపాధి అవకాశాలు కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలపై సిపిఎం చేపట్టిన సమరభేరి కార్యక్రమంలో భాగంగా అధిక ధరలు, కరెంటు ఛార్జీలు తగ్గించాలని, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ సోమవారం నంద్యాల జిల్లా వ్యాప్తంగా తహశీల్దార్ కార్యాలయాల ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో ధర్నాలు చేపట్టారు. నంద్యాల తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం పట్టణ కార్యదర్శి పుల్లా నరసింహులు అధ్యక్షతన జరిగిన ధర్నాలో జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎ.నాగరాజు మాట్లాడారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజల మీద అధిక భారాలు వేస్తూ, ఆదాని, అంబానీ లాంటి బడా పారిశ్రామిక వేత్తలకు దోచుపెడుతుందని విమర్శించారు. ప్రధాని మోడీ భారతదేశం వెలిగిపోతుందని చెబుతున్నారు కానీ ప్రజలు ఒక్కపూట తిండి కూడా తినలేని పరిస్థితులలో ఉన్నారని అన్నారు. దేశవ్యాప్తంగా మోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి చిన్న పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వం నుంచి ఎటువంటి సహాయం అందక దేశంలో నాలుగు లక్షల చిన్న పరిశ్రమలు మూతపడ్డాయని, ఇది మోడీ వల్లనే జరిగిందన్నారు. మోడీ అధికారంలోకి వచ్చేటప్పుడు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి ఇంతవరకు వాటి ఊసే ఎత్తడం లేదని విమర్శించారు. రైల్వేలో 4 లక్షల ఉద్యోగాలు ఖాళీ ఉన్నాయని, వాటిని భర్తీ చేసే పరిస్థితులలో ప్రధాని మోడీ లేరన్నారు. మోడీ అధికారంలోకి రాకముందు రూ.500 ఉండే గ్యాస్ సిలిండర్ ఈ రోజు రూ. 1200 దాటిందని అన్నారు. నిత్యవసరాల ధరలను విపరీతంగా పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మనిషి చనిపోతే పూడ్చి పెట్టే స్మశానం మీద కూడా పన్ను వేశారన్నారు. ఇలాంటి నాయకులను ఈ దేశం నుంచి పారదోలితే తప్ప ఈ దేశం బాగుపడదని అన్నారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం మోడీ ప్రభుత్వ విధానాలను తూచా తప్పకుండా పాటిస్తుందని, సిఎం జగన్మోహన్ రెడ్డి కూడా ప్రజల మీద భారాలు వేస్తున్నారని చెప్పారు. ధరలను నియంత్రించే చట్టాన్ని తుంగలో తొక్కి ధరలు అదుపు చేయడంలో జగన్మోహన్ రెడ్డి విఫలమయ్యారని విమర్శించారు. సిఎం జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత పదివేల కోట్ల రూపాయలు ప్రజల మీద విద్యుత్ భారం మోపారని అన్నారు. రాష్ట్రంలో 2 లక్షల 56 వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల వద్దకు తీసుకుపోయి వీటిని ఇంటికి సాగనంపాలని కోరారు. అనంతరం తహశీల్దార్ శ్రీనివాసులుకు **(మిగతా 6వ పేజీలో..)**

కష్టాల బోధన

- నెరవేరని సిపిఎస్ హామీ - ఫేస్ యాప్‌తో ముప్పతిప్పలు
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయులు - నేడు ఉపాధ్యాయ దినోత్సవం
- వేడుకలు, సన్మానాలను బహిష్కరించిన ఉపాధ్యాయ సంఘాలు

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

సమాజానికి ఉపయోగపడేలా విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్రే కీలకం అలాంటి ఉపాధ్యాయులకు బోధన కష్టాలు పెరుగుతున్నాయి. సిపిఎస్ హామీని నెరవేర్చకపోవడం ఒక వైపేతే ఫేస్ రికగ్నైజేషన్ యాప్ ద్వారా హాజరు మరో వైపు వారిని ముప్పతిప్పలు పెడుతున్నాయి. దీంతో ఉపాధ్యాయుల నుంచి ఆగ్రహం వ్యక్తమవుతోంది. ప్రభుత్వం నిర్వహించే ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను, సన్మానాలను బహిష్కరిస్తున్నట్లు ఇప్పటికే ఉపాధ్యాయ సంఘాలు ప్రకటించాయి..

ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కష్టాలు తీవ్రమవుతున్నాయి. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షనేతగా ఉన్నప్పుడు ఎన్నికల ముందు పాదయాత్ర సందర్భంగా అధికారంలోకి వచ్చిన వారంలోపు సిపిఎస్(కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం)ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తానని, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేస్తానని మాట ఇచ్చారు. అధికారంలోకి వచ్చి మూడున్నర సంవత్సరాలు అవుతున్నా ఇప్పటి వరకూ ఆ హామీని నెరవేర్చలేదు. సిపిఎస్‌ను రద్దు చేయడం సాధ్యం కాదంటూ చెబుతున్నారు. ఇచ్చిన మాట అమలు చేయాలని అడుగుతున్న ఉద్యోగుల పైన నిర్బంధం ద్వారా ఉద్యోగులను, కుటుంబ సభ్యులను, చిత్రహింసలకు గురి చేస్తున్నారు. ఈ నెల 1న ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలు చలో విజయవాడకు పిలుపునివ్వగా పోలీసులు ఉపాధ్యాయులను తీవ్రంగా హింసించారు. నోటీసులు జారీ చేయడంతో పాటు ముందస్తు అరెస్టులకు పూనుకున్నారు. కొన్ని ప్రాంతాల్లో పోలీసులు ఒక అడుగు ముందుకేసి ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలకు బాడుగకు వెళ్తే వాహనాలను సీజ్ చేస్తామని ప్రయివేటు వాహనదారులకు హెచ్చరికలు జారీ చేశారు. ఇలా రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్‌ను రద్దు చేయకపోగా దానిపై అడిగే వారిపై నిర్బంధాన్ని ప్రయోగిస్తోంది. దానికి తోడు ఉపాధ్యాయులు తమ ఫోన్‌లలోనే ఫేస్ రికగ్నైజేషన్ యాప్ ద్వారా రోజు వారీ హాజరు నమోదు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆగస్టు 16 నుండి ఈ విధానాన్ని మొదలు పెట్టింది. గురువారం నుంచి ఆ యాప్ ద్వారానే హాజరు నమోదు చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సర్వర్ మొరా యిస్తుండడంతో ఉపాధ్యాయులు సెల్ ఫోన్‌తో కుస్తీ పడుతున్నారు. మారుమూల ప్రాంతాల్లో నెట్ కవరేజ్ లేకపోవడంతో యాప్ ఓపెన్ కాకపోవడం, సర్వర్లు పని చేయకపోవడంతో ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉపాధ్యాయులు ఉదయం 8 నుండి 9 గంటలలోపు యాప్ ఓపెన్ చేసి ముఖహాజరు వేయాలి. ముఖం యాప్‌లో కనపడాలి లేకుంటే హాజరు లేనట్టే. ప్రభుత్వం కేటాయించిన సమయం దాటితే ఆరోజు సెలవు పెట్టుకోవాల్సి వస్తుంది. లేకుంటే గైర్హాజర్ కిందకు వస్తారు. కాబట్టి ఎలాగైనా యాప్‌లో హాజరు వేసు కోవాలని ఉపాధ్యాయులు చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు. సర్వర్‌లు మొరా యించడంతో పాటు యాప్ ఓపెన్ కాక నానా అవస్థలు పడుతున్నారు. నంద్యాల జిల్లా వ్యాప్తంగా 6,466 మంది ఉపాధ్యాయులు ఉండగా 5,888 మంది ఆ యాప్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. వారిలో 50 నుంచి 60 శాతం మందికే ఈ యాప్ సక్రమంగా పనిచేస్తోంది. యాప్‌లో హాజరు వేయలేని వారు ఆ రోజు విధులకు హాజరకానట్లే పరిగణలోకి వస్తోంది. దాంతో పాటు మధ్యాహ్న భోజనం, మరుగుదొడ్ల శుభ్రత వంటి వివరాలను కూడా యాప్‌లో నమోదు చేయాల్సి ఉంది. ఇలా ఉపాధ్యాయులకు ఇతర పనులకే సమయం సరిపోతుండటంతో బోధనకు సరైన సమయాన్ని కేటాయించ లేక పోతున్నారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించకపోవడంతో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను, సన్మానాలను ఉపాధ్యాయ సంఘాలు బహిష్కరిస్తున్నట్లు ఇప్పటికే ప్రకటించాయి.

52 మందికి ఉపాధ్యాయ, అధ్యాపకులకు

ఉత్తమ సేవా అవార్డులు

- రాష్ట్ర స్థాయిలో ఒక అధ్యాపకుడు, ముగ్గురు ఉపాధ్యాయులకు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నేడు గురు పూజోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలో 52 మంది ఉపాధ్యాయులు, అధ్యాపకులకు ఉత్తమ సేవా అవార్డులను నేడు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా జిల్లా విద్యాశాఖ అందజేయనుంది. అలాగే బండి ఆత్మకూరులోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ కెమిస్ట్రీ అధ్యాపకులు రఘు నాథ్, ముగ్గురు ఉపాధ్యాయులు రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డులకు ఎంపికయ్యారు. అందులో వివిధ క్యాటగిరిల వారీగా హెచ్ఎంలు గ్రేడ్-టు 9 మంది, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ఒకరు, కెజిబివి ప్రిన్సిపల్స్ ఇద్దరు, స్కూల్ అసిస్టెంట్‌లు 18 మంది, పిజిటి ఒకరు, సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు 11 మంది, జూనియర్ కాలేజీ అధ్యాపకులు నలుగురు, ఈ సంవత్సరం ఇంగ్లీష్ మీడియం అవార్డ్స్‌కు ఈ ఏడాది 5 మంది ఉపాధ్యాయులను ప్రభుత్వం ఎంపిక చేసింది. అందులో తలముడిపి జెడ్పీ హైస్కూల్ ఇంగ్లీష్ ఉపాధ్యాయని కె.శ్రీకళ, సిరివెళ్లలోని మోడల్ స్కూల్ మాథ్స్ ఉపాధ్యాయులు సంజీవ రెడ్డి కొడిదుల, శాంతి నగరం ఎంపిపి ప్రైమరీ ఉపాధ్యాయని ఆలపాటి మాధవి, పాణ్యం మోడల్ స్కూల్ సైన్స్ ఉపాధ్యాయని పొట్టేటి ప్రవీణ, అవుకు మోడల్ స్కూల్ సోషల్ రమణ కుమ్మరలు ఎంపికయ్యారు.

వీరందరికి మంగళవారం గురుపూజోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వైఎస్ఆర్ సెంటినరీ హాల్‌లో కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్ అవార్డులు అందజేయనున్నట్లు డిఇఒ కె.సుధాకర్ రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో ఎంపికయిన వారికి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఉత్తమ సేవా అవార్డులను ప్రదానం చేయనున్నారు.

జనవిజ్ఞాన వేదిక నూతన కమిటీ ఎన్నిక

- అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా డాక్టర్ బి.నాగరాజు, బి.మానిక్యం శెట్టి

ప్రజాశక్తి-డోన్

జనవిజ్ఞాన వేదిక నంద్యాల జిల్లా మహా సభలలో రెండో రోజు సోమవారం కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్ష ప్రధాన కార్య దర్సులుగా డాక్టర్ బి.నాగరాజు, బి.మాణిక్యం సెట్టి ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా వ్యవహరించి న జెవివి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎస్.ఖాజా హుస్సేన్ నూతన కమిటీని ప్రకటించారు. గౌరవాధ్యక్షులుగా ఎం.జనార్ధన్, జిల్లా అధ్యక్షులుగా డాక్టర్ బి.నాగ రాజు, సహాధ్యక్షులు బి.రామరాజు, ఎస్.జాకీర్ హుస్సేన్, ఎస్.అబ్దుల్ లతీఫ్, గురుస్వామిని ఎన్నుకున్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా బి.మాణిక్యం సెట్టి, కోశాధికారిగా పి.పులిన్ కుమార్, జిల్లా సహాయ కార్యదర్శులుగా బి.సర్వజ్ఞ మూర్తి, డి.శ్రీనివాసబాబు, జి.రామమూర్తి, పి.గోపాల్, సమతను ఎన్నుకున్నారు. కన్వీనర్ బి.లక్ష్మీదేవి, యూత్ కమిటీ, టి.చిన్నయ్యలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి మాణిక్యంసెట్టి మాట్లాడుతూ రాబోయే కాలంలో సమర్థ వంతంగా పనిచేసి జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జిల్లా అంతటా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. ప్రజలలో శాస్త్రీయ అవగాహన కల్పించేందుకు కృషి చేస్తామన్నారు.

ఎన్నికైన జెవివి జిల్లా నూతన కమిటీ

జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు

ఉపాధ్యాయుడు దారుణ హత్య

ప్రజాశక్తి-నంద్యాల కలెక్టరేట్

నంద్యాల మండలం పెద్దకొట్టాలకు చెందిన నర్సోజి(35)ని గుర్తుతెలియని వ్యక్తులు నరికి చంపిన సంఘటన నంద్యాలలో చోటు చేసుకుంది. హత్య జరగడానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. మృతుడు అయ్యలూరులోని నవజీవన్ అంధ, మూగ పిల్లల పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని పని చేస్తున్నారు. స్కూల్ నుండి ఇంటికి వెళుతుండగా పెద్దకొట్టాలరైల్వే బ్రిడ్జి దగ్గర గుర్తు తెలియని వ్యక్తులు హెల్మెట్ ధరించి వచ్చి నరికి చంపినట్లు స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలం చేరుకొని పోలీసులు విచారిస్తున్నారు. అక్రమ సంబంధమే హత్యకు దారి తీసి ఉండవచ్చనే స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అనుమానితుడిని పోలీసులు అదుపులోకి తీసుకోని విచారిస్తునట్లు సమాచారం. నర్సోజీకి ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు.

పెద్ద కొట్టాల వద్ద హత్యకు గురైన ఉపాధ్యాయుడు నర్సోజి

ప్రజల నుండి వినతులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్

ఫిర్యాదులను నాణ్యతగా పరిష్కరించండి

- జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జగనన్నకు చెబుదాం-స్పందన ఫిర్యాదులను ప్రజలు సంతృప్తి చెందేస్థాయిలో నాణ్యతగా నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని వైఎస్సార్ సెంటినరీ హాలులో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ స్పందన కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్‌తోపాటు డిఆర్వో పుల్లయ్య తదితర జిల్లాధికారులు ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా విజ్ఞప్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ జరిపి పరిష్కరించా లన్నారు. అర్జీదారులు సంతృప్తి చెందే స్థాయిలో పరిష్కరించకపోతే మళ్లీ రీఓపెన్ అయ్యే అవకాశముందన్నారు. జగనన్నకు చెబుదాం ఆడిట్‌లో ప్రజలు అసంతృప్తి చెందిన కేసులు, రీఓపెన్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి పరిశీలించాలన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కొన్ని వినతులు..

- నంద్యాల మండలం చాపిరేవుల గ్రామస్థులకు 1972లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, బీసీ-ఈ వారికి మొత్తం 32 సభ్యులకు పాండురంగాపురం గ్రామంలో సర్వే 349/1లో 8.50, 349/2లో 3.88 ఏకరాలు డి పట్టాగా చేయించి ఇచ్చారు. అప్పటి నుండి ఆ భూమిని సాగు చేసుకొంటున్నారు. భూమికి సంబంధించిన పత్రాలు, ఆన్లైన్ నందు పేర్లు నమోదు, పట్టాదారు పాసుపుస్తకాలు ఇప్పించాలని జిల్లా కలెక్టర్‌కు వారు దరఖాస్తు సమర్పించుకున్నారు.

- నంద్యాల పట్టణం నూనెపల్లెకు చెందిన బి.శశికళ నంద్యాల ఎమ్మార్వో కార్యాలయంలో జులై నెలలో లీగల్ హైర్ సర్టిఫికేట్ కోసం అప్లై చేస్తే ఇంత వరకు రాలేదని, సర్టిఫికేట్ ఇప్పించగలరని అర్జీ అందజేశారు. కార్యక్రమంలో 142 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్‌కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్‌ఎస్ఎల్‌ఏలోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. జిల్లా రెవెన్యూ అధికారి పుల్లయ్య, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో సుబ్బారెడ్డి, ఇతర జిల్లాధికారులు పాల్గొన్నారు.

అర్జీదారులకు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో అన్నదానం

స్పందన అర్జీదారులకు రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని జడ్పీ సీఈవో సుబ్బారెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ, ప్రభుత్వ హాస్పటల్ సూపరెంట్ డాక్టర్ ప్రసాద్ రావు, ఏపీడి ఏసుదాసు తదితరులు ప్రారంభించారు. స్పందన అర్జీదారులకు భోజనం వడ్డించారు. కార్యక్రమంలో ఎస్‌బిసిసి డిస్టిక్ కోఆర్డినేటర్ విజయకుమార్, రెడ్‌క్రాస్ డిఎఫ్ఓ రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఎడతెరిపి లేని వర్షం

- ఖరీఫ్ పంటలకు జీవం - చెరువులు, కుంటలకు జలకళ
- ఆత్మకూరులో లోతట్టు ప్రాంతాలు జలమయం
- సంజామల మండలంలో కూలిన కుక్కలగడ్డ వాగు బ్రిడ్జి - నిలిచిన రాకపోకలు

ప్రజాశక్తి - విలేకరులు

నంద్యాల జిల్లా వ్యాప్తంగా సోమవారం విస్తారంగా వర్షం కురిసింది. ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలు ఎండుముఖం పట్టిన తరుణంలో కురిసిన ఈ వర్షం జీవం పోసినట్లు అయింది. చెరువులు, కుంటలకు జలకళ వచ్చింది. ఆత్మకూరు పట్టణంలో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. సంజామల మండలంలో కుక్కలగడ్డ వాగు బ్రిడ్జి కూలిపోవడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి.

ఆత్మకూర్ : ఆత్మకూరు మండలంలో సోమవారం తెల్లవారుజామున 3 గంటల నుండి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తూనే ఉంది. 63.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. ఉదయం నుండి సాయంత్రం వరకు వర్షం పడుతూనే ఉంది. ఆత్మకూరు పట్టణంలోని లోతట్టు కాలనీలలో వర్షపు నీరు నిలబడడంతో పాదచారులు ఇబ్బందులు పడ్డారు. ఆర్‌టిసి బస్టాండ్‌లో వర్షపు నీరు నిలవడంతో ఆవరణ మొత్తం బురదమయం అయింది. తహశీల్దార్ కార్యాలయం ఆవరణంలో వర్షపు నీరు నిలబడి కుంటలను తలపిస్తుంది. అటవీ శాఖ కార్యాలయం బయట భాగంలో వర్షపు నీరు చేరింది. కప్పలకుంట, నేతాజీ నగర్, అప్పలరావు వీధి తదితర ప్రాంతాలలో వర్షపు నీటితో డ్రైనేజీ మురికి నీరు కలిసి రోడ్లపై ప్రవహించింది.

కూలిపోయిన కుక్కల గడ్డ వాగు బ్రిడ్జి

సంజామల : సంజామల మండలంలో సోమవారం తెల్లవారుజామున రెండు గంటల నుంచి 6 గంటల వరకు భారీ వర్షం కురిసింది. దీంతో మండలంలోని వాగులు, వంకలు పొంగి ప్రవహించాయి. సంజామల నుంచి కొత్తపల్లికు వెళ్లే రహదారిలో ఉన్న కుక్కల గడ్డ వాగు బ్రిడ్జి వర్షపు నీటి ఉధృతికి తెగిపోయింది. వాహనాల రాకపోకలు స్తంభించిపోయాయి. దీంతో ప్రజలకు సంజామల కొత్తపల్లె రహదారిలో పొలాలకు వెళ్లాలన్నా, ఆ గ్రామం నుంచి ఈ గ్రామానికి రావాలన్నా చాలా ఇబ్బందులకు గురయ్యారు. గతంలోనూ సంబంధిత అధికారులకు బ్రిడ్జి దెబ్బతిన్న విషయం తెలియజేసినా పట్టించుకోలేదని ప్రజలు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని త్వరగా బ్రిడ్జికి మరమ్మతులు చేపట్టాలని సంజామల, కొత్తపల్లి గ్రామాల ప్రజలు, రైతులు కోరుతున్నారు.

ఉప్పొంగిన గోంద్ర వాగు నది : సంజామల-కానాల గ్రామాల మధ్య గోంద్ర వాగు నది భారీ వర్షాలకు ఉప్పొంగి ప్రవహిస్తుండడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. అత్యవసర పరిస్థితులు ఉన్న వారు దూరంగా ఉన్న పేరు సోమలకు వెళ్లి కోవెలకుంట్లకు వెళ్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బ్రిడ్జి నిర్మించి వాహనాల రాకపోకలు జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు, సంజామల, కానాల, గిద్దలూరు, పేరుసోమల, లింగందిన్నె గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

పొలాలలో నిలిచిన వర్షపునీరు

కొత్తపల్లి : కొత్తపల్లి మండలంలో ఆదివారం రాత్రి నుంచి వర్షం కురుస్తుండడంతో రైతన్నల్లో ఆనందం వెల్లువిరుస్తోంది. మండలంలోని గువ్వలకుంట్ల, వీరాపురం, లింగాపురం, కొత్తమాడుగుల, జడ్డువారిపల్లె, నాగంపల్లి, కొక్కెరంచ, దుద్యాల, భావాపురం గ్రామాలతో పాటుగా కొత్తపల్లి మండల కేంద్రంలో 50.8 మి.మీల వర్షపాతం నమోదయింది. ఆయా గ్రామాలలో లోతట్టు కాలనీలు జలమయం అయ్యాయి. ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పంట పొలాల్లో వర్షపు నీరు ప్రవహించింది. వరి, మొక్కజొన్న, పత్తి, కంది పంటలు కళకళలాడుతున్నాయి.

చెరువులు, కుంటలకు జలకళ

అవుకు : అవుకు మండలంలోని కొన్ని గ్రామాల్లో మోస్తారు వర్షం కురుస్తుండడంతో చిన్న చెరువులు, కుంటలు నీటితో నిండి కళకళలాడుతున్నాయి. గత రెండు రోజుల నుండి ఒక మోస్తారు వర్షాలు పడుతుండడంతో ఖరీఫ్ పంటలపై రైతుల ఆశలు చిగురిస్తున్నాయి. గత రెండు నెలల నుంచి వర్షపాతం లేకపోవడంతో గ్రామంలోని రైతులు పంటల సాగుపై అయోమయంలో ఉండగా రెండు రోజుల నుండి ఓ మోస్తారు వర్షం కురుస్తుండడంతో పంటల సాగుపై రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఎర్రమల కొండల్లో కురిసిన వర్షాల వలన అవుకు రిజర్వాయర్‌కు వరద నీరు భారీగా వచ్చి చేరుతుండడంతో వరి రైతులకు నీటి సమస్య తొలగింది. గ్రామాల్లో పశువులకు నీటి కొరత అధికంగా ఉండేదని, ఈ కొద్దిపాటి వర్షం వలన కుంటలు నిండడంతో పశువులకు తాగేందుకు నీటి సమస్య తీరింది. శనివారం 17.6 మి.మీ, ఆదివారం 16.4 మి.మీ వర్షం కురిసింది.

ఖరీఫ్ పంటలకు ప్రాణం పోసిన వర్షం

- ప్రత్యామ్నాయ పంటల సాగుకు అవకాశం

బనగానపల్లె : రెండు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఖరీఫ్ పంటలు ప్రాణం పోసుకున్నాయి. నెల రోజుల నుండి వర్షాలు లేక వాడుముఖం పట్టిన పంటలకు ప్రస్తుత వర్షం జీవం పోసింది. వర్షంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. బనగానపల్లె మండలంలో 53.4 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. ఆదివారం, సోమవారం కురిసిన వర్షం మొక్కజొన్న, కంది, మిరప, కొర్ర పంటలకు జీవం పోసిందని రైతులు తెలిపారు. ఖరీఫ్ ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్నా సరైన వర్షాలు లేకపోవడంతో రైతులు మండలంలో తక్కువగా సాగు చేశారు. ఈ వర్షం వల్ల ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసుకోవచ్చని రైతులు చెబుతున్నారు. **ఆత్మకూర్ :** ఆత్మకూరు వ్యవసాయ డివిజన్ పరిధిలో ఈఏడాది ఖరీఫ్ సీజన్లో 31,308 హెక్టార్లలో పంటలు వేయాల్సి ఉండగా ఇప్పటివరకు 19, 177 హెక్టార్లలో రైతులు సాగు చేశారు. ప్రస్తుతం శని, ఆది, సోమవారాల్లో ఆత్మకూరు మండలంలో కురిసిన వర్షం పంటలకు జీవం పోసింది.

- డోన్‌లో అత్యధికం 63.4 మి.మీ..
- సంజామల, ఆళ్లగడ్డ మండలాల్లో అత్యల్పం 1.4 మి.మీ వర్షపాతం నమోదు

నంద్యాల కలెక్టరేట్ : నంద్యాల జిల్లా వ్యాప్తంగా సోమవారం విస్తారంగా వర్షం కురిసింది. ఎండుతున్న పంటలకు ఈ వర్షం జీవం పోసినట్లు అయింది. జిల్లాలోని డోన్‌లో అత్యధికంగా 63.4 మి.మీ, అత్యల్పంగా సంజామల, ఆళ్లగడ్డ మండలాల్లో అత్యల్పం 1.4 మి.మీ వర్షపాతం నమోయింది. అలాగే ఆత్మకూరులో 63.4 మి.మీ, కొత్తపల్లె 50.8, నంద్యాల 30.6, కొలిమిగుండ్ల 29.8, గోస్పాడు 28.2, సిరివెళ్ల 27.8, మిడ్తూరు 24.2, బండి ఆత్మకూరు 23.6, ప్యాపిలీ 22.4, వెలుగోడు 18.6, మహానంది 16.8, నందికొట్కూరు 16.4, అవుకు 16.4, పాణ్యం 16.2, గడివేముల 13.8, బేతంచెర్ల 13.2, జూపాడు బంగ్లా 12.4, రుద్రవరం 12.2, పాములపాడు 9.6, కోయిలకుంట్ల 6.0, పగిడ్యాల 5.4, దొర్నిపాడు 3.6, శ్రీశైలం 2.4, ఉయ్యాలవాడ 1.8, బనగానపల్లె 1.8 మి.మీ వర్షపాతం నమోదయింది.

బనగానపల్లెలో కురుస్తున్న వర్షం

ఆత్మకూరులో కుంటను తలపిస్తున్న వర్షపు నీరు

సంజామల మండలంలో తెగిన వాగుబ్రిడ్జి

కొత్తపల్లిలో జలమయమైన వీధి

నీటితో కళకళలాడుతున్న దీక్షితుల చెరువు

సంచరిస్తున్న ఎలుగుబంటి

మహానంది పరిసరాల్లో ఎలుగుబంటి సంచారం

- భయాందోళనలో గ్రామస్తులు, భక్తులు

ప్రజాశక్తి - మహానంది

మహానంది క్షేత్ర పరిసర ప్రాంతాలలో గత నాలుగు రోజుల నుండి ఎలుగుబంటి హల్‌చల్ చేస్తుంది. ఆదివారం రాత్రి 8 గంటలకు క్షేత్ర సమీపంలోని షాపింగ్ కాంప్లెక్స్‌కు కొద్ది దూరంలో రాగా స్థానికులు గుర్తించి శబ్దాలు చేశారు. దీంతో ఎలుగుబంటి మహానందిగ్రామంలోని ఈశ్వర్ నగర్ కాలనీలోకి వెళ్లింది. అక్కడ స్థానికులు గమనించి కేకలు వేయడంతో అడవిలోకి వెళ్లింది. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎటువంటి చర్యలు తీసుకోలేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. మహానంది ఆలయ అధికారులు ఎప్పటికప్పుడు రాత్రి సమయంలో మైకుల ద్వారా భక్తులు అప్రమత్తంగా ఉండాలని, గుంపులుగా ఉండాలని సూచనలు జారీ చేస్తున్నారు. గత రెండు రోజులుగా ఎడతెరిపి లేని వర్షం, పైగా ఎల్‌ఆర్ పేరుతో విద్యుత్ శాఖ వారు రాత్రి పూట కరెంటు కోతలు విధిస్తుండటంతో ఒక వైపు చీకట్లలో ఎలుగుబంటి ఎటువైపు నుండి వస్తుందోనని గ్రామ ప్రజలు బిక్కుబిక్కుమని కాలం గడుపుతున్నారు. గతంలో మహానంది గ్రామానికి చెందిన దాసరి పెద్ద వెంకటేశ్వర్లు మేకలు మేపుకోవడనికి వెళ్లి ఎలుగు బంటి బారిన పడి చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందాడు. అలాగే మహానందీశ్వర స్వామి గోశాలకు సంబంధించి ఆవులను మేతకు అడవికి తీసుకెళ్లిన పాండు అనే వ్యక్తి మీద కూడా ఎలుగుబంటి దాడి చేసి గాయపరిచింది. అధికారులు త్వరగా ఎలుగుబంటిని బంధించి అడవిలోకి వదిలిపెట్టాలని గ్రామస్తులు, భక్తులు కోరుతున్నారు.

టీచర్‌ను, ఎంఇఒను సస్పెండ్ చేయాలి : ఎస్‌ఎఫ్‌ఐ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

విద్యార్థులపై అసభ్యకరమైన పదజాలం వాడుతున్న ఉపాధ్యాయుడు దివాకర్‌ను, వత్తాసు పలుకుతున్న నందికొట్కూరు ఎంఇఒను సస్పెండ్ చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు డక్క కుమార్ జిల్లా కలెక్టర్‌ను కోరారు. సోమవారం స్పందనలో నందికొట్కూరు ఎంఇఒ, సిఎస్‌ఐ ఎయిడెడ్ పాఠశాల ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు ఎస్‌ఎఫ్‌ఐ ప్రతినిధి బృందం వినతిపత్రం సమర్పించింది. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా సహాయ కార్యదర్శి బి ప్రతాప్, రాము తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతి పత్రం ఇస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

అధిక ధరలు తగ్గించాలి

5వ పేజీ తరువాయి... సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు కేఎండి గౌస్, డి.లక్ష్మణ్, వెంకట లింగం, సీనియర్ నాయకులు తోట మద్దులు, పట్టణ నాయకులు శివ, ఓ లక్ష్మణ్, జైలాన్, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి నిరంజన్, మహిళా సంఘం నాయకురాలు భాను, యూత్ నాయకులు సాయి, కృష్ణ, హరి తదితరులు పాల్గొన్నారు. **ఆత్మకూరు :** పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి తహశీల్దార్ ఉమారాణికి వినతిపత్రం అందజేశారు. సిపిఎం పట్టణ కార్యదర్శి ఏ.రణధీర్, మండల కార్యదర్శి నరసింహ నాయక్, నాయకులు మాభాష, సి.వెంకటేశ్వర్లు, డి రామ్ నాయక్, షేక్ ఇస్మాయిల్, గణపతి, కలిముల్లా, నూర్, షాషా, రఫీ, హుసేని, ముర్తుజా, ఆతావుల్లా, రెడ్డి, షరీఫ్, ఖాదర్, కలిముల్లా పాల్గొన్నారు. **వెలుగోడు :** సిఐటియు మండల అధ్యక్షులు నాగమోహన్, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రామదాసు, అవాజ్ కమిటీ జిల్లా నాయకులు మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో సిఐటియు కార్యాలయం నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వెలుగోడు పట్టణంలోని జగనన్న కాలనీలో మౌలిక వసతులు కల్పించాలన్నారు. చెంచు గిరిజనులకు ఇళ్ల స్థలాలు పట్టాలు మాత్రమే ఇచ్చి అందులో ఇల్లు కట్టివ్వలేదన్నారు. ఐటిడిఎ అధికారులు ఇప్పటికైనా స్పందించి చెంచు గిరిజనులకు ఇల్లు నిర్మించి, వారికి టార్పాలిన్ పట్టాలు పంపిణీ చేయాలన్నారు. చెంచులకు ఐటిడిఎ ద్వారా పొలాలు పంపిణీ చేసి దాదాపు 30 సంవత్సరాలు కావస్తున్నా ఈ రోజుకి ఆన్లైన్ చేయలేదన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ కలగజేసుకొని చెంచులకు ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో వెంకటయ్య, జి.భాష, రహంతుల్లా, కిషోర్, కృష్ణ, నూరుల్లా, ఎర్ర భాష, ఖాదర్ బాషా, ఏ.రామకృష్ణ పాల్గొన్నారు. **కొత్తపల్లి :** కొత్తపల్లి మండలాన్ని కరువుగా ప్రకటించి రైతాంగాన్ని, ప్రజలను ఆదుకోవాలని సిపిఎం నాయకులు ఎస్ స్వాములు, ఎస్ సంజీవ రాయుడు డిమాండ్ చేశారు. కొత్తపల్లి తహశీల్దార్ కార్యాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరాజుపల్లి గంగరేవు వాగు చెరువు మైనర్ ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఆక్రమణకు గురై చెరువు కింది పొలాలకు నీళ్లు అందడం లేదన్నారు. చెరువుకు నీళ్లు వచ్చే వాగులను ఆక్రమించి నీళ్లు రాకుండా పక్కకు మళ్ళించడం వల్ల ఆయకట్టు రైతుల పంటలకు నీళ్లు లేక నష్టపోతున్నారు. ఇప్పటికైన గంగ రేవు చెరువును మైనర్ ఇరిగేషన్ అధికారులు స్వాధీనం చేసుకొని ఆక్రమణలను తొలగించాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. సిపిఎం నాయకులు దాసు, ఏసన్న, దేవకుమార్, గోపాల్, చిన్న చిన్నయ్య, జ్ఞాన సూర్యుడు, రైతులు పాల్గొన్నారు. **నందికొట్కూరు :** జూపాడుబంగ్లా తహశీల్దార్ పుల్లయ్య యాదవ్‌కు సిపిఎం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. సిపిఎం నాయకులు వి శ్రీనివాసులు. ఎం.కర్ణ, ఎపి రైతు సంఘం మండల ఉపాధ్యక్షులు టి రసూల్, దుబాయ్ బాబు, రాముడు పాల్గొన్నారు. **నందికొట్కూరు టౌన్ :** పట్టణంలోని సిపిఎం కార్యాలయం నుండి నాయకులు పటేల్ సెంటర్ మీదుగా తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ధర్నా చేశారు. ఈ కార్యక్రమానికి సిపిఎం మండల నాయకుడు పి పక్కిరి సాబ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం నాగేశ్వరావు, నాయకులు కే భాస్కర్ రెడ్డి, గోపాలకృష్ణ, బేస్తరాజు మాట్లాడారు. బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి నగర్ కాలనీలో 15 సంవత్సరాల నుంచి గుడిసెలు వేసుకున్న పేదలకు సిసి రోడ్లు, మంచినీటి పైప్లైన్, విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సోడా బిబి, ఆంజనేయులు, నాగన్న, కొంగర, వెంకటేశ్వర్లు, కృష్ణ, ఏసురత్నం, రామిరెడ్డి, నరసింహ, రామకృష్ణ, నాగరాజు పాల్గొన్నారు. **శ్రీశైలం ప్రాజెక్ట్ :** సుండిపెంటలో సిపిఎం ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించి తహశీల్దార్ రాజేంద్రసింగ్‌కు వినతి పత్రం అందజేశారు. సిపిఎం శాఖా కార్యదర్శి యం.మల్లికార్జున అధ్యక్షత వహించారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మునిపాటి చిన్న మారెన్న, సిఐటియు మండల అధ్యక్షులు దర్శనం నాగరాజు మాట్లాడారు. శ్రీశైలం దేవస్థానంలో కార్తికేయ ఏజెన్సీలో పని చేస్తున్న కార్మికులకు జీతాలు పెంచాలని, శ్రీశైలంలో నివాసముంటున్న పేదలకు శ్రీశైలంలోనే ఇళ్ల స్థలాలు ఇచ్చి పక్క గృహాలు నిర్మించి ఇవ్వాలని అన్నారు. సుండిపెంట లోని ప్రభుత్వ హస్పిటల్ నందు తగిన సిబ్బంది ని నియమించాలని డిమాండ్ చేశారు. మహిళా సంఘం నాయకురాలు జైనాబి, ప్రసన్న, సుశీల, స్వర్ణ, సిపిఎం శాఖ కార్యదర్శి నాగ వెంకటేష్, కార్యకర్తలు పౌలయ్య, గాలయ్య, రంగస్వామి, పెద్ద గంగులు, భవన నిర్మాణ సంఘం నాయకులు మౌలాలి, మనోహర్, హనుమంత రెడ్డి, గంగులు పాల్గొన్నారు. **పాములపాడు :** పాములపాడు తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సిపిఎం సీనియర్ నాయకులు బి రామేశ్వరరావు, మండల కార్యదర్శి స్వామన్నలు మాట్లాడారు. పాములపాడును కరువు మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఇస్కాల గ్రామానికి వెళ్లాలంటే భవనాసి నదిపై బ్రిడ్జి నిర్మాణం, కోల్స్ ఆనందపురానికి వెళ్లాలంటే కెసి కెనాల్‌పై బ్రిడ్జి నిర్మాణాన్ని తక్షణమే చేపట్టాలన్నారు. మండలంలోని ఎత్తిపోతల పథకాల నిర్వహణ ప్రభుత్వం చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం వినతి పత్రాన్ని తాసిల్దార్ రత్న రాధికకు అందజేశారు. సిపిఎం నాయకులు వెంకటేశ్వరరావు, బాలయ్య, బాల యేసు, రవణమ్మ, రంగస్వామి, ఆనంద్ గౌడ్, రామకృష్ణమ్మ, రామకృష్ణ, అంజలి పాల్గొన్నారు. **బండి ఆత్మకూర్ :** స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం మండల కార్యదర్శి రత్నమయ్య, నాయకులు రాజు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు. **పగిడ్యాల :** పగిడ్యాల మండల తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ మురళీమోహన్‌కు వినతి పత్రం సమర్పించారు. సిపిఎం నాయకులు లక్ష్మన్న, మునిస్వామి, శ్రీరాములు, పెద్ద ఈదన్న, తిక్కస్వామి, ప్రభాకర్, చాకలి మధు, శివ, నరసింహ తదితరులు పాల్గొన్నారు. **డోన్ :** పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం శ్రీరామ నగర్ శాఖ కార్యదర్శి షేమిమ్ బేగం అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. సిపిఎం పట్టణ, మండల కార్యదర్శులు నక్కీ శ్రీకాంత్, నాగరాజు, సిఐటియు మండల అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడారు. నాయకులు శ్రీనివాస్, నాగన్న, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి నక్కీ హరి, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు ఇర్ఫాన బేగం, ఐద్వా పట్టణ అధ్యక్ష కార్యదర్శులు అమృత, మాదేవి, షాబానా, వరలక్ష్మి పాల్గొన్నారు. **బేతంచర్ల :** స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు అంగన్వాడీ జిల్లా అధ్యక్షురాలు జి.షేభ రాణి అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. సిపిఎం మండల కార్యదర్శి ఆర్ ఈశ్వరయ్య, పట్టణ కార్యదర్శి వైబి వెంకటేశ్వర్లు మాట్లాడారు. సీనియర్ నాయకులు వై ఎల్లయ్య, రైతు సంఘం మండల నాయకులు సుబ్బరాయుడు, సిపిఎం నాయకులు ఎస్‌కే భాష, రసీదు, సంజీవ నాయుడు, గుల్జార్బి, నాగలక్ష్మి, వెంకటలక్ష్మి, రహంతుల్లా, రాజబాబులు పాల్గొన్నారు.

నందికొట్కూరు : జూపాడుబంగ్లా తహసీల్దార్‌కు వినతి ఇస్తున్న సిపిఎం నాయకులు

శ్రీశైలంలో..

పాములపాడులో..

ఆత్మకూరు : తహశీల్దార్ ఉమారాణికి వినతి పత్రం అందిస్తున్న సిపిఎం నాయకులు

నందికొట్కూరు తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులు

బండి ఆత్మకూరులో..

పగిడ్యాలలో..

వెలుగోడు : తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులు

కొత్తపల్లిలో ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులు

డోన్‌లో వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

బేతంచెర్లలో వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజలకు ఇబ్బందిగా ఉన్న సమస్యను తొందరగా పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్‌కు, ఏఈకు సూచనలిస్తున్న మున్సిపల్ చైర్మన్

తారకరామనగర్ సమస్యను పరిష్కరించాం

- డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

ప్రజాశక్తి - డోన్

పట్టణంలోని తారకరామనగర్‌లో ఉన్న నీటి సమస్యను యుద్ధ ప్రాతి పదికన పరిష్కరించామని డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని తారకరామనగర్ దగ్గర ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి రోడ్డు మరమ్మతులు చేపడుతున్న దృష్ట్యా వర్షపు నీరు చేరడంతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తక్షణం స్పందించి పనులను పూర్తి చేయించామన్నారు. వర్షం కారణంగా, మరమ్మతుల పనులు వెరసి పైప్‌లైన్ ద్వారా నీరు లీకేజీ అవుతుందనే సమాచారం తెలుసుకుని, పట్టణంలోని తారక రామనగర్ తదితర ప్రాంతాల్లో తాగునీరు రాలేదనే కారణంగా ఆ సమస్యను వేగంగా పరిష్కరించాలని మున్సిపల్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశామన్నారు. యుద్ధ ప్రాతిపదికగా మున్సిపల్ సిబ్బంది ద్వారా నీటి వృథాను అరికట్టామని, పట్టణ వాసుల తాగునీటి సమస్యకు గంటల్లోనే పరిష్కారం చూపామన్నారు. ఇబ్బంది తొలగించడం పట్ల తారకరామనగర్ వాసులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి, డిఈ రసూల్, ఏఈ సురేష్‌లు పాల్గొన్నారు.

పోషకాహారాన్ని తీసుకోవాలి

ప్రజాశక్తి - రుద్రవరం

గర్భవతులు, బాలింతలు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉండే ఆహారాన్ని తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీదేవి తెలిపారు. సోమవారం మండల కేంద్రమైన రుద్రవరంలోని 3వ అంగన్వాడీ కేంద్రంలో ఎంఎల్‌హెచ్‌పి హరిప్రియ ఆధ్వర్యంలో పోషణ మహోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే పౌష్టికాహారం గురించి గర్భవతులకు, బాలింతలకు వివరించామన్నారు. 3 సంవత్సరాలు నిండిన పిల్లలకు ఈసీసీఈ కార్యక్రమాలలో భాగంగా ప్రీస్కూల్ యాక్టివిటీస్ వలన శారీరకాభివృద్ధి, భాషాభివృద్ధి, మానసికాభివృద్ధి, పిల్లలు మెదడు అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు సుజాత, రసూల్ బి, లక్ష్మీనరసమ్మ, సరోజమ్మ, విజయ నిర్మల, రామలక్ష్మీదేవి, 1వ సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు అవగాహన కల్పిస్తున్న ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీదేవి

మల్లన్న సన్నిధిలో హైకోర్టు న్యాయమూర్తి

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రావణ మాసం సందర్భంగా శ్రీశైల క్షేత్రంలోని భ్రమరాంబా మల్లికార్జున స్వామి వార్లను సోమవారం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి డివిఎస్ సోమయాజులు కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా వీరు కుటుంబ సమేతంగా దేవస్థానం అతిథి గృహం వద్దకు చేరుకోగా వారికి ఆలయ అధికారులు స్వాగతం పలికారు. అనంతరం స్వామి అమ్మవార్ల దర్శనార్థం ఆలయ రాజగోపురం వద్ద అక్కడ కార్యనిర్వహణ అధికారి ఎస్.లవన్న, ఉబయ దేవాలయాల ప్రధాన అర్చకులు వేద పండితులు సంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలికారు. ఆ తరువాత ముందుగా స్వామి వారిని, అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. **ఆళ్లగడ్డ :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిల లక్ష్మీ నరసింహ స్వామి వారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి డివిఎస్ సోమయాజులు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. న్యాయమూర్తికి ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం దిగువ అహోబిలలో స్వామివారిని, అమ్మవారిని దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం న్యాయమూర్తి చత్రవట నరసింహస్వామి వారి సన్నిధిని, యోగానంద నరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మఠం ప్రతినిధి సంపత్, ప్రధాన అర్చకులు వేణుగోపాలన్, సేతురామన్ తదితరులు పాల్గొన్నారు. **మహానంది :** మహానంది పుణ్య క్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి డివిఎస్ సోమయాజులు దంపతులు మహానందీశ్వరుని స్వామి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. వీరికి ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామి అమ్మవార్లకు అభిషేకం, కుంకుమార్చన తదితర పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ఈవో న్యాయమూర్తి దంపతులను శేష వస్త్రాలతో సత్కరించి, స్వామి వారి జ్ఞాపికను అందజేశారు. వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. వారి వెంట నంద్యాల తాలుకా రూరల్ సిఐ రవీంద్ర పాల్గొన్నారు.

రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి డివిఎస్ సోమయాజులు దంపతులకు స్వాగతం పలుకుతున్న ఇఒ లవన్న తదితరులు

వ్యక్తి మృతి - వైఎస్‌ఆర్ బీమా పరిహారం అందజేత

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్ : మండలంలోని ఏ.కోడూరు గ్రామానికి చెందిన పరమేశ్వర ఆచారి (40) సోమవారం అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడి భార్య పద్మావతికి వైఎస్సార్ జీవిత బీమా రూ. 10 వేలు నగదును దహన సంస్కారాల నిమిత్తం సర్పంచి మన్నే జ్ఞానాభరణం, పంచాయతీ కార్యదర్శి సుబ్బారావు అందజేశారు. కార్యక్రమంలో ఎక్స్ ఆర్మీ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బీమా నగదును అందిస్తున్న సర్పంచ్ మన్నే జ్ఞానాభరణం

గుల్లదుర్తిలో 'భవిష్యత్తు గ్యారెంటీ'

కరపత్రాలను అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి

ప్రజాశక్తి - కోవెలకుంట్ల

మండలంలోని గుళ్ళదుర్తి గ్రామంలో టిడిపి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ జనార్ధన్ రెడ్డి తెలుగుదేశం పార్టీ హామీలుగా ఇస్తున్న పథకాలను ప్రతి ఇంటికి వెళ్లి వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాశక్తి పథకం కింద 18 ఏళ్ల నిండిన స్త్రీకి ఆడబిడ్డ నిధి కింద నెలకు 1500 రూపాయలు, తల్లికి వందనం పథకం కింద మీ ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15 వేలు, దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా, ఉచిత బస్సు ప్రయాణం పథకం ద్వారా మహిళలందరికీ టికెట్లు లేని ప్రయాణం, అన్నదాత పథకం కింద ఆంధ్రప్రదేశ్ లోని ప్రతి రైతుకు ఏడాదికి 20 వేల రూపాయల ఆర్థిక సహాయం, బీసీలకు రక్షణ చట్టం తెచ్చి వారికి అన్ని విధాల అండగా నిలుస్తామన్నారు. ఇంటింటికి మంచినీరు పథకం కింద పతి ఇంటికి కులాయి కనెక్షన్, పూర్ టు రిచ్ ఐదేళ్లలో పేదల ఆదాయం రెట్టింపు పేదలను సంపన్నులను చేస్తామన్నారు. కార్యక్రమంలో మండల,(గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్నదాన పథకానికి విరాళం

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైలంలోని నిత్య అన్నదాన పథకానికి సోమవారం విజయవాడకు చెందిన వై.శివరామకృష్ణ రూ. 1 లక్ష 120 విరాళంగా అందజేశారు. ముందుగా ఆయన కుటుంబ సమేతంగా స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. అనంతరం అన్న ప్రసాద వితరణ పథకానికి విరాళం దేవస్థానం సహాయకార నిర్వహణ అధికారి ఫనిదర్ ప్రసాద్‌కు అందజేశారు. విరాళం అందజేసిన వీరికి శేష వస్త్రాలను, ప్రసాదాలను అందజేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

నాడు-నేడు నిధులపై విచారణ జరపాలని ఫిర్యాదు

ప్రజాశక్తి - పాణ్యం : ప్రభుత్వ జూనియర్ కళాశాల మరమ్మతులకు నాడు-నేడు పథకం కింద మంజూరయిన నిధులపై క్షేత్రస్థాయి విచారణ జరపాలని ఎఐఎఫ్‌బి నాయకులు వనం వెంకటాద్రి డిమాండ్ చేశారు. సోమవారం నంద్యాలలోని స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాణ్యం మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల 1981లో ఏర్పాటు చేశారని, ఇప్పటికి 30 సంవత్సరాలు అవుతుందని, తరగతి గదులు పెచ్చులు ఊడి విద్యార్థుల మీద పడుతున్నాయని తెలిపారు. గత ఆరు సంవత్సరాలు నుండి విద్యార్థి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నాలు, నిరసన దీక్షలు చేస్తూ నంద్యాల జిల్లా ఏర్పాటు తర్వాత ఈ కాలేజీ మరమ్మతులకు నాడు-నేడు కింద ఒక కోటి ఇరవై లక్షల రూపాయలు వచ్చాయని, కానీ అక్కడ ఉన్న ప్రిన్సిపల్ కమిటీ మెంబర్లను బెదిరించి సంతకాలు తీసుకొని రూములను మరమ్మతులు చేశామని, డబ్బులు అయి పోయాయని చెబుతున్నారని అన్నారు. విద్యార్థులకు టాయిలెట్, బెంచీలు, డిజిటల్ టీవీలు. ఫ్యాన్లు ఏర్పాటు చేయలేదన్నారు. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ జూనియర్ కాలేజీలో నాడు-నేడు నిధులపై విచారణ జరిపించాలని కోరారు.

డిగ్రీ అడ్మిషన్లకు రిజిస్ట్రేషన్ గడువు పెంపు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం డిగ్రీ కోర్సులలో అడ్మిషన్లకు రిజిస్ట్రేషన్ ఈ నెల 5వ తేదీ వరకు గడువు పెంచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ శివరామయ్య తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ 2023-24 సంవత్సరానికి మొదటి సంవత్సరం డిగ్రీ కోర్సులో బి.ఏ అర్థశాస్త్రం, బీకాం సి.ఎ, బీఎస్సీ- బాటని కోర్సులకు అర్హత కలిగిన విద్యార్థిని విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా కోరారు.

మహారాజశ్రీ ఆళ్లగడ్డ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E. P. No.36/2020 In O. S. No.235/2016

K.ప్రభాకర్ రెడ్డి ...DHr

V/S

K.మాధవ రెడ్డి. ...J.Dr

వేలం ప్రకటన

పై నెంబరు E.P. లోని DHr తన బాకీ రాబట్టుకొనుటకు గాను JDr కి చెందిన క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తులను వేలం కోరి E.P.దాఖలు చెయ్యగా కోర్టు వారు తేదీ 15-09-2023 న వేలం తేదీగా నిర్ణయిం చినారు. సవాలు దారులెవరైననూ పై తేదీన ఉదయం 10:30 కి కోర్టు వారి ఎదుట హాజరై వేలంలో పాల్గొని కోర్టు వారి షరతుల మేరకు పాడుకొనవచ్చును.

షెడ్యూలు

కర్నూలు జిల్లా రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్, నంద్యాల రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, కోవెలకుంట్ల సబ్ రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, దొర్నిపాడు మండలం, రామచంద్రపురం గ్రామం పొలం

Item No.1 : S. No.387/ 1B1 Ac 0.26 Cents
S.No.387/1B2 Ac 1.20 Cents
మొత్తం Ac 1.46 Cents
(JDr దస్తావేజు ప్రకారం సర్వే నెం.387/1A2 Ac 1.50 Cents)

హద్దులు :
తూర్పు : పంట కాలువ మరియు రోడ్డు
పడమర : మురికి కాలువ
ఉత్తరం : కూనం లక్ష్మీనారాయణ రెడ్డి భూమి
దక్షిణం : గడ్డిపాట కొండలరావు భూమి

Item No.2 :- కర్నూలు జిల్లా రిజిస్ట్రేషన్, నంద్యాల జిల్లా రిజిస్ట్రేషన్, కోవెలకుంట్ల సబ్ రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్, దొర్నిపాడు మండలం రామచంద్రాపురం గ్రామం పొలం.
సర్వేనెంబర్ 386 విస్తీర్ణం Ac 2.51 Cents
హద్దులు: తూర్పు : మురుగు కాలువ
పడమర : పంట కాలువ
ఉత్తరం : దేవిరెడ్డి సుబ్బమ్మ భూమి
దక్షిణం : పంట కాలువ

అమీనా విలువ : రూ.3,00,000/- Per acre
మార్కెట్ విలువ : రూ.2,00,000/- Per acre
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వేలం తేది : 15-09-2023

ఇట్లు
బత్తిని శివప్రసాదరావు
అడ్వకేట్ నోటరీ
సత్రం వీధి,
ఆళ్లగడ్డ.

సచివాలయ సిబ్బందికి రిజిస్ట్రేషన్‌పై శిక్షణ

ప్రజాశక్తి - బనగానపల్లె

పట్టణంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయంలో గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందికి డిజిటల్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శులకు డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్‌పై శిక్షణ ఇస్తున్నట్లు సబ్ రిజిస్టర్ శ్రీధర్ గుప్తా తెలిపారు. సోమవారం పట్టణంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయంలో మొదటిరోజు మొదటి బ్యాచ్ మిట్టపల్లి డిజిటల్ అసిస్టెంట్ సుభాష్, తమ్మడపల్లె పంచాయతీ సెక్రెటరీ లక్ష్మీనారాయణ, యనకండ్ల డిజిటల్ అసిస్టెంట్ సురేష్ తదితర సచివాలయ సిబ్బందికి సబ్ రిజిస్టర్ శ్రీధర్ గుప్తా శిక్షణ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం సచివాలయంలోనే రిజిస్ట్రేషన్ త్వరలో చేయనుండడంతో సచివాలయ సిబ్బందికి శిక్షణ ఇస్తున్నారు. ఒక్కొక్క బ్యాచ్‌కు ఐదు రోజులు పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు సబ్ రిజిస్టర్ తెలిపారు.

సచివాలయ సిబ్బందికి శిక్షణ ఇస్తున్న సబ్ రిజిస్టర్

కస్తూరిబాలోని పాత సామాన్లకు టెండర్లు

ఆళ్లగడ్డ మండలంలోని కోట కందుకూరు గ్రామంలో ఉన్న కస్తూరిబా పాఠశాలలో పాత సామాన్లకు టెండర్లు కోరుచున్నట్లు ఏవో కవిత తెలిపారు. కస్తూర్బా లో ఉన్నటువంటి పాత ట్రంకు పెట్టెలు మరియు పాఠశాలలో ఉన్నటువంటి పాత సామాన్లు డిస్పోజ్ చేయడానికి టెండర్లు కోరుతున్నామన్నారు.

ఇతరవివరాలకు : 8639926506 అనే ఫోన్ నెంబరు కు సంప్రదించాలన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
ఉపాధ్యాయ దినోత్సవ ప్రత్యేక అనుబంధం
మంగళవారం 05, సెప్టెంబర్ 2023



గురువే దిక్సూచి...

- సమాజంలో వారిదే కీలక పాత్ర - నేడు ఉపాధ్యాయ దినోత్సవం

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

ఆదియుగం నుంచి ఆధునిక యుగం వరకు ఆయనే రుషి.. జీవన వికాసానికి నిచ్చెన వేసే అక్షర కార్మికుడు.. సమాజ దేవాలయానికి నిజమైన రక్షకుడు.. జీవితానికి దిక్సూచి.. ఆయనెవరో కాదు మనందరికీ విద్యా బుద్ధులు నేర్పే గురువు. అందుకే మన సమాజంలో అమ్మా నాన్నల తర్వాతి స్థానం గురువులకు ఇచ్చారు. శిశువును లోకానికి పరిచయం చేసిన అమ్మ మొదటి గురువైతే.. గుండెలపై తన్నుతూ ఆటలాడే శిశువుకు నడక నేర్పే నాన్న రెండో గురువు. ఆ తర్వాత ఈ లోకంలో ఎలా నడుచుకోవాలో నేర్పి, విద్యా బుద్ధులు అందించే ఉపాధ్యాయుడు మూడో గురువు. అందుకే పెద్దలు మాతృదేవో భవ.. పితృదేవో భవ.. ఆచార్య దేవోభవ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవంపై ప్రత్యేక కథనం..



దేవుడు, గురువు పక్క పక్కనే ఉంటే నేను మొదట గురువుకే నమస్కరిస్తా అన్నారు మహానుభావుడు కబీర్ దాస్. ఎందుకంటే.. ఆయన భగవంతుడు అని మొదట తనకు చెప్పింది గురువే కాబట్టి అని వివరించారు. సమాజంలో గురువుకు ఉన్న స్థానం అంత గొప్పది. 'గు' అంటే చీకటి, 'రు' అంటే పోగొట్టేది అని అర్థం. అంటే మనలో అజ్ఞాన పొరలు తొలగించి, జ్ఞానదీప్తిని వెలిగించేవాడు గురువు అన్న మాట. అలాంటి గురువును దైవం కంటే మిన్నగా ఆరాధించే సంస్కృతి మనది.

నేపథ్యం..

భారత రత్న, భారతదేశ తొలి ఉప రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్. ఆయన పుట్టిన రోజైన సెప్టెంబర్ 5ను

వార్త 2లో



పశ్చిమ ప్రాంతంలో

అక్షరాస్యత పెంపునకు కృషి...

- ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యాబోధన
- జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ వెంకటరంగారెడ్డి

కర్నూలు జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో అక్షరాస్యత శాతం పెంపునకు కృషి చేస్తున్నామని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ వెంకటరంగారెడ్డి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యాబోధన అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సోమవారం ఆయన ప్రజాశక్తితో ప్రత్యేకంగా మాట్లాడారు.

వార్త 2లో

పాఠశాల విద్య నిర్వీర్యం...

- 2 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీ - ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వం నిరుంకుశ వైఖరి
- యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు సురేష్‌కుమార్

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యావిధానాన్ని రాష్ట్రంలోని జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అమలు చేసి పాఠశాల విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తోందని యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె.సురేష్‌కుమార్ విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయకపోవడంతో పాఠశాలలు మూతపడే ప్రమాదం ఉందని తెలిపారు. ఉపాధ్యాయుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిరుంకుశంగా వ్యవహరిస్తోందన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సోమవారం ఆయన ప్రజాశక్తితో ప్రత్యేకంగా మాట్లాడారు. కర్నూలు జిల్లాలో 1,478 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా, 738 ప్రయివేట్ పాఠశాలలు ఉన్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో 2,90,641 మంది విద్యార్థులు ఉండగా, ప్రయివేట్ పాఠశాలల్లో 1,45,112 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యావిధానంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను మూసివేసేందుకు పూనుకుందన్నారు. విలీనం పేరుతో జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న 350కి పైగా ప్రాథమిక పాఠశాలలన్నింటినీ మూసివేశారని తెలిపారు. స్కూల్ మ్యాపింగ్ అనేది దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. ఈ విధానాన్ని విరమించుకోవాలని అనేకసార్లు విద్యాశాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదన్నారు. మళ్లీ ఉపాధ్యాయుల రేషనలైజేషన్ పేరుతో పాఠశాలల్లో ఉపాధ్యాయుల పోస్టులను పూర్తిగా తగ్గించేశారని తెలిపారు. జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో నిరక్షరాస్యత శాతం ఎక్కువగా ఉందన్నారు. ఈ ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాల విద్యావ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సి ఉందని తెలిపారు. ఇక్కడ కూడా ఎక్కువ సంఖ్యలో పాఠశాలలను విలీనం పేరుతో మూసివేశారని చెప్పారు. ఇక్కడ అవసరమైతే మరిన్ని పాఠశాలలను ఏర్పాటు చేసి అదనపు ఉపాధ్యాయుల పోస్టులను కేటాయించి మరింత బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో దాదాపు 2 వేలకు పైగా ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఈ పోస్టులన్నింటినీ వెంటనే డీఎస్సీ ద్వారా భర్తీ చేయాలని కోరారు. ఇటీవల ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించారన్నారు. ఇంతవరకు పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు, బదిలీ అయిన వారికి మూడు నెలలుగా వేతనాలను చెల్లించలేదని తెలిపారు. ఇదేమటని విద్యాశాఖ అధికారులను ప్రశ్నిస్తే ఆర్థిక శాఖ అనుమతి తీసుకోవాలని బుకాయిస్తున్నారని చెప్పారు. వేతనాలను చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అసమర్థ వైఖరి ప్రదర్శిస్తోందని తెలిపారు. వెంటనే వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇటీవల పదోన్నతి పొందిన మండల విద్యాశాఖ అధికారి-2లకు కూడా వెంటనే వేతనాలను చెల్లించి జాబ్‌చార్ట్ రూపొందించాలని కోరారు. ఉపాధ్యాయులకు బోధన పనుల తప్ప బోధనేతర పనులను అప్పగించరాదన్నారు. బోధనేతర పనుల కింద యాప్‌లలో అనేక వివరాలు నమోదు చేయడానికి ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. బైజూస్ కంటెంట్ విద్యావిధానం పేరుతో తీసుకొచ్చిన విధానాన్ని కూడా రద్దు చేయాలన్నారు. ఉపాధ్యాయులకే నిర్దిష్టమైన శిక్షణ ఇవ్వాలని తెలిపారు. పాఠశాల విద్య వ్యవస్థను మరింత బలోపేతం చేసే విధంగా ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పోరాటం చేస్తోందని వివరించారు.

గురువే దిక్సూచి...

మొదటి పేజీ తరువాయి...

ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించుకుంటున్నాం. సర్వేపల్లి రాధాకృష్ణన్ 1888 సెప్టెంబరు 5న మద్రాసుకు ఈశాన్యంగా 64 కిలో మీటర్ల దూరంలో ఉన్న తిరుత్తణిలో తమిళనాడుకు వలస వెళ్లిన తెలుగుదంపతులు సర్వేపల్లి వీరాస్వామి, సీతమ్మ దంపతులకు జన్మించారు. వీరాస్వామి ఒక జమిందారీలో తహశీల్దార్. వారి మాతృభాష తెలుగు. సర్వేపల్లి బాల్యం, విద్యాభ్యాసం ఎక్కువగా తిరుత్తణి, తిరుపతిలోనే గడిచాయి. ప్రాథమిక విద్య తిరుత్తణిలో సాగింది. తిరుపతి, నెల్లూరు, మద్రాసు క్రిస్టియన్ కాలేజీల్లో చదివి ఎంఏ పట్టా పొందారు. 1906లో 18 సంవత్సరాల చిరుప్రాయంలో శివకామమ్మతో వివాహం జరిగింది. వీరికి ఐదుగురు కూతుళ్లు, ఒక కుమారుడు కలిగారు.

ప్రపంచ ఉపాధ్యాయుల దినోత్సవం

ఉపాధ్యాయుల దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం అక్టోబరు 5న నిర్వహిస్తారు. ప్రపంచ ఉపాధ్యాయుల దినోత్సవాన్ని 1994వ సంవత్సరం నుండి అక్టోబరు 5 నుండి జరుపుతున్నారు. అంతర్జాతీయ విద్యా వైజ్ఞానిక సాంస్కృతిక సంస్థ (యునెస్కో) 1966 సెప్టెంబర్ 21 నుండి 15 రోజుల పాటు పారిస్‌లో ఉపాధ్యాయుల పరిస్థితిపై ప్రత్యేకంగా అంతర్జాతీయ సదస్సు నిర్వహించింది. అనేక దేశాలు, ఐక్యరాజ్యసమితి, అంతర్జాతీయ కార్మిక సంస్థ, వివిధ ప్రభుత్వేతర సంస్థల ప్రతినిధులు పాల్గొన్న ఆ సదస్సు ఉపాధ్యాయుల హోదా పెంచడానికి, వారి హక్కులు, బాధ్యతలకు సంబంధించి కొన్ని నిర్దిష్ట సిఫారసులతో సమగ్రమైన పత్రాన్ని ఆమోదించింది. 'స్టేటస్ ఆఫ్ ది టీచర్స్' పత్రాన్ని ఆమోదించిన అక్టోబరు 5న ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించి, సదరు సిఫార్సుల అమలును ప్రతిఏటా సమీక్షించాలని నిర్ణయించింది.

శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనం

నాడు - నేడు.. ఎక్కడ..?

- శిథిలావస్థలో లకందిన్నె ప్రాథమిక పాఠశాల

ప్రజాశక్తి - దేవనకొండ

నాడు - నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్‌కు ధీటుగా తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర ప్రభుత్వం ఓవైపు గొప్పలు చెబుతోంది. మరోవైపు కొన్ని ప్రభుత్వ పాఠశాలలను విస్మరించింది. 'పిల్లలకు నేను ఇచ్చే ఆస్తి చదువు' అని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేర్కొంటున్నారు. మొదటి గుర్తింపు కింద ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారుస్తున్నప్పటికీ దేవనకొండ మండలంలోని లక్కందిన్నె గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల శిథిలావస్థకు చేరుకొని పిల్లలు కూర్చోవడానికి కూడా వీల్లేకుండా ఉంది. చదువుకునే విద్యార్థులు బాల కార్మికులుగా మారుతున్నారు.

ఐరన్‌బండ బి సెంటర్ గ్రామ పంచాయతీ మజారా గ్రామం లక్కందిన్నె. గ్రామంలోని పాఠశాల శిథిలావస్థకు చేరుకుంది. పాఠశాల ఎప్పుడు పడిపోతుందోనన్న భయాందోళనలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఉన్నారు. పాఠశాలలో 36 మంది విద్యార్థులు ఉండేవారు. శిథిలావస్థకు చేరుకున్న పాఠశాల భవనం చూసిన తల్లిదండ్రులు కొంతమంది విద్యార్థులను తెర్నేకల్ గ్రామంలోని ప్రయివేట్ పాఠశాలలకు పంపుతున్నారు. విద్యార్థుల సంఖ్య 23కు చేరింది. ఆ పాఠశాలలో కూర్చోవాలంటే భయం గుప్పిట్లో బిక్కుబిక్కుమంటూ పిల్లలు, పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు. శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనంలో సౌకర్యాలు కూడా లేవు. గ్రామ పాఠశాల దుస్థితిపై సంబంధిత పాఠశాల అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి ఫలితమూ లేదని గ్రామస్తులు వాపోతున్నారు. నాడు - నేడు కింద పాఠశాల అభివృద్ధికి ప్రతిపాదనలు పంపినట్లు విద్యా శాఖాధికారులు చెబుతున్నారు. ఎలాంటి నిధులూ మంజూరు కాక అభివృద్ధికి నోచుకోవడం లేదు. పాఠశాలకు పంపేందుకు కూడా విద్యార్థుల తల్లిదండ్రులు ఆసక్తి చూపకుండా, పొలం పనులకు తీసుకెళ్తున్నారు. పిల్లలు బాలకార్మికులుగా మారుతున్నారు. శిథిలావస్థకు చేరుకున్న పాఠశాలను కూల్చివేసి నూతన భవనం నిర్మించాలని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు కోరుతున్నారు.

కురిసిన వర్షం..

- ఆనందంలో అన్నదాతలు..!

ప్రజాశక్తి - కౌతాళం

మండలంలో ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి పంట పొలాల్లో వర్షపు నీరు పరుగులు తీశాయి. ఎన్నో రోజుల నుంచి వర్షం కోసం ఎదురుచూస్తున్న అన్నదాతలు ఆనందపడ్డారు. నీరు లేక వెలవెలబోతున్న వంకలు, వాగులు వర్షపు నీటితో పొంగి పొర్లాయి. సోమవారం రైతులు సాగు చేసిన పంట పొలాలు చూసి ఆనందపడ్డారు. కొన్ని రోజులు ఆలస్యమైనా మంచి వర్షం కురవడంతో పంటలు బాగా పండుతాయని రైతుల్లో ఆశలు చిగురించాయి. పంట పొలాల్లో ఎరువులు వేయడానికి రైతులు సిద్ధపడి ఎరువుల అంగళ్లకు పరుగులు తీశారు.

పొలంలో నిలిచిన నీరు

జవహర్ రెడ్డిని కలిసిన ప్రదీప్ రెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

రాఘవేంద్రస్వామి దర్శనార్థమై వచ్చిన రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి జవహర్ రెడ్డిని వైసిపి రాష్ట్ర యువజన విభాగం నాయకులు వై.ప్రదీప్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. సోమవారం శ్రీమఠం పీఠాధిపతులు శ్రీసుబుధేంద్రతీర్థులు ఆహ్వానం మేరకు రాఘవేంద్రస్వామి సప్త రాత్రోత్సవాల్లో పాల్గొనేందుకు జవహర్ రెడ్డి వచ్చారు. ఆయన శ్రీమఠం నిర్వహణలో ఉన్న శ్రీపద్మనాభ తీర్థ అతిథి గృహం చేరుకున్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా తొలి సారిగా మంత్రాలయం వచ్చిన ఆయనకు శాలువా, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్పీ జి.కృష్ణకాంత్‌ను కూడా శాలువా వేసి సన్మానించారు. అంతకుముందు ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్‌ను కలిసి ముచ్చటించారు. సర్పంచి తెల్లబండ్ల భీమయ్య ఉన్నారు. మండలంలో జరిగిన పలు కార్యక్రమాల్లో ప్రదీప్ రెడ్డి పాల్గొన్నారు. మండలంలోని తుంగభద్ర గ్రామంలో కుడితిప్ప వీరేష్ నూతనంగా నిర్మించిన గృహాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. పెద్దకడబూరు మండలం చిన్నతుంబలంలో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

ఎస్పీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ప్రదీప్‌రెడ్డి

పశ్చిమ ప్రాంతంలో
అక్షరాస్యత పెంపునకు కృషి...

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

కర్నూలు జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో అక్షరాస్యత శాతం పెంపునకు కృషి చేస్తున్నామని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ వెంకటరంగారెడ్డి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యాబోధన అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సోమవారం ఆయన ప్రజాశక్తితో ప్రత్యేకంగా మాట్లాడారు.

జిల్లాలో ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యాబోధన అందించేందుకు ఎలాంటి చర్యలు తీసుకొనున్నారు..?

డిఇఒ : జిల్లాలో ఈ విద్యా సంవత్సరానికి ఇప్పటికే విద్యాశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటున్నాం. ప్రభుత్వ పాఠశాలల్లో నాడు-నేడు కింద పనులను చేపట్టి అక్కడ సౌకర్యాలను కల్పించాం. విద్యార్థులకు అవసరమయ్యే తరగతి గదులు, పాఠశాల ప్రహరీ నిర్మాణ పనులు, ఆర్ఒ వాటర్ ప్లాంట్, టాయిలెట్స్ వంటి సౌకర్యాలను కల్పించాం. ఇంకా అవసరమైన పాఠశాలలకు రెండో విడత కింద చేపడుతున్న నాడు-నేడు పనుల్లో పూర్తిస్థాయి వసతులను కల్పించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను మరింత బలోపేతం చేస్తాం.

పశ్చిమ ప్రాంతంలోని అనేక మండలాల్లో అక్షరాస్యత శాతం తక్కువగా ఉంది. ఇక్కడ అక్షరాస్యత శాతం పెంపునకు ఎలాంటి చర్యలు చేపట్టారు..?

డిఇఒ : పశ్చిమ ప్రాంతంలోని అనేక మండలాల్లో అక్షరాస్యత శాతం పెంపునకు కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. ఈ మండలాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత లేకుండా అన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఉండేటట్లు చర్యలు చేపట్టాం. వీటితోపాటు ఈ ప్రాంతంలో ఉన్న పాఠశాలల్లో నాడు-నేడు కింద అన్ని వసతులను కల్పించేందుకు పనులను కూడా చేపడుతున్నాం. ఈ ప్రాంతంలో బడి బయట ఉండే పిల్లలను గుర్తించి పాఠశాలల్లో చేర్పించేందుకు ఈ ఏడాది ప్రత్యేకంగా ప్రణాళిక రూపొందించాం.

జిల్లాలో ప్రయివేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజులు అధికంగా వసూలు చేస్తున్నారు. ఫీజుల నియంత్రణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు..?

డిఇఒ : ప్రయివేట్ పాఠశాలల్లో ప్రభుత్వ నిబంధనలు ప్రకారం ఫీజులను వసూలు చేయాలి. నిబంధనలకు విరుద్ధంగా అధికంగా ఫీజులను వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి తీసుకొస్తే వెంటనే సంబంధిత పాఠశాల యాజమాన్యంపై తగు చర్యలు తీసుకుంటాం.

జిల్లాలో బడి బయట ఉండే పిల్లలను గుర్తించేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు..?

డిఇఒ : జిల్లాలో బడి ఈడు, బడి బయట ఉండే పిల్లలను గుర్తించే ప్రక్రియలో భాగంగా గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ సర్వేను నిర్వహిస్తున్నాం. ఈ సర్వేలో భాగంగా బడిఈడు పిల్లలను వెంటనే గుర్తించి అక్కడున్న పాఠశాలలో చేర్పిస్తున్నాం. బడి బయట ఉండే పిల్లలను గుర్తించి వారిని పాఠశాలల్లో నమోదు చేయిస్తున్నాం. ఇప్పటికే ఈ సర్వే వంద శాతం పూర్తి అవుతోంది.

అప్రకటిత విద్యుత్ కోతలు...

- ఎండుతున్న పంటలు - ఆందోళనలో రైతులు

ప్రజాశక్తి - హోళగుంద

అప్రకటిత విద్యుత్ కోతల వల్ల పంటలన్నీ ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. గత 15 రోజులుగా భారీగా కోతలు విధించడం వల్ల సరైన సమయానికి నీళ్లు కట్టలేకపోతున్నామని బోరుబావుల కింద సాగు చేసిన రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత రెండు నెలలుగా మండలంలో ఎక్కడా మంచి వర్షాలు కురవలేదు. 4, 5 రోజులకోసారి పంటలకు నీటిని పెట్టి పొలాలను తడి చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇలాంటి విద్యుత్ కోతలు గత రెండేళ్లుగా ఎప్పుడూ చూడలేదని, రైతుల కోసం 9 గంటలు ఉచిత విద్యుత్ అని చెప్పుకుంటున్న ప్రభుత్వాలు కనీసం 5, 6 గంటలు కూడా నిలకడగా విద్యుత్ అందించలేకపోతున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

విద్యుత్ కార్యాలయం వద్ద ఆందోళన చేపడుతున్న రైతులు (ఫైల్)

పగలు, రాత్రి తేడా లేకుండా కోతలు

పగలు, రాత్రి అనే తేడా లేకుండా విద్యుత్ కోతలు విధించడం వల్ల రైతులే కాకుండా చిన్న పరిశ్రమల్లో పని చేసే కార్మికులకు ఉపాధి దొరకడం లేదని వాపోతున్నారు. విద్యుత్ సరఫరా సక్రమంగా ఉంటే తమ కుటుంబాలకు మూడు పూటల తిండి దొరుకుతుందని రైస్ మిల్లు, వెల్డింగ్ మిషన్, పంక్చర్ షాపు కార్మికుల, టైలర్లు పేర్కొంటున్నారు.

భోజన సమయానికి కోతలు...

భోజన సమయానికి కోతల విధిస్తున్నారని మహిళలు వాపోతున్నారు. రాత్రి సమయంలో కూడా ఎప్పుడు కోత విధిస్తారో తెలియడం లేదని పేర్కొంటున్నారు. విద్యుత్ కోతల వల్ల ఫ్యాన్లు పని చేయక, దోమలు చొరబడి దాడి చేస్తున్నాయని వాపోతున్నారు. నిద్ర భంగమే కాకుండా డెంగీ, మలేరియా వంటి రోగాల బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఓవైపు కోతలు.. మరోవైపు బిల్లు బాదుడు

ఓ వైపు కోతలు విధిస్తూ మరోవైపు ఇష్టానుసారంగా బిల్లులు బాదుతున్నారని మండల ప్రజలు పేర్కొంటున్నారు. ఎన్నడూ లేని విధంగా గత ఐదు నెలలుగా బిల్లులు మోత మోగుతున్నాయని వాపోతున్నారు. ఇంట్లో ఒక ఫ్యాన్, ఒక బలుపు ఉన్నా కూడా రూ.500 నుంచి రూ.800 వరకు విద్యుత్ బిల్లులు వస్తున్నాయని పేర్కొంటున్నారు. ప్రభుత్వం స్పందించి విద్యుత్ కోతలు లేకుండా చూడాలని రైతులు, మండల ప్రజలు కోరుతున్నారు.

జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా నాగన్న

ప్రజాశక్తి - కోసిగి

మండలంలోని చింతకుంట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులుగా డి.నాగన్న విధులు నిర్వహిస్తున్నారు. వృత్తి, విధుల పట్ల అంకితభావంతో విద్యార్థులకు మెరుగైన బోధన అందించినందుకు ప్రధానోపాధ్యాయులు నాగన్న జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. పాఠశాలలో పరిశుభ్రత, మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకున్నారు. పాఠశాలలో వసతులు కల్పించడంతోపాటు విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంతో నాగన్న ప్రతిభకు గుర్తింపుగా రాష్ట్ర ప్రభుత్వం అవార్డు ప్రకటించింది. నాగన్న గత నాలుగేళ్లుగా చింతకుంట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్నారు. జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం తన బాధ్యతను మరింత పెంచిందని సోమవారం నాగన్న తెలిపారు. అవార్డు రావడానికి ముఖ్యంగా తోటి ఉపాధ్యాయులు, గ్రామస్తుల సహకారం ఎంతో ఉందన్నారు. మండలంలో విద్యాభివృద్ధికి మరింత కృషి చేస్తామన్నారు.

రాఘవేంద్రుని సన్నిధిలో జవహర్ రెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో కొలువైన శ్రీరాఘవేంద్రస్వామిని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి జవహర్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు ఆహ్వానం మేరకు శ్రీమఠంలో జరుగుతున్న ఆరాధన మహోత్సవాలకు సోమవారం చివరి రోజు మంత్రాలయం వచ్చారు. దర్శనార్థం ఆలయం చేరుకున్న వారికి శ్రీమఠం ఎఎఒ మాధవ్ శెట్టి, మేనేజర్లు ఎస్కె.శ్రీనివాసరావు, వెంకటేష్ జ్యోషి, సహాయ మేనేజర్ ఐపి.నరసింహ మూర్తి, జోనల్ మేనేజర్ శ్రీపతిఆచార్ పూలమాలలు వేసి స్వాగతం పలికారు. గ్రామ దేవత మంచాలమ్మను, రాఘవేంద్రస్వామి మూలబృందావనాన్ని దర్శించుకున్నారు. అనంతరం శ్రీమఠం పీఠాధిపతులు సుభుదేంద్ర తీర్థులు జ్ఞాపికను అందజేసి ఆశీర్వదించారు. అనంతరం గోసంరక్షణ శాల, శ్రీరామ విగ్రహాన్ని, అభివృద్ధి పనులను పీఠాధిపతులతో కలిసి సందర్శించారు. ఎస్పీ జి.కృష్ణకాంత్, ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఎమ్మిగనూరు డీఎస్పీ సీతారామయ్య, మంత్రాలయం సిఐ శ్రీనివాసులు, తహశీల్దార్ చంద్రశేఖర్, ఎస్ఐ వేణుగోపాల్ రాజు, ఎంపిడిఒ మణిమంజరి, మాధవరం ఎస్ఐ కిరణ్ బాబు ఉన్నారు.

'వైఎస్ఆర్ బీమా' పేదలకు వరం

- వైసిపి నాయకులు

ప్రజాశక్తి -పెద్దకడబూరు

'వైఎస్ఆర్ బీమా' పథకం పేదలకు వరమని వైసిపి నాయకులు ఈరన్న, భీమన్న, మాజీ ఎంపిటిసి పెద్ద నరసప్ప తెలిపారు. మండలంలోని కంబాలదిన్నె గ్రామంలో మేకల అంజనమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం మృతురాలి భర్త మేకల లక్ష్మన్నకు వైఎస్ఆర్ బీమా పథకం కింద తక్షణ సహాయంగా రూ.10 వేల నగదును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వైఎస్ఆర్ బీమా పథకం పేదలకు వరం లాంటిదన్నారు. వెల్ఫేర్ అసిస్టెంట్ పరమేష్, వాలంటీర్ బోయ వీరేష్ పాల్గొన్నారు.

స్పందన దరఖాస్తులకు సత్వరమే పరిష్కారం

- తహశీల్దార్ లక్ష్మీనారాయణ

ప్రజాశక్తి - చిప్పగిరి

జిల్లా ఉన్నతాధికారులు నిర్వహించే 'స్పందన'లో వచ్చే దరఖాస్తులన్నింటికీ సత్వరమే పరిష్కారం చూపుతున్నామని తహశీల్దార్ లక్ష్మీనారాయణ తెలిపారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మండల అధికారులంతా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కలెక్టర్ ఆదేశాల మేరకు స్పందనలో వచ్చిన దరఖాస్తులకు 100 శాతం పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. పొలాలకు సంబంధించిన సమస్యలు మాత్రమే కొద్ది వరకు ఆలస్యం అవుతున్నాయని తెలిపారు. ఎంపిడిఒ కొండయ్య, ఎంఇఒ సావిత్రమ్మ, ఎఒ జయలక్ష్మి, ఇఒఆర్‌డి నాగభూషణం, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ప్రసూన, ట్రాన్స్‌కో ఎఇ ఉలిగన్న పాల్గొన్నారు.

ఓవర్ బ్రిడ్జీలకు మరమ్మతులు చేపట్టాలి

- స్పందనలో జనసేన వినతి

ప్రజాశక్తి - ఆదోని

ఆదోనిలోని రెండు ఓవర్ బ్రిడ్జీలకు ప్రభుత్వం మరమ్మతులు చేపట్టాలని జనసేన నాయకులు రేణువర్మ, తాహెర్ వలీ డిమాండ్ చేశారు. సోమవారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో స్పందనలో అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పాత బ్రిడ్జి ఆకాశ నిచ్చెన మెట్లు ప్రహరీ నిర్మించాలని కోరారు. శిథిలావస్థకు చేరుకున్న కొత్త బ్రిడ్జి, తిమ్మారెడ్డి బస్టాప్ నుంచి శిరుగుప్ప క్రాస్ వరకు రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. కొత్త బ్రిడ్జి రెడ్ చిల్లి రెస్టారెంట్ సమీపంలో బస్సులు, భారీ వాహనాలు మలుపు తిరగటానికి తీవ్ర ఇబ్బంది కలుగుతోందని తెలిపారు. శ్యామ్, ప్రకాష్, అయ్యప్ప, వెంకటేష్, రాము, వలీ, వీరేష్, లోకేష్, మహేంద్ర, కిషోర్, ఆకాష్ ఉన్నారు.

షమీనాను సన్మానిస్తున్న బీసీ నాయకులు

నీట్‌లో ప్రతిభ చాటిన షమీనాకు సన్మానం

ప్రజాశక్తి - ఆదోని

నీట్ పరీక్షలో ప్రతిభ చాటి 543వ ర్యాంకు సాధించిన ఆదోనికి చెందిన షమీనాను దూదేకుల బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. అలాగే రూ.54,500 ఆర్థిక సహాయం అందించారు. సోమవారం ఆదోనిలోని కార్యాలయంలో సన్మాన కార్యక్రమం అనంతరం ఏర్పాటు చేసిన జిల్లా కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర గౌరవ సలహాదారులు పి.సాయి బాబా మాట్లాడారు. ఆదోని పట్టణంలోని శంకర్ నగర్ కాలనీకి చెందిన హుస్సేన్, హాజీరా దంపతుల పెద్ద కుమార్తె షమీనా నీట్ పరీక్షలో 543వ ర్యాంకు సాధించి కడప మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీటు సాధించడం గొప్ప విషయమని తెలిపారు. ఆర్థిక సహాయం అందించినందుకు షమీనా తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర, జిల్లా నాయకులు ఇమామ్ ఖాసీం, మహబూబ్ బాష, షేక్షావలీ, సిద్ధయ్య, మల్కన్న, మాబు, శాలి, టిప్పు సుల్తాన్, రిపోర్టర్ ఖాసీం పాల్గొన్నారు.

బాబుతోనే 'భవిష్యత్తుకు భరోసా'

- టిడిపి నాయకులు

మేనిఫెస్టోను అందజేస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-ఆలూరు

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్రంలో ఉన్న ఐదు కోట్ల మంది ప్రజల 'భవిష్యత్తుకు భరోసా' ఉంటుందని టిడిపి రాష్ట్ర వాణిజ్య సెల్ కార్యదర్శి నారాయణ, జిల్లా నాయకులు నరసప్ప, భాస్కర్, కొమ్ము రామాంజి, నాగరాజు తెలిపారు. సోమవారం ఆలూరులో టిడిపి ఆధ్వర్యంలో 'భవిషత్తుకు గ్యారెంటీ' నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. చంద్రబాబు నాయుడు ప్రకటించిన మేనిఫెస్టో రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ప్రజలకు భవిష్యత్తుపై గ్యారెంటీ ఇస్తోందని తెలిపారు. ప్రజలు మళ్లీ చంద్రబాబు నాయుడు పాలన కోరుతున్నారని చెప్పారు. నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు వైసిపి ప్రభుత్వం అడ్డంకులు సృష్టించడం సరికాదన్నారు. ప్రజల్లో రోజురోజుకు టిడిపికి ఆదరణ పెరుగుతోందని తెలిపారు. టిడిపి పట్టణ అధ్యక్షులు బోయ చంద్రశేఖర్, టిడిపి నాయకులు మసాల జగన్, హనుమప్ప, ఉరుకుంద పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకుంటున్న కౌన్సిలర్ లక్ష్మీదేవి

లోతట్టు ప్రాంతాల్లో కౌన్సిలర్ పర్యటన

ప్రజాశక్తి - ఆదోని

పట్టణంలోని 21వ వార్డు శివశంకర్ నగర్‌లో ఆ వార్డు కౌన్సిలర్ లక్ష్మీదేవి సోమవారం సాయంత్రం పర్యటించారు. ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లల్లోకి నీరు చేరింది. బాధితులను పరామర్శించి ఇళ్ల మధ్యలోకి నీరు చేరకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈఎస్ఐ ఆస్పత్రికి గోడ నిర్మించడం, పక్క పొలాల్లోనే నీరు ఇటువైపే రావడం వల్ల పల్లపు ప్రాంతంలో ఇల్లు నిర్మించుకోవడంతో నీరు చేరిందని తెలిపారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తామని ఆమె వివరించారు.

విద్యకు సహకారమందిస్తాం...

- డాక్టర్ సిద్దప్ప తాత

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

విద్యకు తన వంతు సహకారం అందిస్తామని డాక్టర్ సిద్దప్ప తాత తెలిపారు. మండలంలోని సంతేకుడ్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తరగతి గదుల కొరత ఉందని గతంలో ఉపాధ్యాయులు డాక్టర్ సిద్దప్ప తాతకు వివరించారు. స్పందించిన ఆయన రూ.1.50 లక్షలతో నూతన షెడ్డును నిర్మించారు. సోమవారం షెడ్డును ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా మాజీ ఎంపిపి పంపాపతి హాజరై మాట్లాడారు. ప్రపంచంలో ఏ సమాజమైన అభివృద్ధికి నోచుకోవాలంటే విద్య అవసరమని తెలిపారు. అందుకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. సిద్దప్ప తాత తండ్రి, పాఠశాల స్థల దాత డాక్టర్ శిఖరేశ్వర తాత ఆచారి ఇచ్చిన దాంట్లో మళ్లీ కొడుకు రూ.1.50 లక్షలతో షెడ్డు నిర్మించడం గ్రామానికి గర్వకారణమన్నారు. ప్రధానోపాధ్యాయులు రాజేశ్వరి, ఉపాధ్యాయులు వీరన్న, రుద్రముని, భాస్కర్, రవి, మద్దిలేటి, లక్ష్మయ్య, నాగరాజు, పరమేష్, రాఘవేంద్ర, సుభాషిణి, దానమ్మ, పార్వతి, శివ పార్వతి, విజయలక్ష్మి, తులసి పాల్గొన్నారు.

డాక్టర్ సిద్దప్ప తాతను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

రాష్ట్రస్థాయి పురస్కారాలకు ముగ్గురు అధ్యాపకులు

ఆముగ్గురూ మహిళలే

పజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు జిల్లాకు చెందిన ముగ్గురు అధ్యాపకులకు రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలకు ఎంపికయ్యారు. ఆముగ్గురూ మహిళలే కావడం విశేషం. ఈ ముగ్గురికి ఈనెల 5న విశాఖపట్నంలో జరిగే ఉపాధ్యాయ దినోత్సవంలో భాగంగా పురస్కారాలను అందుకోనున్నారు. సిల్వర్ జూబ్లీ డిగ్రీ కళాశాల అధ్యాపకురాలు డాక్టర్ అఖ్తర్‌బాను ఇంగ్లీషు విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్నారు. డాక్టర్ ఎం. ఫామిదా బేగం తెలుగు శాఖ హెచ్ఒడిగా సిల్వర్ జూబ్లీ ప్రభుత్వ కళాశాల, కర్నూలులో తమ వృత్తిని నిర్వహిస్తున్నారు. ఫర్మెన్ కళాశాలకు చెందిన బయోటెక్నాలజీ హెచ్ఒడి డాక్టర్ ఇంద్రావతి ఎంపికయ్యారు. వారి గురించి ప్రజాశక్తి ప్రత్యేక కథనం.......

అఖ్తర్‌భాను బాల్యం కుటంబ నేపథ్యం

రజియాబి, ఖాసీం మియాలకు 1968 ఆగస్టు 6న ఆరవ సంతానంగా అఖ్తర్‌బాను జన్మించినారు. ఆరుగురు అమ్మాయిలు, ముగ్గురు అబ్బాయిల పెద్ద కుటుంబం వారిది.. తండ్రి కాంట్రాక్టరు, తల్లి గహిణి. సాంప్రదాయ కుటుంబం అయినప్పటికీ ఆ కాలంలోనే కూతుర్లను ఉన్నత విద్యనందించిన ఘనత వారి తల్లితండ్రులది. 1993లో ప్రొఫెసర్ మన్సూర్ రహ్మాన్ తో వివాహం తర్వాత భర్త ప్రోత్సాహంతో పరిశోధన వైపు ఆమె దృష్టిని కేంద్రీకరించారు. ఫ్రొఫెసర్ మన్సూర్ రహ్మాన్ విశ్రాంత ఆచార్యులుగా మానవశక్తి పరిశోధన కేంద్రాన్ని నడుపుతున్నారు. ఈ దంపతులకు ముగ్గురు సంతానం. పెద్ద కూతురు అల్మాస్ రహ్మాన్ , అల్లుడు అఫ్జల్ బాష జర్మనీ లో బహుళజాతి కంపెనీలలో ఉద్యోగాలు చేస్తున్నారు. రెండవ కూతురు అఫ్సా రహ్మాన్ దంత వైద్య డిగ్రీ చేసారు. కుమారుడు అబుబకర్ రహ్మాస్ స్వీడన్‌లో టైకింగ్స ఇనిస్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ నుంచి ఇంజనీరింగ్ డిగ్రీ పూర్తి చేసారు.

విద్యాభ్యాసం ప్రతిభ పురస్కారాలు: ప్రాథమిక విద్యను సెయింట్ జోసెఫ్ , లక్ష్మి ఇంగ్లీష్ మీడియం పాఠశాలల్లో చదివారు. 1983లో టౌన్ మోడల్ స్కూల్ నుంచి పడవ తరగతిని, 1985లో ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ఇంటర్‌మీడియట్‌ను, 1988లో ఎస్‌టిబిసి కళాశాల నుంచి బి కామ్ డిగ్రీని ప్రధమ శ్రేణిలో పూర్తిచేశారు. శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం నుంచి 1990లో ఏం.ఏ (ఇంగ్లీష్), 2005లోఎంఫిల్, 2009లో పిహెచ్‌డి పట్టాలను ఉత్తమ శ్రేణిలో పొందారు. 1983-1988 సంవత్సరాలలో ప్రతిభా పురస్కారాలతో పాటు 1988లో హిందీ సబ్జెక్టులో యూనివర్సిటీ ర్యాంక్‌ను సాధించి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం హిందీ పురస్కారాన్ని అందుకున్నారు.

ఉద్యోగం-పరిపాలనా బాధ్యతలు: 1990లో ఆదర్శ విద్యాసంస్థ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలతో అధ్యాపకురాలిగా ప్రారంభమయిన ఉద్యోగ జీవితం 1997-2007 వరకు ఉస్మానియా కళాశాల 2007-2011 వరకు కొట్టం ఇంజనీరింగ్ కళాశాలలో కొనసాగింది. 2011లో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నియామకం జరిగి, ఎస్‌విఎస్ ప్రభుత్వ మహిళా కళాశాల, చిత్తూరుతో ప్రభుత్వ సర్వీసు ప్రారంభమయింది. ప్రస్తుతం సిల్వర్ జూబిలీ ప్రభుత్వ కళాశాల (క్లస్టర్ యూనివర్సిటీ) లో సెలక్షన్ గ్రేడ్ అధ్యాపకురాలిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆమెకు యుజి, పిజి స్థాయిలో 32 సంవత్సరాల బోధనా అనుభవం ఉంది. వత్తిపరంగా, జవహర్ నాలెడ్జి సెంటర్, ఇంటర్నల్ క్వాలిటీ అసురసి సెల్, మహిళా సాధికారత శాఖ, ఇనిస్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ సెల్ లోని ఇంటెలెక్టువల్ ప్రాపర్టీ రైట్స్ విభాగం. యాంటీ ర్యాగింగ్ సెల్ తదితర విభాగాలకు సమన్వయకర్తగా అనేక పాలనా పరమైన బాధ్యతలు నిర్వహించారు.

పరిశోధనలు ప్రచురణలు: డాక్టర్ అఖ్తర్‌బాను, జాతీయ , అంతర్జాతీయ సెమినార్లు , సమావేశాలలో 110 పరిశోధనా పత్రాలను సమర్పించారు. 3 జాతీయ సెమినార్లను నిర్వహించారు. ఆమె మూడు ఎంఫిల్ పరిశోధన విద్యార్థులకు పర్యవేక్షణ చేసారు. ఆమె రచయితగా, సంపాదకురాలిగా 11 పుస్తకాలను ప్రచురించారు. ప్రముఖ జాతీయ ,అంతర్జాతీయ పత్రికలు పుస్తకాలలో, ఇండియన్ లిటరేచర్, మహిళా సాధికారత, బాల కార్మికులు, పర్యావరణం, ప్రపంచీకరణ తదితర అంశాలలో 40 వ్యాసాలు ప్రచురించారు. ఆమె క్రియాశీల పరిశోధకురాలు , సామాజిక కార్యకర్త,విద్యా ప్రదాత. కర్నూలులో క్రెసెంట్ పబ్లిక్ స్కూలు, నోబుల్ పబ్లిక్ స్కూలు, కెరీర్ అకాడమీ, బాలకార్మికుల ప్రత్యేక పాఠశాల తదితర విద్యాసంస్థల ఏర్పాటులో వ్యవస్థాపక సభ్యులుగా ఉండి విద్యాప్రదాతగా ఖ్యాతి గడించారు.

ఆంగ్ల విషయ నిపుణత: సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్‌గా శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం, రాయలసీమ విశ్వవిద్యాలయం, డాక్టర్ అబ్దుల్ హఖ్ ఉర్దూ విశ్వవిద్యాలయం తోపాటు అనేక స్వయం ప్రతిపత్తి కళాశాలలకు సేవలను అందించారు.

వృత్తి నైపుణ్య శిక్షణా కార్యక్రమాలు : కమిషనరేట్ ఆఫ్ కాలేజీ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో జోన్ 2, 4 డిగ్రీ కళాశాల అధ్యాపకులకు ఇంగ్లీష్ భాషా నైపుణ్యాల తరగతులకు రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించారు. జోన్ 4 లో నిర్వహించిన 'హ్యూమన్ వాల్యూస్ , ప్రొఫెషనల్ ఎథిక్స్ ' తరగతులకు మాస్టర్ ట్రైనర్ గా సేవలను అందించినారు.

సమాచార ప్రసార సాంకేతికత నైపుణ్యం: డిగ్రీ విద్యార్థులకు మన టివి వీడియో తరగతులు, లెర్నింగ్ మేనేజిమెంట్ సిస్టమ్‌లో వీడియో పాఠాలు, పోడ్‌కాస్ట్ మొదలగు సమాచార ప్రసార సాంకేతికత నైపుణ్యాలను అభివద్ధి చేశారు.

ప్రొఫెషనల్ సంఘాలలో క్రియాశీల పాత్ర: ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, ఇండియస్ సొసైటీ ఫర్ కామన్వెల్త్ స్టడీస్, వెల్టా తదితర వృత్తి నైపుణ్య సంఘాలలో క్రియాశీల పాత్ర పోషిస్తున్నారు. ప్రభుత్వ కళాశాల అధ్యాపకుల సంఘం రాష్ట్ర కార్యవర్గంలో పని చేసారు. కర్నూలు జిల్లాలో మహిళా సాధికారత , బాలల అభివృద్ధి కోసం పనిచేస్తున్న మానవశక్తి

యోజన స్వచ్ఛంద సంస్థ గౌరవ వ్యవస్థాపక అధ్యక్షురాలుగా సేవలను అందిస్తున్నారు. ఆమె నేషనల్ చైల్డ్ లేబర్ ప్రాజెక్ట్ సెంటర్ (NCLP) సమన్వయకర్తగా 1994 నుంచి 2009 వరకు బాల కార్మికుల నిర్మూలన కోసం పనిచేశారు. వీరిలో చాలామంది ఉన్నత విద్యనభ్యసించి టీచర్లు, ఇంజినీర్లు, మెకానిక్కులు, డ్రైవర్లుగా మారి ప్రయోజకులుగా తయారవడం లో వారి కృషి ప్రస్తుతం 'కర్నూలు వైభవం, కార్యక్రమం నిర్వహణలో కార్యనిర్వాహక బృందంలో కీలక పాత్ర కలిగి ఉన్నారు. హంద్రీ నది పరిరక్షణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఆమె అనేక సామాజిక, సాంస్కృతిక, వృత్తిపరమైన సంస్థలలో సభ్యత్వం కలిగి ఉన్నారు.

అతిథి ఉపన్యాసాలు - గౌరవ సభ్యత్వాలు: నిరంతరం వివిధ కళాశాలలో మాధ్యమాలలో అతిథి ఉపన్యాస కార్యక్రమాలను నిర్వహిస్తూ యువతకు అవసరమైనవ్యక్తృత్వ వికాసానికి పాటుపడుతున్నారు.

డాక్టర్ హెచ్.అఖ్తర్ బాను పురస్కారాలు - సత్కారాలు

ప్రశంసా పత్రము (15.08.2002)- కర్నూలు జిల్లా కలెక్టర్, ప్రశంసా పురస్కారం 2022 - కమిషనర్, వైవా 2023 -(4,03,2023) - వీనస్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్

డాక్టర్ కెఎం. ఇస్మాయిల్ హుస్సేన్ స్ఫూర్తి పురస్కారం (17.08.2023), కర్నూలు వైభవం.

డాక్టర్ జి. ఇంద్రావతి జీవిత విశేషాలు

రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డునకు ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో బయోటెక్నాలజీ విభాగాధిపతిగా పనిచేయుచున్న డాక్టర్ జి.ఇంద్రావతి ఎన్నికయ్యారు. ఎపిపిఎస్‌సి 2008 డిగ్రీ కాలేజ్ లెక్చరర్ రిక్రూట్‌మెంట్‌లో స్టేట్ టాపర్‌గా ఎంపికయ్యారు. మొదటి నియామకం లో కెవిఆర్ ప్రభుత్వ మహిళా కళాశాల స్వయం ప్రతిపత్తి కర్నూలు నందు పనిచేశారు. 15 సంవత్సరాల సర్వీసు పూర్తయిన ఆమె వివిధ అంశాలలో ఇన్‌చార్జిగా వ్యవహరించి తమ ప్రతిభ కనబరిచారు. డిపార్టుమెంట్ ఇన్‌చార్జిగా (2008 -2003) ఎన్‌సిసి ఆఫీసర్‌గా(2009-2011) నోడల్ జెకెసి కోఆర్డినేటర్ (2011-2014) అకాడమిక్ కోఆర్డినేటర్ (2017-23) శ్యామ్ ఎన్‌పిటిఎల్ కోఆర్డినేటర్ గా (2022-23) పనిచేశారు. వారు మూడు జాతీయ సదస్సులు 2011,2019,2023లో నిర్వహించారు. 2017లో యుజిసి మైనర్ రీసెర్చ్ ప్రాజెక్ట్ పూర్తి చేశారు. స్థానిక అంశం (ఐడి 5419) కెవిఆర్ కళాశాలలో 2022-23 విద్యా సంవత్సరానికి సర్టిఫికెట్ ఐఐటి మద్రాస్ వారి నుంచి మార్చి 2023లో అందుకున్నారు. యుజిసి జర్నల్స్‌లో 10 పరిశోదాత్మక వ్యాసాలు రాశారు. ఇందుకు సహకరించిన కెవిఆర్ ప్రిన్సిపల్‌కు అధ్యాపకులకు గవర్నమెంట్ కాలేజ్ ఫర్ మెన్ వారికి అందరికీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

పొందినందుకు అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది ప్రత్యేకంగా ఇంద్రావతిని అభినందించారు.

డాక్టర్ ఎం.ఫామిదా బేగం జీవిత విశేషాలు

కర్నూలు నగరంలోని సిల్వర్ జూబ్లీ కళాశాలలో తెలుగు శాఖ విభాగం అధిపతి డాక్టర్ ఎం. ఫామిదా బేగం కూడా ఏడాది రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఎంపికయ్యారు. డాక్టర్ ఎం.ఫామిద బేగం, తెలుగు శాఖ అధ్యక్షురాలు సిల్వర్ జూబ్లీ ప్రభుత్వ కళాశాల, కర్నూలులో తమ వృత్తిని నిర్వహిస్తున్నారు. శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం నుంచి ఎంఏ తెలుగు, (గోల్డుమెడల్)అన్నామలై విశ్వవిద్యాలయం నుంచి ఎంఇడి (డిస్టింక్షన్) శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం నుంచి ఎంఏ ఎకానామిక్స్, ఎంఫిల్ , పిహెచ్‌డి చేసినారు. తెలుగులో రుబాయి కవిత వైశిష్ట్యమ్ అనే అంశంపై పరిశోధన చేసి తెలుగు రూబాయిలు (నాలుగు పాదాల కవిత) ఫార్సీ, అరబ్బీ, ఉర్దూ, తెలుగు భాషలలో ఎలా వచ్చాయో తెలియచేయడానికి తులనాత్మక పరిశీలన చేసి పిహెచ్‌డి పట్టా పొందారు. ఉస్మానియా బిఇడి కళాశాల కర్నూలులో వైస్ ప్రిన్సిపల్‌గా పనిచేసి అనేకమంది విద్యార్థులను ఉపాధ్యాయులుగా తీర్చిదిద్దారు. తదుపరి ప్రభుత్వ ఉద్యోగం సంపాదించి శ్రీకాళహస్తిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, కర్నూలులోని కెవిఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో తెలుగు శాఖ అధ్యక్షురాలుగా బాధ్యతలు నిర్వహించి ప్రస్తుతం సిల్వర్ జూబ్లీ ప్రభుత్వ కళాశాలలో తెలుగు శాధిపతిగా తమ వృత్తిని నిర్వహిస్తున్నారు. 10 అంతర్జాతీయ సదస్సులలో 40 జాతీయ సదస్సులలో వివిధ అంశాలపై పత్ర సమర్పణ చేశారు. తెలుగు భాషపై అభిరుచి ఆసక్తితో మంచి వక్తగా గుర్తింపు పొందారు. వివిధ కార్యక్రమాలకు వ్యాఖ్యాతగా వ్యవహరించారు. వారి కృషి ఫలితంగా 2020 తెలంగాణ ప్రభుత్వ కళా సమితి ఆధ్వర్యంలో జాతీయస్థాయిలో సాహితీ రత్నపురస్కారం, సమాజ సేవ రంగంలో 2018, 2019 లో ఉత్తమ సేవకురాలి పురస్కారం, విశిష్ట మహిళా పురస్కారం అందుకున్నారు. కథలు, కవితలు వ్యాసాలు రాయడం, తెలుగు భాష అభివృద్ధికి కృషి చేస్తున్నారు.

ఉపాధ్యాయ దినోత్సవం శుభాకాంక్షలు
ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించండి వారి ఉజ్వల భవిష్యత్‌కు బంగారు బాటలు వేయండి.
ఇ. వెంకటేశ్వర్లు గౌడ్
టీచర్, జెడ్‌పిహెచ్‌ఎస్, ముడుమాల గ్రామం, సి.బెళగల్ మండలం.

ఉపాధ్యాయ దినోత్సవం శుభాకాంక్షలు
టి. పాపరాయుడు
టీచర్, ఎంపిపి స్కూల్, చింతమానుపల్లి గ్రామం, సి.బెళగల్ మండలం

టీచర్స్ డే శుభాకాంక్షలు..
ఉత్తమమైన వ్యక్తిని రూపొందించడమే విద్య పరమార్థం, అది గొప్ప ఉపాధ్యాయుని చేతుల్లో ఉంది.
డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారు
ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యం తరుపున ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు...
ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యం
వెలుగోడు

ఉపాధ్యాయ దినోత్సవం శుభాకాంక్షలు
విద్యను నేర్పి విజ్ఞానం వివేకం నింపి నాగరికత నేర్పించి, మన జీవితానికి అర్థం తెలిపి, మనకు విలువను పెంచి మన జీవితంలో మానవత్వపు వెలుగులు నింపేవారే "గురువు"
ఎం. నాగేశ్వరరావు
హెడ్‌మాస్టర్, ఎంపిపి (బిసి) స్కూల్, కంబదహల్ గ్రామం, సి.బెళగల్ మండలం

ఉత్తమ ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే

- జనవరి 3న జాతీయ మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

సావిత్రి బాయి పూలే పుట్టిన రోజైన జనవరి 3ను జాతీయ మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా జరుపుకుంటున్నాం. ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు. పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి. పూలే దంపతులు వీరి జీవితకాలంలో మొత్తం 52 పాఠశాలలు ప్రారంభించారు. సావిత్రి బాయి పూలే 1831 జనవరి 3న మహారాష్ట్రలోని సతారా జిల్లా ఖండాలా తాలూకా నయాగావ్ గ్రామంలో జన్మించారు. ఆమె తన 9వ యేట 12 సంవత్సరాల జ్యోతి రావు పూలేను 1840లో వివాహమాడారు. సొంత పిల్లలు లేకపోవడంతో 1974లో యశ్వంతరావును దత్తత తీసుకున్నారు. నిరక్షరాస్యురాలిగా ఉన్న ఆమెకు భర్త జ్యోతిరావు పూలే మొదటి గురువు. జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతోనే ఇంట్లోనే అక్షరాభ్యాసం చేసి విద్యావంతురాలయ్యారు. అహ్మద్ నగర్‌లో ఉపాధ్యాయ శిక్షణ పొందారు. 1848లో పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించారు. ఈ పాఠశాల నడపటం ఉన్నత, అగ్రవర్ణాల వారికి నచ్చలేదు. దీంతో ఆమెపై వేధింపులకు, భౌతికదాడులకు పూనుకున్నారు. పాఠశాలకు నడిచే దారిలో ఆమెపై బురద చల్లడం, రాళ్లు విసరడం, అసభ్య పదజాలాన్ని వాడటం వంటివి చేశారు. బురదతో మలినమైన చీరను పాఠశాలకు వెళ్లిన తరువాత మార్చుకుని, మరలా వచ్చేటప్పుడు బురద చీరను కట్టుకుని వచ్చేవారు. ఎవరైనా అడిగినప్పుడు ధైర్యంగా నా విధిని నేను నిర్వహిస్తున్నానని చెప్పే వారు.

1849లో జ్యోతిరావు పూలే, సావిత్రి బాయి దంపతులను గృహ బహిష్కారానికి గురి చేశారు. 1852లో ఆమె మానవ హక్కుల గురించి, ఇతర సామాజిక సమస్యల గురించి స్త్రీలను చైతన్యపరచడానికి మహిళా సేవామండల్ అనే మహిళా సంఘాన్ని కూడా స్థాపించారు. అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడారు. భర్తతో కలిసి సత్యశోధక సమాజాన్ని స్థాపించి బాల్య వివాహాలు, మూఢనమ్మకాల నిర్మూలన, సతీ సహగమనం రూపుమాపడం, వితంతు పునర్వివాహం కోసం శ్రమించారు. పావన కాశీసుబోధ్ రత్నాకర్ అనే మరో కావ్యాన్ని రాశారు. 1897 మార్చి 10న ప్లేగు వ్యాధితో ఆమె మరణించారు. 1998లో భారత ప్రభుత్వం సావిత్రిబాయి జ్ఞాపకార్థం తపాలా స్టాంపును విడుదల చేసింది. 2014 ఆగస్ట్ 09న పూణే విశ్వవిద్యాలయానికి సావిత్రిబాయి పేరు పెట్టారు.

ఎస్ఐ దేహదారుడ్య పరీక్షలు వాయిదా

4న నిర్వహించాల్సిన పరీక్ష 21న నిర్వహిస్తారు

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

ఈనెల 4వ తేదీ నిర్వహించాల్సిన రాయలసీమ రేంజ్ ఎస్ఐ దేహ దారుడ్య సామర్థ్య పరీక్షలను ఈనెల21కి వాయిదా వేసినట్లు రాయలసీమ రేంజ్ డిఐజి ఎస్.సెంథిల్ కుమార్ సోమవారం కీలక ప్రకటన విడుదల చేశారు. ఈనెల 4న ఈ పరీక్షలకు హాజరు కావాల్సి ఉన్న అభ్యర్థులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. ఆదివారం రాత్రి సోమవారం కురిసిన భారీ వర్షం కారణంగా ఈ నిర్ణయాన్ని తీసుకున్నట్లు తెలిపారు. ఆగస్టు 25న ప్రారంభమైన ఈవెంట్స్ సెప్టెంబర్ 20 వరకు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. రాయలసీమ రేంజ్ పరిధిలో 16,108 మంది అభ్యర్దులు పాల్గొంటున్నారన్నారు. అందులో 14,011 మంది పురుషులు, 2,097 మంది మహిళ అభ్యర్దులు ఉన్నారన్నారు.

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు...
ఉత్తమమైన వ్యక్తిని రూపొందించడమే విద్య పరమార్థం,
అది గొప్ప ఉపాధ్యాయుల చేతుల్లో ఉంది.
ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు...
డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారు
ఫైజున్నీ సా బేగం
మండల విద్యాధికారిని, నందికొట్కూరు.

టీచర్స్ డే శుభాకాంక్షలు...
జిల్లా విద్యాధికారులకు,
మండల విద్యాధికారులకు,
ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు
టీచర్స్ డే శుభాకాంక్షలు...
నోబుల్ ఒకేషనల్ జూనియర్ కాలేజ్
సి.ఆర్ చర్చి పక్కన, రాంజల రోడ్, ఆదోని.
Recognised by Govt.Of AP
Estd : 202
శ్రీ సంగటి. దేవదానం - శ్రీమతి విజయకుమా
కరస్పాండెంట్, నోబుల్ కాలేజ్, ఆదోని.
సెల్ : 9440971524, ఫోన్ : 08512-230908

ఉపాధ్యాయ దినోత్సవం శుభాకాంక్షల
ప్రభుత్వ పాఠశాలలో
పిల్లలను చేర్పించండి వారి
ఉజ్వల భవిష్యత్‌కు
బంగారు బాటలు
వేయండి.
ఇ. వెంకటేశ్వర్లు గౌడ్
టీచర్, జెడ్‌పిహెచ్‌ఎస్, ముడుమాల గ్రామం, సి.బెళగల్ మండలం.

ఉపాధ్యాయ దినోత్సవం
శుభాకాంక్షలు
టి. పాపరాయుడు
టీచర్, ఎంపిపి స్కూల్,
చింతమానుపల్లి గ్రామం,
సి.బెళగల్ మండలం

సమాజ నిర్మాణానికి ఉపాధ్యాయులే పునాది : సర్తాజున్నిసాబేగం

సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులే పునాదిగా నిలుస్తారని ఉల్చాల జిల్లా పరిషత్ హైస్కూలు ప్రధానోపాధ్యాయులు ఎస్.సర్తాజున్నీసాబేగం అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆమెను ప్రజాశక్తి పలుకరించింది. ఆమె మాట్లాడుతూ... నేటి బాలలే రేపటి పౌరులు అన్నది ఎంత వాస్తవమో, వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులదీ అంతకంటే ఎక్కువ పాత్ర ఉందన్నది జగమెరిగిన సత్యం. సమాజాన్ని క్రమ పద్ధతిలో తీర్చిదద్దాలంటే విద్య అత్యంత ఆవశ్యకమైంది. అలాంటి విద్యను అందించే వారే గురువులు. అజ్ఞానాన్ని పారద్రోలి జ్ఞాన కాంతులను పంచే వారే గురువులు. అందుకే ఉపాధ్యాయులు సమాజం పట్ల ఎంతో బాధ్యతను కలిగి ఉన్నారు.

టీచర్స్ డే శుభాకాంక్షలు...
జిల్లా విద్యాధికారులకు,
మండల విద్యాధికారులకు,
ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు
టీచర్స్ డే శుభాకాంక్షలు...
ఎ.నూర్ అహ్మద్
M.A., B.Ed.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారగ్రహితలు వీరే

ప్రజాశక్తి-కర్నూలుక లెక్టరేట్

ఉపాధ్యాయ వృత్తిలో ఉత్తమ సేవలను అందించిన ఉపాధ్యాయులకు జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలకు ఎంపికచేశారు. ఈ ఏడాది దాదాపుగా 64 మందికి జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను అందజేసేందుకు జిల్లావిద్యాశాఖ అధికారి డాక్టర్ వెంకటరంగారెడ్డి సోమవారం ప్రకటించారు. ఇందులో 10మంది ఎంఇఒలు,12మందిస్కూల్ అసిస్టెంట్లు, 12మంది ఎస్జీటి ఉపాధ్యాయులు, కెజిబివి నుంచి ఒకరు, మోడల్‌స్కూల్, పిఎస్‌హెచ్‌ఎం కింద నలుగురు చొప్పున ఎంపికచేశారు. రెసిడెన్సియల్ పాఠశాలనుండి ముగ్గురు, డైట్ కళాశాలనుండి ఇద్దరు, అంబేద్కర్ గురుకులంనుండి నలుగురు ఉపాధ్యాయులను ఎంపికచేసినట్లు ప్రకటించారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులందుకునేవారిలో వినోద్‌కుమార్, సుదర్శన్‌రెడ్డి, శోభారాణి, అదాంభాష, ఎన్ఎండి సలాఉద్దీన్, ఎం.భీమన్న, రామచంద్రారెడ్డి, రమా, చాముండేశ్వరీ, పద్మావతి, మౌలాలి, రాజశేఖరప్ప, రాజశేఖర్, శ్రీనివాసులు, సుజనకుమారీ, పనీంద్రా,ఉమమహేశ్వరరెడ్డి, వసంతా, నీలిమ, గౌతమి, సలీం, ప్రభాకర్‌బాబు, రమేశ్, శకుంతల, సునీల్‌కుమార్, శేషాద్రి, అదిమూర్తి, నరేంద్ర, వినోదా, శకుంతలా, సర్వభూషన్, రాజాశెట్టి, సుభా, నారాయణస్వామి, అరుణశ్రీ, ఫర్వీన్‌బేగం, నాగన్న, అమలనందన్, ఇబ్రహీం, నాగేశ్వరరావు, రమేశ్, జోసెఫ్, జంబులింగయ్య, వసుంధరదేవి, ఫర్మీదాబీ,శారద,వరలక్ష్మి, వీరప్రతాప్, మహలక్ష్మి, నూర్‌అహ్మద్‌డబాష, భరత్‌రెడ్డిలు ఉన్నారు.

గురు పూజోత్సవ శుభాకాంక్షలు...
డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారు
అప్పారి వెంకటస్వామి
దాచూరి రామిరెడ్డి
UTF
ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు, అధికారులకు, విద్యార్థినీ, విద్యార్థులకు, తల్లిదండ్రులకు గురు పూజోత్సవ శుభాకాంక్షలు...
యెహోషువ
యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్

ఉపాధ్యాయ దినోత్సవం శుభాకాంక్షలు
అన్నదానం ఆకలిని తీరిస్తే...
అక్షర జ్ఞానం అజ్ఞానాన్ని తొలగిస్తుంది...
మంచి పని చేసేటప్పుడు..
ఎన్ని ఆటంకాలు వచ్చినా ఆగిపోవద్దు
---- సర్వేపల్లి రాధాకృష్ణన్
ఎం. నరసింహులు హెచ్‌ఎం,
ఎంపియుపిఎస్,
గొల్లలదొడ్డి గ్రామం, సి.బెళగల్ మండలం.

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు...
ఉత్తమమైన వ్యక్తిని రూపొందించడమే విద్య పరమార్థం,
అది గొప్ప ఉపాధ్యాయుల చేతుల్లో ఉంది.
ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు...
డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారు
ఆర్.ఐ.ఓ కార్యాలయం, కర్నూలు.

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు...
అప్పారి వెంకటస్వామి
దాచూరి రామిరెడ్డి
UTF
డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారు
ఉత్తమమైన వ్యక్తిని రూపొందించడమే విద్య పరమార్థం,
అది గొప్ప ఉపాధ్యాయుల చేతుల్లో ఉంది.
ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు...
మీ శ్రేయోభిలాషి

ఉత్తమ ఉపాధ్యాయుడిగా బాల గుర్రప్ప

ప్రజాశక్తి - రుద్రవరం

మండలంలోని ఎల్లావత్తుల ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న రుద్రవరం గ్రామానికి చెందిన బాల గుర్రప్ప ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపి కయ్యారు. ఆయన ఎల్లావత్తులలోని ఉన్నత పాఠశాలలో విద్యార్థులను ఆదర్శంగా తీర్చిదిద్దడం, వారిని విద్యలో ముందుకు తీసుకువెళ్లడం, పాఠశాల అభివృద్ధికి ఎంతో కషి చేశారు. విద్యాభివద్ధికి బాల గుర్రప్ప చేసిన సేవలు గుర్తించిన జిల్లా విద్యాశాఖ అధికారులు ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక చేశారు. మంగళవారం నంద్యాలలో జరిగే ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆయనకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుతో పాటు ప్రశంస పత్రం, సన్మాన కార్యక్రమం నిర్వహిస్తారు. ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నికైన బాల గుర్రప్పను పలువురు నాయకులు, గ్రామస్తులు, అధికారులు అభినందించారు.

తొలగించిన ఓట్ల పునఃపరిశీలన పూర్తి చేయండి

- వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్, డిఆర్‌ఓ

ఓటర్ల జాబితాలో తొలగించిన ఓట్లకు సంబంధించి పునః పరిశీలన ఈ నెల 7వ తేది నాటికి పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా అధికారులకు సూచించారు. సోమవారం విజయవాడలోని ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్‌లు, జెసిలతో ఓటర్ల జాబితా తయారీ, ఎన్నికల అంశాలపై రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నంద్యాల కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ మనజిర్ జిలాని సమూన్, డిఆర్‌ఓ పుల్లయ్య, నియోజకవర్గ స్పెషల్ అధికారులు, ఎన్నికల విభాగపు అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి చేర్పులు మార్పులు, కొత్తగా నమోదైన ఓటర్లు తదితర వివరాలన్నింటినీ ఈ నెల 25 లోపు పూర్తి చేయాలని అన్ని జిల్లాల కలెక్టర్లకు సూచించారు. పెండింగ్‌లో ఉన్న ఇంటింటి సర్వే, జంక్ క్యారెక్టర్స్‌ను సవరించి పరిష్కరించే వాటికి సంబంధించి కొన్ని జిల్లాలో ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని వాటిని పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎపిక్ కార్డు ప్రతి 15 రోజులకు ఒకసారి జనరేట్ చేయాలన్నారు. ఎన్నికలకు సంబంధించి పనుల్లో ఆలస్యం లేకుండా చూసుకోవాలన్నారు. 2022 జనవరి 6 నుండి 2023 మార్చి 31 వరకు తొలగించిన ఓట్లకు సంబంధించి పునః పరిశీలన ఈనెల 7 వ తేది నాటికి పూర్తి చేయాలన్నారు. రేషనలైజేషన్ ఆఫ్ పోలింగ్ స్టేషన్లకు సంబందించిన పనులు పెండింగ్ లేకుండా చూసుకోవాలన్నారు. ఎఫ్ఎల్‌సి వర్క్‌షాప్ ఈనెల 15న విజయవాడలో ఎన్నికల సంఘం నిర్వహిస్తుందని, అందుకు కలెక్టర్ ఒక సీనియర్ అధికారిని ఎఫ్ఎల్‌సి సూపర్‌వైజర్‌గా నియమించడంతో పాటు సంబంధిత సమావేశానికి కలెక్టర్లు, ఎఫ్ఎల్‌సి సూపర్‌వైజర్‌లు తప్పకుండా హాజరు కావాలన్నారు.

ముమ్మరంగా పారిశుధ్య పనులు

ప్రజాశక్తి - పగిడ్యాల

నీళ్ల ట్యాంకును పైకెక్కి పరిశీలిస్తున్న కార్యదర్శి

పగిడ్యాల గ్రామ పంచాయతీ పరిధిలో ముమ్మరంగా పారిశుధ్య పనులను చేపడుతున్నట్లు పంచాయతీ కార్యదర్శి ఉపేంద్ర రెడ్డి తెలిపారు. సోమవారం శుభ్రం చేస్తున్న నీళ్ల ట్యాంకును ఆయన పైకెక్కి పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. పగిడ్యాల గ్రామపంచాయతీ పరిధిలో మురికి కాలువల్లో చెత్తాచెదారం తొలగింపు, జిఎల్ఆర్ఎస్ ట్యాంకులు, ఓవర్ హెడ్ ట్యాంకులు శుభ్రం చేయిస్తున్నట్లు చెప్పారు. గత మూడు రోజుల నుండి తుఫాను కారణంగా వర్షాలు కురవడంతో ముందస్తు పారిశుధ్య పనులను, నీళ్ల ట్యాంకులను శుభ్రం చేయిస్తున్నట్లు చెప్పారు. పైపులైన్లను పరిశీలించి ఎక్కడైనా లీక్ అయితే వెంటనే మరమ్మతులు చేపడతామన్నారు. వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని గ్రామంలోని ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులకు సూచించారు. దోమలు వృద్ధి చెందకుండా చెత్తాచెదారం గ్రామ పంచాయతీ బండి వచ్చినప్పుడు అందులో వేయాలని సూచించారు.

టిడిపి జిల్లా అధ్యక్షుడిని కలిసిన హైకోర్టు న్యాయవాది

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

టిడిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్‌ను ప్రముఖ హైకోర్టు న్యాయవాది గోగిశెట్టి నరసింహారావు సోమవారం కర్నూలులో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. నియోజకవర్గంలోని సిరివెళ్ల మండలం వీరారెడ్డిపల్లెకు చెందిన గోగిశెట్టి నరసింహారావు నెల రోజుల క్రితం టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడును కలుసుకున్నారు. టిడిపిలో చేరే నిర్ణయాన్ని చంద్రబాబుకు తెలియజేశారు. అందులో భాగంగానే నంద్యాల జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్‌ను గోగిశెట్టి కలిశారు. రెండు రోజుల్లో నంద్యాల జిల్లాలో చంద్రబాబు పర్యటనకు రానున్నడంతో ఆయన సమక్షంలో గోగిశెట్టి నరసింహారావు టిడిపిలో చేరనున్నారు. 300కు పైగా వాహనాలతో, 5000 మంది అభిమానులు, సన్నిహితులతో కలిసి ఆయన టిడిపిలో చేరనున్నట్లు తెలిసింది.

చౌడేశ్వరి దేవస్థానానికి విరాళం

ప్రజాశక్తి - బనగానపల్లె : మండలంలోని నందవరం చౌడేశ్వరి దేవస్థానానికి భక్తులు రూ. 5 లక్షలు విరాళం ఇచ్చినట్లు ఆలయ ఈవో రామానుజన్ సోమవారం తెలిపారు. కర్ణాటక రాష్ట్రం కోలార్‌కు చెందిన శ్రీ చౌడేశ్వరి ట్రాన్స్‌పోర్ట్ మరియు చాముండేశ్వరి ఎంటర్ప్రైజెస్ అధినేత జయమ్మ, చౌడప్ప దంపతులు ఆలయ అభివృద్ధికి ఇఒ రామానుజన్, ఆలయ మాజీ చైర్మన్ పిఆర్ వెంకటేశ్వర్ రెడ్డిలకు రూ. 5 లక్షలు నగదును అందజేశారు.

అధిక లోడ్‌తో ఆటోలు నడిపితే కఠిన చర్యలు : ఎస్ఐ

ప్రజాశక్తి - పగిడ్యాల : అధిక లోడుతో ఆటోలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ముచ్చుమర్రి ఎస్ఐ నాగార్జున ఆటో డ్రైవర్లకు హెచ్చరించారు. సోమవారం ముచ్చుమర్రి పోలీస్ స్టేషన్‌లో ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడారు. ఆటోలలో పరిమితికి మించి జనాన్ని తరలిస్తే కేసులు నమోదు చేసి ఆటోలు సీజ్ చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు.

మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్, వైస్ చైర్మన్‌కు ఘనంగా వీడ్కోలు

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్ : పట్టణంలోని మార్కెట్ యార్డ్‌లో సోమవారం మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ రహత్ జబ్బార్, వైస్ చైర్మన్ మొల్లా షరీఫ్, డైరెక్టర్ల ఆధ్వర్యంలో మాజీ చైర్మన్ తువ్వ శివరామ కృష్ణారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ గుజ్జుల రమేష్ నాయుడులకు ఘనంగా వీడ్కోలు పలికి సన్మానం నిర్వహించారు. వైసిపి సీనియర్ నాయకులు జబ్బార్, డైరెక్టర్‌లు జి.శివ, మల్లమ్మ, జలీల్ అహ్మద్, జగదీశ్వరరెడ్డి పాల్గొన్నారు.

ఎర్రమఠంలో విష జ్వరాలు తగ్గుముఖం

ప్రజాశక్తి - కొత్తపల్లి

వైద్య సేవలు అందిస్తున్న వైద్యాధికారి

గత కొన్ని రోజుల నుంచి ఎర్రమఠం గ్రామంలో ప్రబలిన విష జ్వరాలు సోమవారం తగ్గుముఖం పట్టాయి. గ్రామంలో ప్రతి రోజూ వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి చికిత్స అందిస్తున్నారు. వైద్యాధికారి సౌజన్య, జబ్బీర్‌లు స్థానిక వైద్యశాల ఆధ్వర్యంలో గ్రామంలో, చెంచుగూడెంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని రోజుల నుంచి గ్రామంలో విష జ్వరాలు ఉండడంతో జిల్లా వైద్యాధికారుల ఆదేశాల మేరకు ప్రతిరోజు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికి వైద్య సేవలు అందించామన్నారు. గ్రామంలో ఉన్న పలు కాలనీలతో పాటు చెంచుగూడెంలో ఉన్న ప్రతి ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితులపై మాట్లాడి రక్త పరీక్షలు కూడా చేశామన్నారు. గ్రామానికి జిల్లా వైద్యాధికారుల బృందం పర్యటించిన రోజు నుంచి నేటి వరకు వైద్య శిబిరాలు నిర్వహిస్తూ ఉన్నామన్నారు. ప్రస్తుతం గ్రామంలో జ్వరాలు పూర్తిగా తగ్గుముఖం పట్టాయన్నారు. దోమల నివారణ కోసం రాత్రి సమయంలో కాలనీలంతా ప్రత్యేక వాహనం ద్వారా పొగను స్ప్రే చేయించి నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరు కాచిన నీటిని తాగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది సత్యం రెడ్డి, శాంతమ్మ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్వెట్టర్లు పంపిణీ

ప్రజాశక్తి - బనగానపల్లె

విద్యార్థులకు స్వెటర్లు పంపిణీ చేస్తున్న యాగంటి దేవస్థానం చైర్మన్ తోట బుచ్చిరెడ్డి

మండలంలోని మీరాపురం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 101 మంది విద్యార్థులకు యాగంటి ఆలయ చైర్మన్ తోట బుచ్చిరెడ్డి సతీమణి కీ.శే తోట కుమారి జ్ఞాపకార్థం స్వెట్టర్లను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సతీమణి తోట కుమారి జ్ఞాపకార్థం ఆరాధన కార్యక్రమం నిర్వహించడంతోపాటు సేవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తోట మల్లికార్జున రెడ్డి, బుచ్చిరెడ్డి కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆసుపత్రిని పరిశీలించిన జిల్లా అధికారులు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

నియోజకవర్గంలోని సిరివెళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ స్కూల్ హెల్త్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ కాంతారావు నాయక్, జిల్లా ప్రోగ్రామ్స్ మానిటరింగ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీమంత్ సోమవారం పరిశీలించారు. డాక్టర్ శ్రీమంత్ ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసవాల గురించి, రోగులకు అందిస్తున్న సేవల గురించి తెలుసుకున్నారు. అనంతరం సిరివెళ్ల సచివాలయం-3 పరిధిలో జరుగుతున్న ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌ను పరిశీలించి రోగులకు అందిస్తున్న సేవలను తెలుసుకున్నారు. భోజనము విరామ సమయంలో కేజీబీవీ స్కూలు, జిల్లా పరిషత్ హైస్కూలు, ఉర్దూ స్కూళ్లలో జిల్లా స్కూల్ హెల్త్ నోడల్ ఆఫీసర్ కాంతారావు విద్యార్థులకు హిమోగ్లోబిన్ పరీక్షల నిర్వహణను పరిశీలించారు. హిమోగ్లోబిన్ స్థాయిని బట్టి ఐరన్ పోలిక్ ఆసిడ్ మాత్రలు పంపిణీ చేయాలని తెలిపారు. ఆరు నెలలకు ఒకసారి ఆల్బెండజోల్ టాబ్లెట్లు ఖచ్చితంగా వాడాలని తెలిపారు. పిల్లలలో హ్యాండ్ వాష్ మెలుకువలు గురించి చేసి చూపించారు. అనంతరం మధ్యాహ్నం భోజనం మెనూ పరిశీలించారు. తదనంతరం ఆర్ఓ ప్లాంటు నుండి నీటి నమూనాలను సేకరించి నీటి నాణ్యతను ఎంఎల్‌హెచ్‌పి ద్వారా పరీక్ష చేసి చూపించారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ విజయకుమార్, డాక్టర్ కావ్య, సిహెచ్ఓ రామ్మోహన్ రెడ్డి, పిహెచ్ఎన్ సరస్వతి, సూపర్వైజర్ అమినాబి తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలంలో శ్రావణమాసం శోభ

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రావణమాసం పురస్కరించుకొని శ్రీశైల క్షేత్రంలో మూడవ సోమవారం భక్తులతో కిటకిటలాడింది. శ్రావణమాసం సందర్భంగా క్షేత్రంలోని స్వామి అమ్మవార్లను భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. తెలుగు రాష్ట్రాల నుండే గాక కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి సౌకర్యాలు కలగకుండా దేవస్థానం అన్ని ఏర్పాట్లు చేసింది. క్యూలైన్లోని భక్తులను, స్పర్శ దర్శనం టికెట్ కలిగిన క్యూ లైన్ భక్తులను విడతల వారీగా దర్శనానికి పంపించారు. క్యూలైన్లో వేచి ఉన్న భక్తులకు మంచినీరు, పాలు, బిస్కెట్లు అందజేశారు. అల్పాహారంలో సాంబారు అన్నం, పెరుగు అన్నం, చిత్రన్నం పంపిణీ చేశారు. భక్తులకు అవసరమైన లడ్డు ప్రసాదాలు అందించేందుకు ఏడు కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి లవన్న తెలిపారు. క్షేత్ర పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ప్రత్యేక పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. క్షేత్రంలోని దుకాణాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి.

ఎడ్యుకేషన్ హబ్ కలేనా..?

యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె.సురేశ్ కుమార్

రాయలసీమ ముఖద్వారం కర్నూలు జిల్లా చుట్టూ అనేక ఉన్నత విద్యాసంస్థలు న్నాయి. ఈ విద్యాసంస్థలు ఉన్నప్పటికీ కేవలం ఉత్సవ విగ్రహాలులాగా ఉన్నాయి. ఈ విద్యాసంస్థలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఎటువంటి ప్రొత్సాహం లేదు. కర్నూలును ఎడ్యుకేషనల్ హబ్‌గా తీర్చి దిద్దుతామని పాలకులు ప్రకటిస్తున్నప్పటికీ ఎక్కడా ఆచరణకు నోచుకోవడంలేదు. మూడు విశ్వవిద్యాలయాలు, ఒక కేంద్రీయ విద్యాసంస్థ ఉన్నప్పటికి వాటిని పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విద్యాసంస్థల అభివృద్ధికి నిధులను కేటాయించి బలోపేతానికి చర్యలు తీసుకోవాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

ఆర్‌యూకు తగిన గుర్తింపు ఏది..?

రాయలసీమ విశ్వవిద్యాలయాన్ని విద్యార్థులు పోరాటం చేసి సాధించుకున్నారు. ఈ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసారు. కానీ దీనిని రాష్ట్రస్థాయి యూనివర్సిటీగానే పరిమితమైంది. ఎక్కడా యూని వర్సిటీ అభివృద్ధికి చర్యలు తీసుకున్న దాఖలు లేవు. ఈ వర్శిటిలో నిరం తరం వివాదాలకు దారి తీస్తుంది. కానీ అభివృద్ధిపై ఎక్కడా చర్చ కొనసా గడం లేదు. ఈవర్సిటీలో పరిపాలన కొరవడింది. నకిలీ పిహెచ్‌డి పట్టాలను వర్సిటి మంజూరు చేయడం పట్ల వివాదస్పదమైంది. వర్సిటీలో పనిచేసిన ఉన్నతాధికా రులు అభివృద్ధికి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. అనేక మంది ఉన్నతాధికారుల హయాంలో అవినీతి అక్రమాలు చోటు చేసుకోవడం పట్ల కూడా వర్శిటీకి మాయని మచ్చగా మారింది. నకిలీ ధృవీకరణ పత్రాలతో ఉద్యోగ నియమాకాలు చోటు చేసుకున్నట్లు కూడా సిబిసిఐడి లాంటి దర్యాప్తు సంస్థ విచారణ చేపడుతుంది. వర్సిటిలో మానవ వనరులను అభివృద్ధి చేసేకోర్సులు లేవు. కర్నూలు చుట్టూ మైనింగ్ కార్యకలాపాలు, ఇండస్ట్రీయల్ హబ్, ఆటవీ సంపద విస్తారంగా ఉంది. ఇలాంటి వాటికి సంబంధించిన కోర్సులు వర్శిటిలో లేకపోవడం దుర్మార్గం. పరిశోధనాత్మక విద్యకు కూడా సరయిన ప్రోత్సాహం లేదు. వర్సిటిలో కొత్త కోర్సులు ప్రవేశపెట్టడంతో పాటు హాస్టల్‌లో మౌలిక సదుపాయాలను కల్పించాలి. వర్శిటిని అన్నివిధాలుగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులను కేటాయించాలి.

రాయలసీమ యూనివర్సిటీ పరిధిలో దాదాపుగా 10 డిపార్ట్‌మెంట్లు ఉండగా అందులో కేవలం ముగ్గురు మాత్రమే ప్రొఫెసర్లు ఉన్నారు. సాధారణంగా ఒక్కో డిపార్ట్‌మెంట్‌కు ఒక ప్రొఫెసర్, ఇద్దరు అసోసియేట్ ప్రొఫెసర్లు, ఐదు మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఉండాలి. దాదాపుగా 80 మంది దాకా ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఉండాలి. రాష్ట్ర ప్రభుత్వం వర్సిటీలో ప్రొఫెసర్ల నియామకాలను చేపట్టడం లేదు.

పేరుకు మాత్రమే క్లస్టర్ యూనివర్సిటీ

కర్నూలునగరంలోని ప్రభుత్వ పురుషుల డిగ్రీకళాశాల, కెవిఆర్‌మహిళా డిగ్రీకళాశాల, సిల్వర్ జూబ్లి కళాశాలలను కలుపుతూ ప్రత్యేకంగా కర్నూలు క్లస్టర్ యూనివర్శిటీని ఏర్పాటు చేసింది ప్రభుత్వం.ఈ వర్శిటీకి ఇప్పటివరకు సొంత భవనాలు లేవు. సిల్వర్ జూబ్లి కళాశాల భవనాలలోనే వర్శిటి పరిపాలన కొనసాగిస్తున్నారు. ఈ మూడు కళాశాలలను క్లస్టర్ వర్సిటీ పరిధిలోకి తెచ్చినా విద్యార్థులకు ఒరిగిందేమిలేదు. కేవలం వైస్‌చాన్సలర్, రిజిస్ట్రార్ మినహా మిగిలిన వర్శిటిలో పనిచేసే విభాగాలకు అధికారుల నియామకాలు చేపట్టలేదు. మూడు సంవత్సరాలుగా ఈ వర్శిటి నామమాత్రంగానే పనిచేస్తుంది. కర్నూలు నగర శివార్లలోని జగన్నాథగట్టు సమీపంలో వర్సిటీకి భవన నిర్మాణాలు చేపడుతున్నా ఇప్పటివరకు పూర్తి కాలేదు. భవన నిర్మాణ పనులకు నిధులను విడుదలచేయడంలేదు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చినటువంటి నిధులను మినహాయిస్తే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులను ఖర్చు చేసిన దాఖలలులేవు. ఈ వర్సిటీని రాష్ట్రస్థాయిలో రోల్‌మోడల్ యూనివర్సిటీగా మార్చాలి. దీనిని ప్రైవేటు పరంచేసే విధంగా అడుగులు పడుతున్నాయి. ప్రైవేటు పరం కాకుండా ప్రభుత్వ అధీనంలో పెట్టుకొని అభివృద్ధిచేయాలి.

ఉర్దూ యూనివర్సిటీ ఉన్నట్లా...లేనట్లా...

ఉమ్మడి అంధ్రప్రదేశ్ విభన అనంతరం ఏర్పడిన ఉర్దూయూ నివర్సిటీని కర్నూలులో నెలకొల్పారు. రాష్ట్రంలో అత్యధికంగా ముస్లిం జనాభా కల్గిన కర్నూలు జిల్లా పరిధిలో ఉర్దూ యూనివర్సిటీని ఏర్పాటు చేశారు. దీనికి ఇప్పటివరకు సొంత భవనాలు లేవు. కేవలం అద్దెభవ నాల లోనే తరగతులను నిర్వహిస్తున్నారు. ఓర్వకల్ పరిసర ప్రాంతంలో కేగాయించిన 150 ఎకకరాత భూమి ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం రద్దుచేసిం ది. ఇక్కడ భవన నిర్మాణపు పనులను కూడా చేపట్టి నిధుల విడుదల కాకపోవడంతో నిలిచిపోయాయి. ఉర్దూ భాషాభివృద్ధికి ప్రభుత్వం దృష్టిసారిస్తే తప్పనిసరిగా వర్శిటి అభివృద్ధికి నిధులను కేటాయించాల్సి ఉంటుంది. దీనికి ప్రత్యేకంగా నిధులను కేటాయించి పరిపాలన యంత్రాంగాన్ని నియమించాలి.

గురువే ప్రధాన వ్యక్తి

- ఎస్‌విఎస్ గురువయ్య శెట్టి, ఆర్‌ఐఒ.

గురువు వల్లనే ప్రతి ఒక్కరూ గొప్ప వ్యక్తులుగా ఎదుగుతారు, మారుతారు. ఎంతో మంది గొప్పవాళ్లుగా మారడానికి వారి జీవితంలో గురువు ప్రధాన వ్యక్తిగా ఉండడమే. గురువు బోధన వలనే ఎంతో ఉన్నత స్థానానికి చేరుకుంటారు. కనిపించని దైవంకన్నా కనిపించే ప్రత్యక్ష దైవం గురువు మాత్రమే.

ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవమైనది

డా.ఇందిరశాంతి, కెవిఆర్ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్.

ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైనది. ఇలాంటి వృత్తిలో ఉండడం పట్ల నేను ఎంతో సంతోషంగా ఉన్నాను. ఎంతో మంది విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దేందుకు నాకు అవకాశం రావడం ఎంతో అదృష్టం. ఇలాంటి వృత్తిలో ఉన్న వారిని మరింతగా గౌరవించాలి.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో విఫలం

- ఎల్లప్ప, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు.

ఉపాధ్యాయులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందింది. ఇప్పటి వరకు ఉపాధ్యాయులకు వేతనాలను చెల్లించకుండా, ఇప్పుడు ఉత్తమ ఉపాద్యాయుల పేరుతో సన్మానించడం ఎంతవరకు సమంజసం. ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వం కక్షపూరిత ధోరణితో వ్యవహరిస్తుంది. జీవో నెంబర్ 117ను వెంటనే రద్దు చేయాలి. ప్రాథమిక పాఠశాల విద్యావ్యవస్థను బలోపేతం చేయాలి.

ఉత్తమ ఫలితాల సాధనలో...

ఆ పాఠశాల ప్రత్యేకం

- రెండుసార్లు రాష్ట్రస్థాయి అవార్డు - టెన్త్‌లో 100శాతం ఉత్తీర్ణత - మరింత మెరుగైన విద్యాబోధన - పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కార్పొరేటు ప్రైవేటు విద్యాసంస్థలకు సవాల్ విసురుతూ ఈ విద్యా సంస్థల్లో జరుగుతున్న బోధనకు ఏమాత్రం తగ్గకుండా ఆ పాఠశాలలో విద్యాబోధన అందుతుంది. డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం ఫౌండేషన్ పాఠశాల రాష్ట్రంలో రెండుసార్లు ఉత్తమ పాఠశాలగా ఎంపికయింది. ఈ పాఠశాల ప్రతి ఏడాది టెన్త్ పరీక్ష ఫలితాల్లో 100శాతం ఉత్తీర్ణత సాధిస్తూ కార్పొరేట్ ప్రైవేట్ విద్యా సంస్థలకు సవాల్ విసురుతుంది. కర్నూలు నగరంలోని డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం ఫౌండేషన్ పాఠశాలను గతంలో పనిచేసిన మున్సిపల్ కమిషనర్ బాలాజీ ఏర్పాటు చేశారు. ప్రత్యేకంగా మెరిట్ కలిగిన విద్యార్థులను ఎంపిక చేసుకొని విద్యాబోధన అందిస్తున్నారు. ఇక్కడ విద్యను బోధిస్తున్న ఉపాధ్యాయులు కూడా టాప్ లెవల్‌లో ఉన్న సబ్జెక్ట్ ఎక్స్‌ఫర్ట్ ఉపాధ్యాయులనే నియమించి ప్రత్యేక బోధనను అందిస్తున్నారు. ప్రతి ఏడాది ఈ పాఠశాలలో ప్రవేశాలకు ఎంపిక అర్హత పరీక్షను నిర్వహిస్తారు. మెరిట్ సాధించిన విద్యార్థులను ఎంపిక చేసుకొని వారికి ఇక్కడ అడ్మిషన్ కల్పిస్తారు. విద్యార్థులకు నిరంతరం ఆయా సబ్జెక్టులపై శిక్షణ ఇస్తారు. టెన్త్ లో ప్రతి ఏడాది వందకు వందశాతం ఫలితాలను సాధిస్తున్నారు. గత విద్యా సంవత్సరంలో 54 మంది విద్యార్థులు పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరు కాగా 53 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఇందులో 500 మార్కులకు పైగా 43 మంది సాధించారు. సుశ్రుత 586 మార్కులు గౌతమ్ సాయి 580 సోఫియా 580 ముసాఫ్ 576 మార్కులను సాధించి టాపర్లుగా నిలిచారు. నేషనల్ మెరిట్ మీన్స్ స్కాలర్‌షిప్ కూడా ఈ పాఠశాల విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో ఎంపిక కావడం కూడా విశేషం. ఉత్తమ ఫలితాలు సాధించడంతో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ మున్సిపల్ పాఠశాలగా ఎంపికైన పాఠశాలకు స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఉత్తమ పురస్కారం అందజేసి అభినందించారు. రాష్ట్రస్థాయిలో అవార్డు లభించడం పట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజనా, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకట రంగారెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ సామెల్‌పాల్ పాఠశాల హెచ్‌ఎంను, టీచర్లను అభినందించారు.



ముఖ్యమంత్రి చేతులమీదుగా ప్రశంసాపత్రం అందుకుంటున్న విజయలక్ష్మి

పాఠశాల తరగతులలో నిర్మాణాలపై దృష్టి పెట్టాలి

నగరంలోని కెవిఆర్ మహిళా డిగ్రీ కళాశాల సమీపంలో ఈ పాఠశాలకు స్థలాన్ని కూడా మున్సిపల్ అధికారులు కేటాయించారు. ఈ స్థలంలో పాఠశాల తరగతి గదులు నిర్మాణాలకు రూ.రెండు కోట్లను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. ప్రస్తుతం పాఠశాల తరగతి గదుల నిర్మాణం పనులు జరగడం లేదు. పాఠశాలకు కేటాయించిన స్థలాన్ని మున్సిపల్ అధికారులు కౌన్సిల్ ద్వారా తీర్మానం చేసి పాఠశాలకు అప్పగిస్తే వెంటనే తరగతి గదుల నిర్మాణాలు కూడా ప్రారంభమయ్యే అవకాశం ఉంటుంది. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని వెంటనే పాఠశాల తరగతుల నిర్మాణాలకు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు.

ఉపాధ్యాయుల సమిష్టి కృషితోనే గుర్తింపు

- ఎల్.విజయలక్ష్మి పాఠశాల హెచ్‌ఎం

ఉపాధ్యాయుల సమిష్టి కృషితోనే రాష్ట్ర స్థాయిలో రెండుసార్లు తమ పాఠశాలకు అవార్డు వచ్చింది. ఇదే స్ఫూర్తితో విద్యార్థులకు మరింత మెరుగైన విద్యాబోధన అందించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. తమ విద్యార్థులు పోటీ పరీక్షలకు కూడా సన్నద్ధం అయ్యేలా ఇప్పటినుండే శిక్షణ కూడా ఇస్తున్నాం.

ఉపాధ్యాయుల పట్ల వైఖరి మార్చుకోవాలి

- జయరాజు, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి

ఉపాధ్యాయుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ వైఖరి అవలంబిస్తోంది. బదిలీ, ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయులకు ఇప్పటి వరకు వేతనాలను చెల్లించకపోవడం దుర్మార్గం. ఉపాధ్యాయులకు కేవలం బోధనే కాకుండా బోధనేతర పనులను కూడా అప్పగిస్తున్నారు. బోధనేతర పనులను ఉపాధ్యాయులకు ఎత్తివేయాలి. అక్రమంగా చేపట్టిన ఉపాధ్యాయుల బదిలీలను నిలిపివేయాలి. ఉపాద్యాయుల పట్ల ప్రభుత్వం వైఖరి మార్చుకోవాలి.

నూతనోత్సాహంతో పని చేయాలి

- డాక్టర్ కె.వేణుగోపాల్, ఎస్ఎస్ఎ అడిషనల్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్.

ఉపాధ్యాయుడు నిరంతరం నూతనోత్సాహంతో పని చేయాలి. నిత్యం అధ్యయనం చేస్తూ అన్ని అంశాలపై విద్యార్థులకు తెలియజేస్తూ ఉండాలి. అధ్యాపకుడిగా సుదీర్ఘకాలం పని చేసిన కాలంలో ఎంతో మంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేశాను. ఇప్పుడు సమగ్ర శిక్ష అభియాన్‌లో మూడేళ్లుగా పని చేస్తూ బడిబయట ఉండే పిల్లలను గుర్తించి పాఠశాలల్లో చేర్పిస్తున్నాం. నాడు-నేడు ద్వారా పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు అనేక చర్యలు తీసుకుంటున్నా.



గొప్ప దార్శినీకుడు గురువు

- ఎ.ఆనందరావు, రాయలసీమ యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్.

ఏ సమాజం అయినా ఉత్తమ సమాజం వైపు అడుగులు వేయాలంటే అది గురువుతోనే సాధ్యమవుతుంది. గురువు గొప్ప దార్శినీకుడుగా వ్యవహరిస్తారు. ఉపాధ్యాయ వృత్తిలో పని చేసే వారిని తప్పనిసరిగా గౌరవించాలి.

సమాజ నిర్మాణంలో గురువు కీలక పాత్ర

- సాయిగోపాల్, క్లస్టర్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్.

సమాజ నిర్మాణంలో గురువు ఎంతో కీలక పాత్ర పోషిస్తారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది. ఉపాధ్యాయుడు తన దగ్గర ఉన్న జ్ఞానాన్ని విద్యార్థులకు అందిస్తాడు. అలాంటి ఉపాధ్యాయుడిని ప్రతి ఒక్కరూ గౌరవించాలి.

అంకితభావంతో పని చేయాలి

- వనజకుమారి, మండలవిద్యాశాఖ అధికారి-2, కల్లూరు.

విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు మరింత అంకితభావంతో పని చేయాలి. ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూ, నూతన పరిజ్ఞానాన్ని పెంచుకుంటూ విద్యార్థులకు సులభమైన రీతిలో బోధించాలి. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయ వృత్తిలో పని చేస్తున్న ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నా.

ఉపాధ్యాయ వృత్తి సంతోషంగా ఉంది

- విజయలక్ష్మి, హెచ్ఎం, ఎపిజె అబ్దుల్‌కలాం హైస్కూల్, మున్సిపల్ కార్పొరేషన్ కర్నూలు.

ఉపాధ్యాయ వృత్తిలో ఉండడం ఎంతో సంతోషంగా ఉంది. ఇప్పటి వరకు రెండుసార్లు మా పాఠశాలకు ఉత్తమ మున్సిపల్ పాఠశాలగా రాష్ట్రస్థాయిలో ఎంపికై అవార్డు అందుకున్నాం. మా విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరస్తూ మెరుగైన ఫలితాలను సాధిస్తున్నారు. ఇదంతా మా పాఠశాలకు చెందిన ఉపాధ్యాయ బృందంతోనే సాధ్యమైంది.

ఉపాధ్యాయుడే మార్గదర్శి

- సామ్యూల్‌పాల్, అసిసెంట్ డైరెక్టర్, విద్యాశాఖ.

ఉపాధ్యాయుడే మార్గదర్శి అంటారు. గురువు చూపిన మార్గంలో నడిచిన ప్రతి ఒక్కరు ఉన్నతస్థానానికి చేరుకునేందుకు అవకాశం ఉంటుంది. అలాంటి విద్యాశాఖలో పని చేస్తున్న నాకు ఉపాధ్యాయులతో నిరంతర సాన్నిహిత్యంగా ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తా.